సూర్య 18వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

సంపుటి 18 | సంచిక 69

సోమవారం | 30 డిసెంబర్ 2024 | విజయవాడ

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్

☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్

☞ కరెంట్ అఫైర్స్

☞ నమూనా ప్రశ్నాపత్రాలు


☞ విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - హేమంత ఋతువు, మార్గశిర మాసం అమావాస్య రా.3.58 వరకు, మూల రా.12.26, వర్జ్యం రా.10.44 నుంచి 12.24 వరకు
రాహుకాలం ఉ.7.30 నుంచి 9.00 వరకు దుర్ముహూర్తం మ.12.24 నుంచి 1.12 వరకు తిరిగి మ.2.48 నుంచి 3.36 వరకు

# తెలుగు సినిమాను మరో స్థాయికి తీసుకువెళ్లిన అక్కినేని



- 'మన్‌కీ బాత్' 117వ ఎసిపోడ్‌లో ప్రధాని నరేంద్ర మోడీ
- భారతీయ సంప్రదాయాలు, విలువలను చక్కగా చూపిన ఘనత ఆయనదే
- తన సినిమాలతో సున్నితమైన అంశాలను స్పృశించిన రాజ్ కపూర్
- వచ్చే ఏడాది వరల్డ్ ఆడియో విజువల్ ఎంటర్‌టైన్‌మెంట్స్ సమ్మిట్ నిర్వహణ

ప్రతి నెలా చివరి ఆదివారం నిర్వహించే 'మన్కీ బాత్' కార్యక్రమం 117వ ఎసిపోడ్‌లో ప్రధాని నరేంద్ర మోడీ పలు విషయాలు పంచుకున్నారు. అక్కినేని నాగేశ్వరరావు తెలుగు సినిమాకు చేసిన కృషిని కొనియాడారు. తెలుగు సినిమాను ఆయన మరోస్థాయికి తీసుకువెళ్లారని ప్రశంసించారు. నాగేశ్వరరావు సినిమాల్లో భారతీయ సంప్రదాయాలు, విలువలను చాలా చక్కగా చూపించేవారని గుర్తు చేసుకున్నారు.



6లో

## దక్షిణ కొరియాలో ఘోర ప్రమాదం



6లో

- ల్యాండింగ్ గేర్ వైఫల్యంతో కుప్పకూలిన విమానం
- ముయాన్‌లో ఘటన 179 మంది మృతి
- ప్రాణాలతో బయటపడ్డవారు ఇద్దరే

దక్షిణ కొరియాలోని ముయాన్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఘోర ప్రమాదానికి కారణం ల్యాండింగ్ గేర్ వైఫల్యమే అని ప్రాథమికంగా తెలుస్తోంది.

## తెలుగు భాషను కాపాడుకుందాం

- తెలుగు భాషను తక్కువ చేసే సంస్కృతి పెరుగుతోంది
- తెలుగు రచయితల సభలో మంత్రి ప్రసంగం : మంత్రి సత్యకుమార్ యాదవ్

తెలుగు భాషను కాపాడుకోవాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కోరారు. ప్రపంచ తెలుగు రచయితల సభలో ఆదివారం పాల్గొని ప్రసంగించారు. తెలుగు భాషను తక్కువగా చూసే సంస్కృాఎతి పెరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక మంది సాహితీ వేత్తలు, రచయితలు అనేక రచనలు చేసి మనకు అందించారని, వాటిని కాపాడుకోవాలని కోరారు.




2లో

## ప్రభుత్వ పాఠశాలలపై రేవంత్ రెడ్డి కీలక నిర్ణయాలు

- ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా తయారు చేస్తాం
- కళ్లకు గంతలు కట్టుకొని రంగులు గుర్తించడం అద్భుతం
- అద్భుతమైన స్కిల్స్ ఉంటేనే భవిష్యత్తులో అవకాశాలు
- స్కిల్స్‌తో కూడిన విద్యను బోధించాల్సిన అవసరం ఉంది
- మొక్కల పెంపకం నిర్వాహకులను అభినందించిన సీఎం రేవంత్ రెడ్డి



3లో

## ధరణి ప్లేస్‌లో భూ భారతి పోర్టల్

జనవరి ఒకటి నుంచి సేవలు, కదలనున్న డొంక

3లో

## నేడు శాసనసభ ప్రత్యేక సమావేశం



3లో

మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్‌కు శాసనసభ ఘనంగా నివాళులర్పించనుంది. దీని కోసం ఈ నెల 30న ప్రత్యేకంగా సమావేశమవుతోంది.

## ప్రజా ప్రభుత్వంలో రైతుకు భరోసా

- రెండు నెలల వ్యవధిలో 21 వేల కోట్ల రూపాయల రైతుల ఖాతాల్లో జమ
- బడ్జెట్‌లో వ్యవసాయం, అనుబంధ రంగాలకు 72,659 కోట్లు
- రైతు వేదికలను ఆధునీకరించేందుకు రైతు నేస్తం
- సచివాలయంలో రైతు భరోసా సబ్ కమిటీ భేటీ
- పాల్గొన్న చైర్మన్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లుతో సహా మంత్రులు



3లో

ప్రజా ప్రభుత్వం రైతు భరోసా ఇచ్చేందుకు కట్టుబడి ఉంది.. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఇచ్చిన మాట మేరకు ముందుకు వెళ్తామని రైతు భరోసా సబ్ కమిటీ చైర్మన్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు.

## బీసీలకు రాజ్యాధికారంతోనే న్యాయం

- బీసీలపై భయంకరమైన కుట్ర జరుగుతుంది
- తెలంగాణ ఉద్యమాన్ని స్ఫూర్తిగా తీసుకొని బీసీ ఉద్యమం నిర్మించాలి
- 30 ఏళ్లుగా బీసీల కోసం పోరాటం చేస్తున్న సంగెం సూర్యారావు

బీసీలను అణచి వేయడానికి పెద్ద ఎత్తున కొత్త జరుగుతుందని శాసన మండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనా చారి అన్నారు. బీసీ సమాజ్ అధ్యక్షుడు సంగెం సూర్యారావు ఆధ్వర్యంలో హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు.




3లో

## ఉచిత వైద్య శిబిరం అభినందనీయం





2లో

- మణిపాల్ హాస్పిటల్, జివిఆర్ ట్రస్ట్ సేవలు హర్షదాయకం
- పేద ప్రజలకు పూర్తి ఆరోగ్య భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం : మంత్రి పార్థసారథి


సూర్య వెబ్‌సైట్


సూర్య ఈ - పేపర్


## అంతా ఇంతే!




కొత్త సంవత్సరంలో మన కారుకు డిమాండ్ పెరుగుతుందా ?

## హెచ్1బీకి నేనెప్పుడూ అనుకూలమే




- తేల్చి చెప్పిన డొనాల్డ్ ట్రంప్
- ఈ అంశంపై రిపబ్లికన్ పార్టీలో తీవ్ర చర్చ
- పార్టీ నేతలు, ట్రంప్ మద్దతుదారుల్లో భిన్న వాదనలు

వివరాలు-6లో

## మా వాటా ఎంత?

- బీసీలకు స్థానిక సంస్థల కోటాలో 42% రిజర్వేషన్లు పెట్టాలి
- ఆ తరువాతే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలి
- లేని పక్షంలో ఎన్నికలను అడ్డుకుంటాం
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య హెచ్చరిక



3లో

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ, వార్డు మెంబర్ల బీసీ రాజర్వేషన్లను 20 శాతం నుంచి 42 శాతం కు పెంచకపోతే యుద్ధమే జరుగుతుందని జాతీయ బీసీ సంక్షేమ్ సంఘం అధ్యకులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## కాకినాడ తీరంలో పరిశ్రమలో తనిఖీలు


- కాకినాడలోని యూనివర్సల్ బయోఫ్యూయల్స్ ప్రై.లి. వ్యవహారంపై పొల్యూషన్
- కంట్రోల్ బోర్డు అధికారులకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలు



2లో

కాకినాడ వాకలపూడి ఇండస్ట్రియల్ ఏరియాలో ఉన్న యూనివర్సల్ బయో ఫ్యూయల్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ నుంచి కాలుష్యకారక దుర్గంధం వెలు వడడంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారు. గత కొన్ని రోజులుగా సంస్థ నుంచి ఘాటైన, దుర్గంధపూరిత వాయు వులు విడుదల విషయంపై ఉప ముఖ్యమంత్రి పర్యావరణ, అటవీ శాఖ మంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు స్పందించారు.

## ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల తేదీలు ఖరారు?



6లో

- ముక్కోణపు పోరు తథ్యం
- ఇప్పటికే ఇండియా కూటమికి ఆప్ బై బై


అసెంబ్లీ ఎన్నికల కోసం కేంద్ర ఎన్నికల సంఘం కసరత్తు దాదాపు పూర్తి చేసింది. ఉన్నతాధికారులతో ఇప్పటికే సమావేశాలు నిర్వహించిన ఈసీ అధికారులు, జనవరి మొదటి వారంలో షెడ్యూల్ విడుదల చేసేందుకు సమాయత్తమవుతున్నారు.

# ఉగాది నుంచి ఉచిత బస్ ప్రయాణం?



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీలో మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం ప్రారంభం అయ్యేది ఎప్పుడు. ఎన్నికల్లో తాము అధికారంలోకి వస్తే అమలు చేస్తామని చెప్పిన సూపర్ సిక్స్ పథకాల్లో ఇప్పటికే ఉచిత గ్యాస్ సిలిండర్లు అమలవుతోంది. మహిళలకు ఉచిత బస్సు సంక్రాంతికి ప్రారంభిస్తారని చెప్పినా.. అది సాధ్యపడే అవకాశం లేదు. తాజాగా ఆర్టీసీ అధికారులు ప్రభుత్వానికి కీలక నివేదిక ఇచ్చారు. దీంతో, ఈ పథకం అమలు ఎప్పుడు అనేది ఒక అంచనా కనిపిస్తోంది. అయితే, ఆర్థిక భారం మాత్రం ప్రభుత్వానికి సమస్యగా మారుతోంది. ప్రభుత్వ కసరత్తు ఏపీలో మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు సదుపాయం కల్పన పైన ప్రభుత్వం తాజాగా ముగ్గురు మంత్రులతో కమిటీ ఏర్పాటు చేసింది. ప్రస్తుతం ఈ పథకం అమలవుతున్న అయిదు రాష్ట్రాల్లో పరిశీలించి, ఏపీలో అమలు దిశ ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఇదే సమయంలో ఆర్టీసీ తాజాగా ప్రభుత్వానికి కీలక నివేదిక ఇచ్చింది. ఈ పథకం అమలుకు ముందే కొత్త బస్సులు.. ఆర్టీసీలో కొత్త నియామకాలు...ఆర్థిక భారం పైన అందులో వివరించింది. ఈ పథకం అమలు చేయాలంటే ముందుగా రెండు వేల అదనపు బస్సులతో పాటుగా 11,500 మంది సిబ్బంది అవసరమని ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది. ఆర్థిక భారం అదే సమయంలో ఆర్థికంగా ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ఏ మేర భారం కానుందీ నివేదికలో వివరించారు. కొత్తగా తీసుకునే సిబ్బంది వేతనాల కోసం రూ 300 కోట్ల వరకు చెల్లించాల్సి ఉంటుందని, అదే విధంగా ప్రస్తుతం మహిళా ప్రయాణీకుల ద్వారా రోజు వస్తున్న రూ 6 కోట్ల వరకు ఆదాయం కోల్పోవాల్సి వస్తుందని గణాంకాలతో పేర్కొన్నారు. దీని ద్వారా ప్రభుత్వం పై ఏడాదికి ఈ పథకం అమలు చేస్తే రూ 2,150 కోట్ల వరకు భారం పడుతుందని పేర్కొన్నారు. ఈ మేర ప్రభుత్వం నుంచి రీయంబర్స్ మెంట్ చేయాల్సి ఉంటుందని వివరించారు. ఆర్టీసీకి కొత్తగా ఆదాయం పెంచుకునే మార్గాలు లేవని స్పష్టం చేసింది. ఉగాది కే అమలు ఈ పథకం అమలు చేయాల్సిన సర్వీసుల గురించి కొన్ని కీలక సూచనలు చేసింది. పల్లె వెలుగు, మెట్రో సర్వీస్, విజయవాడ - విశాఖ సిటీ బస్సుల్లో ఈ ఉచిత బస్సు అమలు పరిమితం చేసినా ఈ భారం తప్పదని అధికారులు విశ్లేషించారు. ఇటు ప్రభుత్వం చేస్తున్న కసరత్తు ఇంకా కొలిక్కి రాలేదు.

# ఆరోగ్య శ్రీకి కొత్త కార్డులు



- నిర్వహణలో కీలక మార్పులు
- వైద్య సేవల్లో కొత్త విధానాలు
- అందరికీ రిపోర్టులు రూపొందించడం, కార్డులు ఇచ్చే విధానాలపై ఆలోచన

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీ ప్రభుత్వం ఆరోగ్య శ్రీ నిర్వహణలో కీలక మార్పులకు సిద్దమవుతోంది. సీఎం చంద్రబాబు ఆరోగ్య శాఖ పై తాజాగా చేసిన ఆరోగ్య శాఖ సమీక్షలో ఈ మేరకు ప్రతిపాదనలు చర్చ కు వచ్చాయి. ఇక నుంచి ఆరోగ్య శ్రీ సేవల నిర్వహణలో భీమా కంపెనీల భాగస్వామ్యం




గురించి చర్చించారు. ఇక, వైద్య సేవల్లోనూ కొత్త విధానాలు అమల్లోకి తీసుకురావాలని సీఎం నిర్దేశించారు. కొత్తగా హెల్త్ కార్డు ల జారీ పైన ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.

ప్రభుత్వం కసరత్తు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరోగ్య శాఖలో చేపట్టాల్సిన కొత్త మార్పుల పైన కీలక సూచనలు చేసారు. ప్రివెంటివ్ హెల్త్ కేర్‌పై దృష్టిపెట్టాలని నిర్దేశించారు. అదే విధంగా అందరికీ హెల్త్ రిపోర్ట్ లు రూపొందించడం.. హెల్త్ కార్డులు ఇచ్చే విధానాల అమలు పైనా చర్చించారు. సమస్యలతో ఉన్న వారు ఆస్పత్రికి రాకుండానే సాంకేతికత ద్వారా వైద్య సాయం పొందే పరిస్థితి తీసుకురావా లని చంద్రబాబు సూచించారు. వైద్య సేవల్లో ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్ సేవల వినయోగం పైన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

భీమా కంపెనీలతో ఎన్టీఆర్ వైద్య సేవను బీమా విధానంలో తీసుకువచ్చి నాణ్యమైన వైద్య సేవలు అందించే అంశం పైన ఈ సమావేశంలో కీలక చర్చ జరిగింది. అందులో భాగంగా ప్రస్తుతం ఎన్టీఆర్ వైద్య సేవ కార్యక్రమం నిర్వహిస్తుండగా ఈ కార్యక్రమాన్ని బీమా విధానంలో తీసుకొచ్చే ప్రతిపాదన పైన కీలక నిర్ణయం తీసుకున్నారు. ఆరోగ్య బీమా విధానం వల్ల మరింత మెరుగ్గా, నాణ్యమైన సేవలు అందించే అవకాశం ఉంటుందని అధికారులు నివేదించారు. దీంతో, రాష్ట్రాన్ని రెండు యూనిట్లుగా విభజించి బీమా విధానాన్ని ప్రారంభించాలని నిర్ణయించారు. కీలక మార్పులు ఎన్టీఆర్ వైద్యసేవలో 3,257 రకాల జబ్బులకు ఉచితంగా వైద్యం అందిస్తున్నారు.

ఏడాదికి ఒక్కో కుటుంబానికి రూ.25లక్షల మేర హెల్త్ కవరేజ్ ఉంటుంది. ట్రస్ట్ పద్ధతిలో ప్రస్తుతం ఎన్టీఆర్ వైద్యసేవ కార్యక్రమం నిర్వహిస్తుండగా, ఈ కార్యక్రమాన్ని బీమా విధానంలో తీసుకొచ్చే అంశంపై చర్చించారు. ఆరోగ్య బీమా విధానం వల్ల మరింత మెరుగ్గా, నాణ్యమైన సేవలు అందించే అవకాశం ఉంటుందని అధికారులు వివరించారు. రాష్ట్రాన్ని రెండు యూనిట్లుగా విభజించి బీమా విధానాన్ని ప్రారంభించాలని సీఎం చెప్పారు. పబ్లిక్, ప్రైవేటు సెక్టార్‌లోని బీమా కంపెనీల ద్వారా ఈ కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించారు.

# తెలుగు భాషను కాపాడుకోవాలి : మంత్రి సత్యకుమార్

- తెలుగు భాషను తక్కువ చేసే సంస్కృతి పెరుగుతోంది
- తెలుగు రచయితల సభలో మంత్రి ప్రసంగం




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తెలుగు భాషను కాపాడుకోవాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కోరారు. ప్రపంచ తెలుగు రచయితల సభలో ఆదివారం పాల్గొని ప్రసంగించారు. తెలుగు భాషను తక్కువగా చూసే సంస్కృతి పెరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక మంది సాహితీ వేత్తలు, రచయితలు అనేక రచనలు చేసి మనకు అందించారని, వాటిని కాపాడుకోవాలని కోరారు. తెలుగు భాష ప్రాధాన్యత గురించి క్యాబినెట్ సమావేశంలో మాట్లాడుతానన్నారు. భిన్నత్వంలో ఏకత్వం భిన్న భాషలు, సంస్కృతుల కారణంగానే సాధ్యం అయ్యిందన్నారు. నా మాతృ భాష మరాఠీ అయితే నా తల్లి తెలుగునే నేర్పించిందన్నారు. తల్లి కడుపులో ఉన్నప్పుడు నేను తెలుగే విన్నాను... అదే నాకు అలవాటు అయ్యిందని చెప్పారు. భాష నాశనం అయితే సంస్కృతి నాశనం అవుతుందన్నారు. మరణం లేని భాష తెలుగు అన్నారు. అయితే క్రమంగా తెలుగు చదవడం, రాయడం రాని వాళ్లు పెరుగుతున్నారని చెప్పారు.

నా బిడ్డలకు ఇప్పుడు తెలుగు నేర్పిస్తున్నాను .వాళ్లకి తెలుగు మాట్లాడటం మాత్రమే వచ్చు... చదవడం, రాయడం రాదన్నారు. భాషను అభివృద్ధి చెయ్యడం అనేది ప్రభుత్వం చేతిలో ఉంటుందన్నారు. ఇతర భాషల నుంచి తెలుగులోకి అనువదించే వాళ్లు లేకుండా పోయారు. భవిష్యత్తులో తెలుగులో జిఓ లు తీసుకురావడానికి కృషి చేస్తామని చెప్పారు. ఇంగ్లీష్ నుంచి తెలుగులో అనువాదం చెయ్యలేక గూగుల్ ట్రాన్సలేట్ చేస్తున్నారని చెప్పారు. అందులో తప్పులు దొర్లుతున్నాయని చెప్పారు. తెలుగులో చదువుకునే అనేకమంది ప్రపంచం గర్వించదగ్గ వ్యక్తులుగా తయారయ్యారని చెప్పారు. ప్రాంతీయ భాషలకు ప్రధాని మోదీ ప్రాధాన్యత ఇస్తున్నారని, భవిష్యత్తులో ప్రాంతీయ భాషలకు మంచి రోజులు వస్తాయని చెప్పారు. సెల్ ఫోన్ ల వినియోగం పెరిగిందని, వాటినీ ప్రాంతీయ భాషల అభివృద్ధికి వాడుకోవచ్చని చెప్పారు.

# క్రయదారులకు సామర్ధ్య బలోపేత శిక్షణ




- శుచికరమైన ఆహారం అందించాల్సిన బాధ్యత వ్యాపారులపై ఉంది.
- సహాయ మంత్రి ప్రతాప్ రావ్ జాదవ్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తినుబండారాల విక్రయదారులు మరియు వీధి విక్రయ వ్యాపారులు అమ్మే ఆహార పదార్థాలు కల్తీ లేని, శుచికరమైన ఆహారం అందించాల్సిన బాధ్యత ఉందని, భారత ప్రభుత్వం వీధి విక్రయ వ్యాపారులకు అండగా కార్యక్రమాలు చేయబడుతోందని భారత ప్రభుత్వ ఆయుష్, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి ప్రతాప్ రావ్ జాదవ్ వీధి వ్యాపారులను, ఎఫ్.బి.ఓ లను ఉద్దేశించి పేర్కొన్నారు. ఆదివారం ఉదయం స్థానిక తిరుపతి కలెక్టరేట్ నందు ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఏఐ) భారత ప్రభుత్వ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ మరియు ఆంధ్రప్రదేశ్ ఆహార భద్రత ప్రమాణాల శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఆహార భద్రత, ప్రమాణాలపై తినుబండారాల చిరు వ్యాపారులు మరియు వీధి వ్యాపారులకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర సహాయ మంత్రి మాట్లాడుతూ ప్రసిద్ధ తిరుమల శ్రీవారు కొలువైన తిరుపతి పుణ్య క్షేత్రం నందు వీధి వ్యాపారుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందనీ తెలుపుతూ భారత దేశంలో అమృత్ కాల్ సమయం గౌ. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీజీ నాయకత్వంలో కొనసాగుతోందనీ అన్నారు. ప్రాజెక్ట్ క్లీన్ స్ట్రీట్ ఫుడ్ ఇనిషియేటివ్ లో భాగంగా ప్రజలకు శుచికరమైన, నాణ్యమైన ఆహారం అందించడమే లక్ష్యంగా వీధి వ్యాపారులకు, చిరు వ్యాపారులకు కెపాసిటీ బిల్డింగ్ కార్యక్రమాలు చేపట్టి వారికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ప్రజలు తీసుకునే ఆహారం శుచి శుభ్రత కలిగి, నాణ్యతగా ఉండేలా దేశ వ్యాప్తంగా 100 స్ట్రీట్స్ ఫుడ్ హబ్స్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందనీ, అందులో నాలుగు కడప, తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం జిల్లాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేటాయించడం జరిగిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం చిరు వ్యాపారులకు, వీధి విక్రయదారుల ఉన్నతికి అండగా అన్ని విధాలా కృషి చేస్తోందని అన్నారు. ప్రజల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యతగా శుచికరమైన, నాణ్యమైన ఆహారం విక్రయించాలని వ్యాపారులను కోరారు. తినుబండారాల వీధి వ్యాపారులు, స్ట్రీట్ వెండర్స్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకుని, లైసెన్సు పొందాలని సూచించారు. రిజిస్ట్రేషన్ కు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకున్నవారికి, గతంలో ఉన్న 100 రూపాయల ఫీజును కేంద్ర ప్రభుత్వం మాఫీ చేసి ఉచితం చేసిందని అన్నారు. ఆత్మ నిర్భర్ భారత్ కింద తిను బండారాలు అమ్మే చిరు వ్యాపారులు, వీధి వ్యాపారులు పిఎం స్వానిధి వినియోగించుకుని స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలని కోరారు. బ్యాంకులు వాటికి సహకరించాలి అని కోరారు. అనంతరం కేంద్ర సహాయ మంత్రి శిక్షణ పొందుతున్న తినుబండారాల చిరు వ్యాపారులు మరియు వీధి వ్యాపారులతో ముఖా ముఖి మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం వారితో కలిసి గ్రూప్ ఫోటోలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సౌత్ రీజినల్ డైరెక్టర్ శ్రీ పంచమ్, జాయింట్ ఫుడ్ కంట్రోలర్ ఐపిఎం ఆంధ్రప్రదేశ్ ఎన్.పూర్ణచంద్రరావు, తెలంగాణ డిప్యూటీ డైరెక్టర్ బాలు నాయక్, తిరుపతి జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు, తిరుపతి అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వెంకటేశ్వరరావు, ట్రైనర్ డా. ఆంజనేయులు, ఫుడ్ సేఫ్టీ అధికారులు మద్దిలేటి, జగదీష్, నర్మద తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు అభినందనీయం

- మణిపాల్ హాస్పిటల్, జివిఆర్ ట్రస్ట్ సేవలు హర్షదాయకం
- పేద ప్రజలకు పూర్తి ఆరోగ్య భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం
- రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : గ్రామీణ ప్రజల కోసం ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి అన్నారు.

నూజివీడు నియోజకవర్గం చాట్రాయి మండలం చిన్నంపేట గ్రామంలో విజయవాడ మణిపాల్ హాస్పటల్, జివిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి ప్రారంభించారు. సందర్భంగా వైద్య శిబిరంలో ఏర్పాటు చేసిన సాధారణ వైద్య పరీక్షలు, క్యాన్సర్ పరీక్షలు, కంటి పరీక్ష, గుండె పరీక్ష, ఊపిరితిత్తుల, పరీక్ష కేంద్రాలను ఆయన పరిశీలించారు.వైద్యులు నిర్వహించే వైద్య పరీక్షల గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. వైద్య శిబిరానికి వచ్చిన రోగులను పేరు పేరున పలకరించి వారు ఆరోగ్య పరిస్థితులను ఆరా తీశారు. అనంతరం జరిగిన సభలో రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ డబ్బులు లేక ఏ ఒక్క పేద వాడు మెరుగైన వైద్యానికి దూరం కాకూడదనేదే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. పేద ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. పేద ప్రజలు కొన్ని కొన్ని రోగాలకు ఎన్టిఆర్ వైద్య సేవలో ఉన్నప్పటికి వాటిపై సరైన లేని కారణంగా హాస్పటల్లో వైద్యం చేసుకోవడంతో ఆర్థికంగా నష్టపోతున్న ప్రతీ ఒక్కరికీ ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఆర్థిక సహాయం అందచేసి వారిని అన్నివిధాలుగా ఆదుకుంటామన్నారు.

ప్రేవేటు సంస్థలు, స్వచ్ఛంద సేవాసంస్థలు అందించే ఈ మెగా వైద్య శిబిరాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన మణిపాల్ హాస్పటల్ ,జివిఆర్ ట్రస్ట్ వారికి మంత్రి పార్థసారథి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటుకు మరిన్ని స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని ఆయన కోరారు.ప్రస్తుత నాగరిక సమాజంలో మానవుల యొక్క జీవన శైలి ఆహారవు అలవాట్లలో మార్పుల కారణంగా ప్రజలు అనేక రోగాల బారిన పడుతున్నారన్నారు. ఏ ఒక్క చిన్న రుగ్మతనుఅజాగ్రత్తగా చూడకుండా ముందుగానే వైద్య పరీక్షలు చేయించుకోవడం మంచిదన్నారు. ప్రజల ఆరోగ్య భద్రత కోసం ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతుందన్నారు.దీన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజల ఆరోగ్యం కోసం ప్రభుత్వం ఇంటింటికి సర్వే చేయించి రోగ నిర్ధారణ ,నిరోధక చర్యలు చేపడుతుందన్నారు. ఆరోగ్యమే మహా భాగ్యం కనుక ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. గత 4 నెలల క్రితం ప్రైవేటు ఆసుపత్రిలో వైద్యం చేయించుకున్న ప్రతీ ఒక్కరూ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం పొందవచ్చునని రాష్ట్ర మంత్రి పార్థసారథి అన్నారు .పేద ప్రజలు డబ్బులు లేక వైద్యానికి దూరం అవ్వకూడదని అన్ని రకాల రోగాలను ఎన్ టి ఆర్ వైద్య సేవలో ప్రభుత్వం పొందుపరిచామని దానిని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకొని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆయన సూచించారు. గత ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్యాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసి తుంగలో తొక్కిందని ముఖ్యమంత్రి సహాయ నిధినుండి ఒక్క రూపాయి కూడా పేద ప్రజలకు అందజేయలేదని ఎద్దేవ చేశారు .పేద ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటి నెరవేరుస్తున్న ప్రభుత్వము మాది అన్నారు.

ప్రజలు తమపై నమ్మకం ఉంచి అందించిన విజయాన్ని బాధ్యతగా భావిస్తున్నామన్నారు. ప్రజల ఆశలు , ఆకాంక్షలకు అనుగుణంగా పాలన అందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయడు కృతనిశ్చయంతో ఉన్నారన్నారు. పేదలకు పెన్షన్ ను 3 వేల నుండి 4 వేల రూపాయలకు పెంచడమే కాక 3 నెలల బకాయిలను కూడా జులై, 1వ తేదీనే అందించారన్నారు. కార్యక్రమంలో మణిపాల్ హాస్పటల్ ,జివిఆర్ ట్రస్ట్ ప్రతినిధులు,వైద్యులు, తెలుగుదేశం, జనసేన,భాజపా, నాయకులు కార్యకర్తలు, గ్రామ పెద్దలు ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.

# కాకినాడ తీరంలో పరిశ్రమలో తనిఖీలు

కాకినాడ వాకలపూడి ఇండస్ట్రియల్ ఏరియాలో ఉన్న యూనివర్సల్ బయో ఫ్యూయల్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ నుంచి కాలుష్యకారక దుర్గంధం వెలువడడంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారు. గత కొన్ని రోజులుగా సంస్థ నుంచి ఘాటైన, దుర్గంధపూరిత వాయు వులు విడుదల విషయంపై ఉప ముఖ్యమంత్రి పర్యావరణ, అటవీ శాఖ మంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు స్పందించారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు(పీసీబీ) ఛైర్మన్ శ్రీ కృష్ణయ్య, పీసీబీ కాకినాడ రీజనల్ ఆఫీసర్ శ్రీ శంకరరావుతో ఫోన్లో మాట్లాడారు. యూనివర్సల్ బయోఫ్యూయల్స్ సంస్థ కాలుష్య నియంత్రణ నిబంధనలు పాటిస్తుందో? లేదో? పరిశీలించి తక్షణమే నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ప్రజలకు వాయు కాలుష్య సమస్యలు లేకుండా చూడాలని స్పష్టం చేశారు. ఉప ముఖ్యమంత్రివర్యుల ఆదేశాల మేరకు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు పరిశీలన చేపట్టారు నిబంధనలకు విరుద్ధంగా ముడి పదార్థాలు వాడుతున్నట్లు ప్రాథమికంగా గుర్తించారు. ఫలితంగా ఘాటైన, దుర్గంధపూరిత వాయువులు వెలువడు తున్నాయని తేలింది. దీనిపై మరింత లోతుగా తనిఖీలు చేస్తున్నట్లు అధికారులు తెలియచేశారు.

**కాకినాడ తీరంలో ఆలివ్ రిడ్లీ తాబేళ్లు మరణంపై విచారణ చేపట్టండి**

కాకినాడ బీచ్ రోడ్, ఏపీఐఐసీ, వాకలపూడి ప్రాంతాల్లో అరుదైన ఆలివ్ రిడ్లీ తాబేళ్ళు అత్యధిక సంఖ్యలో మరణిస్తున్న విషయం ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారి దృష్టికి వచ్చింది.

ఆలివ్ రిడ్లీ తాబేళ్ళ మరణానికి కారణాలు విచారించి, దీనికి కారణం అవుతున్న వారిపై చర్యలు చేపట్టాలని, వన్యప్రాణుల పరిరక్షణకు తీసుకోవలసిన చర్యలపై సమగ్ర అధ్యయనం చేయాలని ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ హెడ్ ఆఫ్ ఫారెస్ట్ ఫోర్స్ శ్రీ చిరంజీవి చౌధరిని ఆదేశించారు.

# కోనేరు హంపీ మరిన్ని విజయాలు సాధించాలి

## క్రీడా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : 2024 ఫిడే మహిళల ప్రపంచ ర్యాపిడ్ ఛాంపియన్‌గా కోనేరు హంపీ కిరీటాన్ని కైవసం పట్ల క్రీడాశాఖ మంత్రి రాంపప్రసాద్ రెడ్డి.హర్షం వ్యక్తం చేశారు. 11 రౌండ్‌లో ఇండోనేషియాకు చెందిన ఇరిన్ ఖర్స్మా సుకందర్‌ను ఓడించి విజేతగా నిలిచిన హంపి ప్రదర్శనను మంత్రి కొనియాడారు. అమె అసాధారణమైన పట్టుదల, సంకల్పం నైపుణ్యానికి మంత్రి ప్రశంసించారు.యువత కు స్ఫూర్తినిస్తూ మరిన్ని విజయాలు సాధించాలని మంత్రి రాంపప్రసాద్ కోరారు.న్యూయార్క్‌లోని వాల్ స్ట్రీట్‌లో జరిగిన ఫిడే వరల్డ్ ర్యాపిడ్ ఛాంపియన్‌షిప్ 2024, బ్లిట్జ్ చెస్ ఛాంపియన్‌షిప్ మహిళల విభాగంలో భారత ప్లేయర్ కోనేరు హంపీ విజేతగా నిలిచింది.

# నితీష్ కుమార్ రెడ్డి తెలుగు వాడైనందుకు గర్వంగా ఉంది



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మెల్బోర్న్ టెస్ట్ లో శతకం సాధించిన నితీష్ కుమార్ రెడ్డికి ఎపి డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అభినందనలు తెలిపారు. నితీష్ కుమార్ రెడ్డి తెలుగు వాడైనందుకు గర్వంగా ఉందని చాలా మంది పోస్టులు పెడుతుంటే ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆసక్తికర ట్వీట్ చేశారు. నువ్వు భారత్ లోని ఏ ప్రాంతం నుంచి వచ్చారనే దానికంటే దేశం గర్వించేలా ఏం చేశామన్నదే ముఖ్యం. యువతకు క్రీడల పట్ల అభిరుచి మరియు ధృఎడ సంకల్పంతో ఆసక్తిని పెంపొందించేలా స్ఫూర్తిని ఇవ్వాలి. ఇలాంటి వరల్డ్ క్లాస్ రికార్డులు ఎన్నో సాధించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. భారత జెండాను ఉన్నత స్థాయికి తీసుకెళ్లి ఎంతో మందికి స్ఫూర్తిగా నిలవాలని ట్వీట్ చేశారు.

# అప్పన్న అలంకరణ అపురూపం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : దేశంలోనే వరాహ, నారసింహ అవతారాల కలయిక సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామి ప్రత్యేకత అని అంతటి సింహాద్రి నాథుడు అత్యంత మహిమాన్వితులని మాజీ మంత్రి, భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు అభివర్ణించారు. సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు,జాతీయ జర్నలిస్ట్ ల సంఘం కార్యదర్శి, విశాఖ అంతర్జాతీయ విమానాశ్రయం సలహా మండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబు ఆధ్వర్యంలో రూపొందించిన అప్పన్న అలంకరణలతో కూడిన 2025 నూతన క్యాలెండర్ ను ఆదివారం ఎంవీపీ కాలనీ లోని అయన నివాసంలో గంటా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గంటా శ్రీనివాస రావు మాట్లాడుతూ ఎంతో మహిమ గల సింహాద్రి నాథుడును దర్శించుకోవడం ఎంతో శుభకరము అన్నారు. ఏటా నిర్వహించే పలు ఉత్సవాల్లో అప్పన్న స్వామికి చేసే అలంకరణలు ఎంతో అవురూపమన్నారు ఆయా అలంకరణలతో ప్రత్యేకంగా క్యాలెండర్ రూపొందించి ముద్రించడం వాటిని భక్తులు కు అందించడం అభినందనీయమన్నారు. ఈ క్యాలెండర్ భక్తులకు కనువిందు చేస్తుందని, ప్రతీ ఒక్కరిని ఎంతగానో ఆకట్టుకుంటుందని గంటా ఆకాంక్ష వ్యక్తము చేసారు.సింహాద్రి నాథుడు అలంకరణలతో రూపకల్పన చేసిన క్యాలెండర్ ను నిశితముగా పరిశీలించిన గంటా ఈ సందర్భంగా గంట్ల శ్రీనుబాబుని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కళా ఆసుపత్రి అధినేత,డాక్టర్ పివి రమణమూర్తి,పుష్కర గణేష్,డాక్ యార్డ్ కేటీబి అసోసియేషన్ అధ్యక్షులు బత్తుల చిరంజీవి, కాపు సామాజిక వర్గం నాయకులు తోట దుర్గారావు. విశ్వ తదితరులంతా పాల్గొన్నారు.

# పేర్ని నాని తప్పించుకోలేరు



ఏపీ స్టేట్ భ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రేషన్ బియ్యం మాయమైన కేసులో నుంచి మాజీ మంత్రి పేర్ని నాని తప్పించుకోలేరని, చట్టం తన పని తాను చేసుకుని పోతుందని, చట్టం నుంచి పేర్ని నాని ఎట్టి పరిస్థితుల్లో తప్పించుకోలేరని మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు. పేదలకు చెందాల్సిన రేషన్ బియ్యాన్ని తినేసి ఇప్పుడు నీతి కబుర్లు చెబుతున్నారని పేర్ని నానిపై మండిపడ్డారు. అమరావతిలో ఆదివారం కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. పేర్ని నానిపై విరుచుకు పడ్డారు. భార్య పేరుతో రేషన్ బియ్యం గోడౌన్ ఉంటే జాగ్రత్తలు తీసుకుంటూ బాధ్యతగా ఉండాల్సిన అవసరం లేదా? అంటూ ప్రశ్నించారు. భార్య పేరును వాడుకుని పేర్ని నాని సానుభూతి పొందాలనుకుంటున్నారని, ఇది సిగ్గు చేటన్నారు. దొంగతనం చేసి డబ్బు తిగిచ్చేస్తే దొంగ దొర అయిపోరని ఎద్దేవా చేశారు. దొంగ దొంగే అని అన్నారు. ఇక నుంచి పేర్ని నానికి, ఆయన బినామీలకు చుక్కలు చూపిస్తామని హెచ్చరించారు. మాజీ మంత్రి పేర్ని నాని అక్రమాలపై ఈడీ విచారణ జరిపిస్తామని హెచ్చరించారు. మంత్రిగా ఉండగా పేర్ని నాని పోర్టు సమీపంలోని భూములను లాక్కోవడం వాస్తవం కాదా అని నిలదీశారు.

# నితీష్‌కుమార్‌రెడ్డి కుటుంబ సభ్యులను అభినందించిన భువనేశ్వరి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : క్రికెటర్ నితీష్‌కుమార్‌రెడ్డి కుటుంబసభ్యులను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరి అభినందించారు. నితీష్‌కుమార్‌రెడ్డి కుటుంబసభ్యులతో పంచుకున్న ఆనంద క్షణాలను ట్విట్టర్(ఎక్స్) వేదికగా గుర్తుచేసుకున్నారు. కుటుంబ సభ్యులతో పంచుకున్న వీడియోను భువనేశ్వరి పోస్ట్ చేశారు. నితీష్ అద్భుత సెంచరీని చూసి తాము గర్విస్తున్నామని తెలిపారు. కుటుంబం గర్వపడేలా నితీష్ సంకల్ప విజయంతో వారి త్యాగాలకు ప్రతిఫలమిచ్చారని అన్నారు. నితీష్ తన కుటుంబాన్ని తెలుగు సమాజాన్ని గర్వించేలా చేశారని ప్రశంసించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు.. నితీష్ అధిరోహించాలంటూ నారా భువనేశ్వరి శుభాకాంక్షలు తెలిపారు.

# పేర్ని నానికి జేసీ ప్రభాకర్ రెడ్డి కౌంటర్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రేషన్ బియ్యం వ్యవహారంలో మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత పేర్ని నాని ఆరోపణలకు జేసీ ప్రభాకర్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. మహిళలు, పిల్లలు అంటూ ఇప్పుడు మాట్లాడుతున్నారు... మంత్రిగా ఉన్నప్పుడు మహిళలు గుర్తురాలేదా? అంటూ ప్రశ్నించారు. భార్యాపిల్లలు పేర్ని నానికేనా... మాకు లేరా? అని నిలదీశారు. వైసీపీ పాలనలో అధికారం చేతిలో ఉందనే ధీమాతో పేర్ని నాని చేసిన అరాచకాలను జేసీ ఏకరువు పెట్టారు. అంతేకాదు, పేర్ని నాని అరాచకాలు ఇవీ అంటూ ఏకంగా అనంతవురంలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. మంత్రిగా ఉన్నప్పుడు నాని తనను టార్గెట్ చేసి తప్పుడు కేసులు పెట్టించారని జేసీ మండిపడ్డారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పై చేసిన విమర్శలపైనా జేసీ స్పందించారు. పవన్ నాలుగు పెళ్లిళ్లు చేసుకుంటే నీకెందుకు? అని ప్రశ్నించారు. విడాకులు తీసుకున్నాకే చేసుకున్నారని గుర్తుచేశారు. విక్టోరియా ఎవరో తెలుసుకోవాలంటే బందరుకో, మచిలీపట్నానికో పోయి అడుక్కోవాలని సూచించారు.

# ధరణి ప్లేస్ లో భూ భారతి పోర్టల్

## జనవరి ఒకటి నుంచి సేవలు, కదలనున్న డొంక

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ధరణి పోర్టల్కు కాలం చెల్లింది. జనవరి ఒకటి నుంచి ధరణి స్థానంలో భూ భారతి సేవలు అందుబాటులోకి రానున్నాయి. డిసెంబర్ 31తో టెర్రాసిస్ గడువు ముగియనుంది. దీంతో జనవరి ఒకటి నుంచి నేషనల్ ఇన్ఫర్మాటిక్స్ సెంటర్– ద్వారా భూ భారతి పోర్టల్ పూర్తిస్థాయి లో వినియోగంలోకి రానుంది. ఇప్పటివరకు ధరణి వివరాలు టెర్రాసిస్ ఏజెన్సీ నిర్వహించేది. ఆ సమాచారాన్ని నేషనల్ ఇన్ఫర్మాటిక్స్ సెంటర్కు ట్రాన్సిట్ చేయనుంది టెర్రాసిస్ ఏజెన్సీ. దీంతో ధరణి మాటున భూముల కొల్లగొట్టిన వారిని వెలికి తీసే పనిలో నిమగ్నంకానుంది ప్రభుత్వం. ధరణి చాటున వేలాది ఎకరాల భూములను కొల్లగొట్టిన బీఆర్ఎస్ పెద్దలు భరతం పట్టనుంది రేవంత్ సర్కార్. పోర్టల్ నిర్వహణ మారడంతో ధరణిపై ఫోరెన్సిక్ ఆడిటింగ్కు సర్కార్ రెడీ అయ్యింది. దీంతో రెవెన్యూ శాఖ అధికారుల్లో గుబులు మొదలైంది. రాత్రికి రాత్రే వందల ఎకరాలు కొల్లగొట్టారని ఇప్పటికే స్పష్టం చేశారు ప్రభుత్వ పెద్దలు. అర్థరాత్రి వేళ ఎవరు లాగిన్ అయ్యారు? ఏ సర్వర్ నుండి ఏ ఐపీ అడ్రస్ లావాదేవీలు చేసేవారు? ఏ సర్వే నెంబర్ నిషేధిత జాబితా నుండి తొలగించారు? అనే అంశాలపై ఫోకస్ చేయనుంది. ఫోరెన్సిక్ ఆడిట్లో ధరణి లావాదేవీలు ట్రాన్సాక్షన్ హిస్టరీ ద్వారా కీలక విషయాలు వెల్లడి కానున్నట్లు ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి. సుమారు 2 లక్షల కోట్ల ప్రభుత్వ భూములు ప్రైవేటు వ్యక్తుల పరం అయ్యినట్టు ఇటీవల వెల్లడించారు డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క. నిషేధిత జాబితా భూములు రాత్రికి రాత్రే ఓ పెద్ద మనిషి సమక్షంలో డీల్ జరిగిందంటూ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి కీలక వ్యాఖ్యలు చేసిన విషయం తెల్సిందే.

ఒక్క హైదరాబాద్ పరిధిలో సుమారు 15వేల ఎకరాలు హాం ఫట్ అయినట్టు ప్రభుత్వ వర్గాల మాట. 2014 నుండి రికార్డులు పరిశీలించి ధరణి పోర్టల్ లావాదేవీలపై ఫోరెన్సిక్ ఆడిటింగ్ చేయిస్తోంది. ఫోరెన్సిక్ ఆడిట్ తర్వాత విచారణ కమిటీ వేసి దోషులను తేల్చే ప్రక్రియను వేగవంతం చేయనుంది తెలంగాణ ప్రభుత్వం. దీంతో అప్పటి ప్రభుత్వ పెద్దల పాత్రతోపాటు రెవెన్యూ కీలక అధికారుల గుట్టు బయటపడనుంది.



# మా వాటా ఎంత..?

- బీసీలకు స్థానిక సంస్థల కోటాలో 42% రిజర్వేషన్లు పెట్టాలి
- అసెంబ్లీలో చట్టం చేసి..అమలు చేయాలి
- ఆ తరువాతే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలి
- లేని పక్షంలో ఎన్నికలను అడ్డుకుంటాం
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య హెచ్చరిక

తెలంగాణ బ్యూరోప్రతినిధిః కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ, వార్డు మెంబర్ల బీసీ రాజర్వేషన్లను 20 శాతం నుంచి 42 శాతం కు పెంచకపోతే యుద్ధమే జరుగుతుందని జాతీయ బీసీ సంక్షేమ్ సంఘం అధ్యకులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అందుకోసం అసెంబ్లీలో చట్టం చేసి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆదివారం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం నీల వెంకటేష్ ఆధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి 30 బీసీ సంఘాలు, 39 కుల సంఘాలు, విద్యార్థి సంఘాలు పాల్గొన్నాయి. సమావేశంలో సంఘం జాతీయ నాయకులు, డా.అరుణ్, ప్రధాన కార్యదర్శి గుజ్జ సత్యం, గొరిగె మల్లేష్ యాదవ్, అనంతయ్య, రాజేందర్,ఉదయ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ ప్రభుత్వం వచ్చే ఫిబ్రవరి నెలాఖరుకు స్థానిక సంస్థల ఎన్నికలు జరుపుతామని ప్రకటించారు. ఒకవైపు కులగణన చేయాలని నిర్ణయం తీసుకుంది. కులగణన చేసిన తర్వాత దాని ఆధారంగా రిజర్వేషన్లు పెట్టాలి. కుటగణన చేసిన తరువాత రిజర్వేషన్లు పంచితే న్యాయపరమైన చట్ట పరమైన అవరోధాలు ఏమీ ఉండవని స్పష్టం చేశారు.


కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మెనిపెస్టో ప్రకారం సర్పంచ్, బీసీ రిజర్వేషన్లను 20 శాతం నుంచి 42 శాతం కు పెందాలి. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం 50 శాతం సీలింగ్ అని చెప్పి పెంచకుండా తప్పించుకోవడానికి వీలులేదు. ఇప్పటికే అగ్రకులాలకు 10 శాతం రిజర్వేషన్లు పెట్టి 50 శాతం సిలింగ్ పై పార్లమెంటు రాజ్యాంగ సవరణ చేసింది. అగ్ర కులాలకు రిజర్వేషన్లు పెంచడానికి మూడు రోజులలో లోకసభ. రాజ్యసభలో రాజ్యాంగ సవరణ చేసి రాష్ట్రపతి సంతకం చేశారు. కానీ 50 శాతం జనాభా గల బీద కులాలకు రాజ్యాంగ సవరణ చేయరా! మన దేశంలో ఇదేమి న్యాయమని ప్రశ్నించారు. ఆసెంబ్లీలో చట్టం చేసి 42 శాతం పెట్టవచ్చని ఆర్. కృష్ణయ్య అభిప్రాయపడ్డారు. అవసరమైతే అన్ని పార్టీలు సహకరించడానికి సిద్ధంగా ఉన్నా యున్నవి. పార్లమెంట్ రాజ్యాంగ సవరణ చేయాలని డిమాండ్ చేశారు. లెకపోత గ్రామస్థాయి నుంచి ఉద్యమిస్తామని తెలిపారు. గతంలో 1986లో బి.సి సంక్షేమ సంఘం అనేక ఉద్యమాలు చేయగా అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీ రామ రావు స్పందించి బి.సి.లకు మున్సిపాల్ ఎన్నికలలో 20శాతం రిజర్వేషన్లు పెట్టాడు. సర్పంచ్ లకు పెట్టలేదు. బిసి రిజర్వేషన్లు 50శాతంకు పెంచాలని, సర్పంచ్ ఎన్నికలలో కూడా బి.సి రిజర్వేషన్లు పెట్టాలని బి.సి సంక్షేమ సంఘం 5 సంవత్సరాలు వరుసగా సుదీర్ఘంగా ఉద్యమాలు చేయగా 1993లో అప్పటి ముఖ్యమంత్రి విజయభాస్కర్ రెడ్డి స్పందించి ఒక మంత్రి వర్గ ఉపసంఘం ఏర్పాటు చేసి బి.సి సంఘాలతో చర్చించి 20 శాతం నుంచి 34 శాతం పెంచుతూ రిజర్వేషన్లు పెట్టారు. అప్పటి నుంచి 2019 వరకు 34 శాతం రేజర్వేషన్లు కొనసాగాయి. సుప్రీంకోర్టు తర్వాత తీర్పు ప్రకారం 2019లో స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లను 34 శాతం నుంచి 22శాతంకు తగ్గించారు. దీనితో బీసీలకు అన్యాయం జరిగింది. అప్పటి నుంచి జాతీయ బి.సి సంక్షేమ సంఘం పోరాటాన్ని ఉధృత్వం చేసిందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు రిజర్వేషన్లు పెంచాలని కృష్ణయ్య డిమాండ్ చేశారు.

# ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలి

## మెదక్ ఎంపీ రఘునందన్ రావు



తెలంగాణ బ్యూరోప్రతినిధి: బీసీలపై బీఆర్ఎస్ నేతలు మొసలికన్నీరు కారుస్తున్నారని మెదక్ ఎంపీ రఘునందన్ రావు విమర్శించారు. సంగారెడ్డిలో ఆదివారం సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులు చేస్తున్న ఆందోళనకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా రఘునందన్ రావు మాట్లాడుతూ...బీఆర్ఎస్ నేతలను భయ పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం కేసులు నమోదు చేస్తుందని ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలని అన్నారు. మాజీ మంత్రి కేటీఆర్పై నమోదు చేసిన కేసుకు బీజేపీకి, ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఏం సంబంధమని ప్రశ్నించారు. ఫార్ములా ఈ రేసు కేసులో ఎన్నికల కమిషన్, ఆర్బీఐ, కేంద్ర ప్రభుత్వం అనుమతి లేకుండా దేశ సంపదను విదేశాలకు పంపినందుకు కేటీఆర్పై కేసు నమోదు అయిందని ఎంపీ రఘునందన్ రావు చెప్పారు. బీసీలకు ఎమ్మెల్సీ కవితకు ఏం సంబంధమని నిలదీశారు. బీఆర్ఎస్ పదేళ్ల అధికారంలో ఉన్నప్పుడు బీసీల గురించి కవితఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. బీసీలకు పది మంత్రి పదవులు ఇవ్వాల్సి ఉండగా రెండు, మూడు మాత్రమే ఇచ్చారని.. అప్పుడు కవిత నోరు ఎందుకు మూత పడిందని మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీ చచ్చిన పాము అని విమర్శించారు. బీసీల పట్ల నిజాయతీ ఉంటే ప్రతిపక్ష నేత లేదా పార్టీ అధ్యక్ష పదవి వారికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. నాడు బీసీ కులగణన గురించి కవిత ఎందుకు మాట్లాడలేదు.. ఇప్పుడెందుకు మాట్లాడుతున్నారని ఎంపీ రఘునందన్ రావు ప్రశ్నించారు.



# పోలీస్‌శాఖలో మరణ మృదంగం

- కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టదా?
- మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు

తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పోలీస్ శాఖలో చోటు చోటు చేసుకొంటున్న వరుస పరిణామాలపై సర్వత్ర విస్మయం వ్యక్తమవుతోంది. అలాంటి వేళ బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు ఆదివారం.. తన ఎక్స్ వేదికగా స్పందించారు. ములుగు జిల్లాలో ఎస్సై, సిద్దిపేటలో కానిస్టేబుల్ కుటుంబం, కామారెడ్డిలో ఎస్సై , కానిస్టేబుల్, ఆదివారం సిరిసిల్లలో కానిస్టేబుల్ కుటుంబం, మెదక్ కుల్చారంలో హెడ్ కానిస్టేబుల్... వీరంతా స్వల్ప కాలంలో ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ప్రాణాలు కాపాడాల్సిన పోలీసులే.. ఇలా వరుసగా ప్రాణాలు కోల్పోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తున్నదని ఆయన పేర్కొన్నారు. శాంతి భద్రతలు పరిరక్షించవలసిన రక్షకుల జీవితాలకే రక్షణ కరువైందని మాజీ మంత్రి హరీష్ రావు తెలిపారు.

పని ఒత్తిడి, పెండింగ్ హామీల తీర్చడంలో ప్రభుత్వ అవలంభించిన నిర్లక్ష్య వైఖరి.. పోలీసులపై తీవ్ర ప్రభావం చూపిస్తున్నదన్నారు. ఈ ఆత్మహత్యలపై నిజానిజాలు వెలుగులోకి రావడానికి శాఖాపరమైన దర్యాప్తు చేయాలని తెలంగాణ డీజీపీని ఆయన కోరారు. అలాగే పోలీసుల్లో ఆత్మహత్య చేసుకోవాలనే ఆలోచనలు రాకుండా వారికి సైకాలజిస్టులతో కౌన్సెలింగ్ నిర్వహించాలని తెలంగాణ ముఖ్యమంత్రి కార్యాలయానికి మాజీ మంత్రి హరీష్ రావు విజ్ఞప్తి చేశారు. అలాగే పోలీస్ మిత్రులకు సైతం ఆయన కీలక సూచన చేశారు. సమస్యలు ఏవైనప్పటికీ ఆత్మహత్యలు పరిష్కారం కాదని వారు స్పష్టం చేశారు. ఎంతో కష్టపడి ఈ ఉద్యోగాలు సాధించారని వారికి గుర్తు చేశారు. మీ కుటుంబ సభ్యులు, తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న నమ్మకా న్ని వమ్ము చేయకండంటూ వారికి సూచించారు. విలువైన జీవితాలను కోల్పోకండంటూ వారికి హితవు పలికారు. ప్రజల ప్రాణాలను కాపాడా ల్సిన మీరు ఆత్మస్థైర్యంతో విధులు నిర్వహిస్తేనే సమాజానికి భద్రత ఉంటుందని ఈ సందర్భంగా పోలీసులకు మాజీ మంత్రి హరీష్ రావు సూచించారు. ఇటీవల ములుగు జిల్లా వాజేడు ఎస్సై రుద్రారపు హరీష్.. ఓ రిసార్ట్లో తుపాకీతో కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నారు. అలాగే సిద్దిపేటలో పోలీస్ కానిస్టేబుల్గా విధులు నిర్వహిస్తున్న పండరి బాలకృష్ణ.. తన భార్య, పిల్లలకు విషమిచ్చి అనంతరం అతడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటనలో కానిస్టేబుల్ మరణించగా.. అతడి భార్య, పిల్లలు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కామారెడ్డి జిల్లాలో ఓ ఎస్సై , మహిళా కానిస్టేబుల్ మరణం సంచలనంగా మారింది. వీరితో మరో వ్యక్తి నిఖిల్ సైతం మరణించాడు. దీంతో ఈ కేసు ఛేదించే పనిలో పోలీసులు నిమగ్నమైయున్నారు. ఇక ఈ రోజు.. అంటే ఆదివారం మెదక్ జిల్లాలోని కొల్చారం పోలీస్ క్వార్టర్స్ ఆవరణలో హెడ్ కానిస్టేబుల్ సాయికుమార్ చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. ఈ నేపథ్యంలో సాయి కుమార్ భార్య పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మరోవైపు పోలీసు శాఖలో ఆత్మహత్యలపై ఆదివారం హైదరాబాద్లో డీజీపీ జితేందర్ స్పందించారు. ఈ ఏడాది కాదు.. ప్రతి ఏడాది ఏదో ఒక కారణంతో పోలీస్ శాఖలో ఆత్మహత్యలు చేసుకుంటున్నారని వివరించారు. ఆర్థిక పరమైన ఇబ్బందులు, వ్యక్తిగత కారణాలు, కుటుంబ సమస్యలతో వారు ఆత్మహత్య చేసుకొంటున్నారని తెలిపారు. అయితే కొన్ని కేసులో పని ఒత్తిడి కారణంగా కూడా ఆత్మహత్యలు చేసుకుంటున్నారని స్పష్టం చేశారు. పోలీసులకు ఫ్యామిలీ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నామని డీజీపీ జితేందర్ వివరణ ఇచ్చారు. ఇంకోవైపు తెలంగాణలోని వివిధ ప్రాంతాల్లో ఇలా వరుసగా పోలీసులు మరణిస్తుండడంపై ప్రజల్లో సైతం తీవ్ర విస్మయం వ్యక్తమవుతోంది. అలాంటి వేళ పోలీసుల్లో మనో ధైర్యం నింపేందుకు చర్యలు చేపట్టాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీష్ రావు తన ఎక్స్ ఖాతా వేదికగా పైవిధంగా స్పందించారు.

# నేడు శాసనసభ ప్రత్యేక సమావేశం



తెలంగాణ బ్యూరోప్రతినిధిః మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్సింగ్కు శాసనసభ ఘనంగా నివాళులర్పించనుంది. దీని కోసం ఈ నెల 30న ప్రత్యేకంగా సమావేశమవుతోంది. ఈ మేరకు శాసనసభ కార్యదర్శి నర్సింహాచార్యులు ఎమ్మెల్యేలకు లేఖల ద్వారా సమాచారం ఇచ్చారు. శాసనసభ నాలుగో విడతలో రెండో సమావేశంగా దీన్ని నిర్వహిస్తున్నట్లు.. ఎమ్మెల్యేలందరూ హాజరు కావాలని కోరారు. శాసనసభ కార్యకలాపాల నిర్వహణ నియమాల విధానంలోని 16 నియమం కింద గల రెండో నిబంధన ప్రకారం తనకున్న అధికారాల మేరకు శాసనసభాపతి గడ్డం ప్రసాద్కుమార్ సోమవారం ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు కార్యదర్శి వెల్లడించారు. మాజీ ప్రధాని మన్మోహన్ మృతిచెందిన నేపథ్యంలో రాష్ట్రంలో ఏడు రోజులు సంతాపదినాలను పాటించాలని ప్రభుత్వం ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సంతాపదినాల్లోనే శాసనసభ సమావేశం ఏర్పాటు చేసి శ్రద్ధాంజలి ఘటించాలని ప్రభుత్వం నిర్ణయించింది. శాసనసభ శీతాకాల సమావేశాలు ఇదే నెలలో 9 నుంచి 21వ తేదీ వరకు జరిగిన విషయం తెలిసిందే.

**సంతాప తీర్మానం ప్రవేశపెట్టనున్న సీఎం :** నేడు జరిగే సమావేశంలో మన్మోహన్సింగ్ మృతిపై ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి సంతాప తీర్మానం ప్రవేశపెట్టనున్నారు. ఆచార్యునిగా, ఆర్థికవేత్తగా, యూజీసీ ఛైర్మన్గా, ఆర్బీఐ గవర్నర్గా, ప్రణాళిక మండలి ఉపాధ్యక్షునిగా, దేశ ఆర్థికమంత్రిగా, ప్రధానమంత్రిగా ఆయన దేశానికి అందించిన సేవలను పేర్కొననున్నారు. తెలంగాణ అభివృద్ధి, ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు ప్రధానిగా మన్మోహన్ అందించిన సహకారంపైనా చర్చించి ఆయన మృతికి సంతాపం తెలియజేయనున్నారు.

# బీసీలకు రాజ్యాధికారంతోనే న్యాయం

- బీసీలపై భయంకరమైన కుట్ర జరుగుతుంది
- తెలంగాణ ఉద్యమాన్ని స్ఫూర్తిగా తీసుకొని బీసీ ఉద్యమం నిర్మించాలి
- అత్యధిక శాతం జనాభా ఉన్న బీసీలకు కేంద్రంలో మంత్రి పదవి కేటాయించలేదు
- భారతదేశ స్వతంత్ర సంగ్రామంలో బీసీల పాత్ర కీలకం
- అగ్రకులాలు ఏకమై బీసీల రాజకీయ వాటాను తన్నుకు పోతున్నారు
- గ్రామస్థాయి నుండి బీసీ ఉద్యమాన్ని నిర్మించాలి
- 30 ఏళ్లుగా బీసీల కోసం పోరాటం చేస్తున్న సంగెం సూర్యారావు




తెలంగాణ బ్యూరో ప్రతినిధి: బీసీలను అణచి వేయడానికి పెద్ద ఎత్తున కొత్త జరుగుతుందని శాసన మండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనా చారి అన్నారు. బీసీ సమాజ్ అధ్యక్షుడు సంగెం సూర్యారావు ఆధ్వర్యంలో హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన శాసనమండలి టిఆర్ఎస్ పక్ష నాయకుడు సిరికొండ మధుసూదనా చారి మాట్లాడుతూ బీసీలపై భయంకరమైన కుట్ర జరుగుతుందని, దేశంలోనే అతిపెద్ద కులాలు ఆధిపత్యం కొనసాగిస్తున్నాయన్నారు. అగ్ర కులాలు చాకచక్యంగా బీసీలకు రాజ్యాధికారం, డబ్బుకు బీసీలకు దూరం చేస్తున్నాయన్నారు. దీన్ని బీసీలు, ఎంబీసీలు అర్థం చేసుకోవాల్సి ఉంటుంది, అవసరం బాధ్యత బీసీల అందరి పైన ఉందన్నారు. భారతదేశ స్వతంత్ర సం గ్రామంలో కీలకపాత్ర సూచించింది బీసీలు మాత్రమేనని, రాజ్యాధికారం సంపదను అనుభవిస్తున్న అగ్ర కులాలు ప్రయత్నిస్తున్నాయన్నారు. దేశంలో ఉన్నటువంటి అగ్ర కులాలు ఏదో ఒక సందర్భంగా దేశంలో ఉన్న అగ్రకుల అన్ని కులాలకు ప్రాతినిధ్యం లభించిందని, బీసీలలో చాలా కులాలకు ఇంతవరకు రాజ్యాధికారంలో వాటా దక్కలేదన్నారు.

దీనిని అధిగమించాలంటే అందరం ఒకటే పోరాటం చేయాలని, క్రింది స్థాయి నుండి చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ఒక వింత ఒక అవమానం ఒక అణచివేత, కనీసం మంత్రిత్వ శాఖ ఇవ్వలేని వాళ్లు బీసీలకు ఏమి న్యాయం చేస్తారని ప్రశ్నించారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బీసీలకు, ఎంబీసీలకు ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని, బీసీలు మేమెంతో మాకంత అన్న విధంగా పోరాటాన్ని ఉధృతం చేసి గ్రామ గ్రామానికి వెళ్లాలన్నారు. నిర్విరామ ప్రయత్నం తోనే బీసీలకు రాజ్యాధికారం సాధ్యమన్నారు. అగ్రకులాలకు కుట్రలకు బలి కావద్దు అని చాకచక్యంగా బీసీలు ఉద్యమంలో కొనసాగాలన్నారు. తెలంగాణ ఉద్యమస్ఫూర్తితోనే బీసీలకు న్యాయం జరగడం కోసం నిరంతరం అప్రమత్తంగా ఉండి పోరాటం చేయాలని,సభలు సమావేశాలతో క్రిందిస్థాయి ప్రజలను తట్టి లేపాలని సూచించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన బుడబుక్కల సంఘం అధ్యక్షుడు విఠల్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో అత్యంత వెనుకబడిన స్థాయిలో ఎంబీసీ కులాలు ఉన్నాయని, ఇక వారికి రాజకీయ అవకాశాలు ఎలా వస్తాయన్నారు. భవిష్యత్తులో బీసీలు ఎంబీసీలు అంతా ఏకమై బీసీల రాజ్యాధికారం కోసం పోరాటం చేయాలని దీనికి అన్ని రాజకీయ పార్టీలకు చెందిన ప్రముఖులు సహకరించాలని కోరారు. బీసీ టైమ్స్ ఎడిటర్, బీసీ సమాజ్ అధ్యక్షుడు సంగెం సూర్యారావు మాట్లాడుతూ బీసీల అందరిని ఒక తాటిపై తీసుకురావాలన్న సదుద్దేశంతోనే తాను 30 ఏళ్లుగా పోరాటం చేస్తున్నానని తెలిపారు. ప్రముఖ రంగాలలో ఉన్న బీసీలు ఉద్యమంలో చురుగ్గా పాల్గొనాలని తద్వారా బీసీ కులాలకు రాజ్యాధికారం సాధ్యమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో బీసీ సమాజ్ యువజన విభాగం అధ్యక్షులు పెద్ద బుద్ధుల సతీష్ సాగర్, ఆశాడపు దేవేందర్, పాత కోటి ఉమా, బొడ్డుపల్లి చంద్రశేఖర్, మాధవ్, నరేన్ల శ్రీనివాస్, చీపురు మల్లేష్ యాదవ్ (సీఎం), నరేందర్ నేత, నరేంద్ర సాగర్, నల్ల తీగల రాజు, శ్రీనివాస్ గౌడ్, గంగిరెద్దుల విష్ణు నాయి, సూర్యనారాయణ, మల్లికార్జున్, అడికి దేవాంగ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# రాబోయేది గులాబీ జెండా శకమే

## ఎమ్మెల్సీ కవిత



తెలంగాణ బ్యూరోప్రతినిధిః రాష్ట్రంలో రాబోయేది గులాబీ జెండా శకమేనని, అందులో ఎలాంటి సందేహం లేదని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. ఆదివారం నిజామాబాద్లో జరిగిన బహిరంగసభలో మాట్లాడిన ఆమె.. రాబోయే స్థానిక ఎన్నికల్లో ఎగిరేది గులాబీ జెండానేనని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసాపై ప్రభుత్వం మాట్లాడటం లేదని, గురుకులాలను నడపడానికి కూడా ప్రభుత్వానికి చేతకావడం లేదని మండిపడ్డారు. గురుకులాలను సక్రమంగా నిర్వహించలేక ఇప్పటికే 57 మంది పిల్లలను పొట్టన పెట్టుకున్నారని కవిత విమర్శించారు. ఇంకా ఎంత మందిని పొట్టనపెట్టుకుంటారని ప్రశ్నించారు. ఉద్యోగాల పేరిట సీఎం రేవంత్ రెడ్డి యువతను తప్పుదోవ పట్టిస్తున్నారని, ఏడా దికి 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ.. ఇప్పటివరకు కేసీఆర్ ఇచ్చిన నోటిఫికేషన్లకే పరీక్షలు నిర్వహిస్తోందని ఎద్దేవా చేశారు.

ఆటో కార్మికులకు ఇబ్బందులు అన్నీఇన్నీ కాదని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించి, ఉచిత సదుపాయం కల్పించిన ఆర్డినరీ, ఎక్స్ప్రెస్ బస్సుల సంఖ్యను తగ్గించారని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి ఏపీ సీఎం చంద్రబాబు శిష్యుడని అన్నారు. రేవంత్ సర్కారు తెలంగాణ తల్లి స్థానంలో కాంగ్రెస్ మాతను ఏర్పాటు చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ మన పొట్టమీద కొట్టడమే కాదని, మన సంస్కృతిపై కూడా దాడి చేస్తున్నదని విమర్శించారు. ఎన్ని కేసులు పెట్టినా, ఎన్ని నిర్బంధాలకు పాల్పడినా భయపడే ప్రసక్తే లేదని, మళ్లొకసారి నిజామాబాద్ దమ్ము ఏమిటో సీఎం రేవంత్ రెడ్డికి రుచి చూపిద్దామని కవిత పిలుపునిచ్చారు.



# ప్రజా ప్రభుత్వంలో రైతుకు భరోసా

- రెండు నెలల వ్యవధిలో 21 వేల కోట్ల రూపాయల రైతుల ఖాతాల్లో జమ
- బడ్జెట్ లో వ్యవసాయం, అనుబంధ రంగాలకు 72,659 కోట్లు
- రైతు వేదికలను ఆధునికీకరించేందుకు రైతు నేస్తం
- సచివాలయంలో రైతు భరోసా సబ్ కమిటీ భేటీ
- పాల్గొన్న చైర్మన్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తో సహా మంత్రులు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ప్రజా ప్రభుత్వం రైతు భరోసా ఇచ్చేందుకు కట్టుబడి ఉంది.. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఇచ్చిన మాట మేరకు ముందుకు వెళ్తామని రైతు భరోసా సబ్ కమిటీ చైర్మన్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు.

ఆదివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో రైతు భరోసా సబ్ కమిటీ చైర్మన్ భట్టి విక్రమార్క తో పాటు మంత్రులు, కమిటీ సభ్యులైన తుమ్మల నాగేశ్వరరావు, దుదిల్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమావేశం అయ్యారు. రానున్న యాసంగి పంటకు రైతు భరోసా అందజేసేందుకు ఖరారు చేయాల్సిన విధి విధానాలపై రెండు గంటల పాటు మంత్రులు కసరత్తు చేశారు. పథకం ప్రారంభమైన నాటి నుంచి నేటి వరకు రైతు భరోసా అందించిన తీరు.. క్యాబినెట్ సబ్ కమిటీ రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించిన క్రమంలో రైతులు వ్యక్తం చేసిన అభిప్రాయాలు .. అధికారులు సేకరించిన సమాచారం పైన మంత్రులు కసరత్తు చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన మాట మేరకు రైతులకు రైతు భరోసా ఇచ్చి తీరుతామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్ర బడ్జెట్లో వ్యవసాయం అనుబంధ రంగాలకు 72,659 కోట్లు కేటాయించినట్లు తెలిపారు.

రైతుల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న కమిట్మెంట్ ను ఈ అంకెలు తెలియజేస్తాయని డిప్యూటీ సీఎం తెలిపారు. రెండు లక్షల వరకు రైతు రుణమాఫీ కింద రెండు నెలల వ్యవధిలోనే 21 వేల కోట్ల రూపాయల నగదును రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసినట్టు తెలిపారు. రాష్ట్రంలో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు రైతుల సంక్షేమానికి కృషి చేసేందుకు వ్యవసాయ కమిషన్ ను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. గత ప్రభుత్వంలో నిర్మించిన రైతు వేదికలను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని నిర్ణయించామని తెలిపారు. రైతు వేదికలను ఆధునికీకరించేందుకు ప్రభుత్వం రైతు నేస్తం కార్యక్రమాన్ని చేపట్టింది, రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్సు అనుసంధానం చేసి రైతు సమస్యలను పరిష్కరించేందుకు రైతు నేస్తం కార్యక్రమాన్ని చేపట్టినట్టు వివరించారు. 110 రైతు వేదికల్లో నాలుగు కోట్ల పైగా నిధులు వెచ్చించి వీడియో కాన్ఫరెన్స్ యూనిట్లు ఏర్పాటు చేసినట్టు తెలిపారు.

తెలంగాణ రైతులు దేశానికి ఆదర్శంగా ఉండేలా ప్రజా ప్రభుత్వం తొలి ఏడాదిలోనే యాసంగి పంటకు పెట్టుబడి సాయంగా రాష్ట్రంలోని రైతులందరికీ రైతు భరోసా నిధులు విడుదల చేసిన విషయాన్ని వివరించారు. 1,57,51000 ఎకరాలకు 7,625 కోట్ల నిధులు రైతుల ఖాతాలో జమ చేసిన విషయాన్ని గుర్తు చేశారు.

ఏడాది పాటు శ్రమించిన అనుకోని ప్రకృతి విపత్తులతో పండిన పంట చేతికి వస్తుందో రాదో అని భయాలు నిత్యం రైతులను వెంటాడుతున్నాయి, ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో రైతులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు. పంటల బీమా పథకం కింద ప్రీమియం మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే రైతుల పక్షాన చెల్లిస్తుందని తెలిపారు. పంటలకే కాదు రైతు కుటుంబానికి భరోసాగా నిలిచేందుకు రైతు బీమా పథకం కింద రైతులకు పక్షాన ప్రభుత్వమే ప్రీమియం చెల్లిస్తుంది అన్నారు. 2024-25 లో రాష్ట్రంలో ఒక లక్ష ఎకరాల ఆయిల్ ఫామ్ సాగును చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలిపారు. 2023-24 ఏడాదికి గాను ఆయిల్ సాగు పథకం కింద కేంద్ర ప్రభుత్వం 80.10 కోట్లు విడుదల చేయగా రాష్ట్ర వాటా కలుపుకొని మొత్తం 133.5 కోట్లు విడుదల చేసినట్టు తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం రైతుల నుంచి కొనుగోలు చేసే సన్నధాన్యానికి ప్రతి క్వింటాకు 500 రూపాయలు బోనస్ గా చెల్లిస్తుందని తెలిపారు. గత వాన కాలంలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జిల్లాల్లో దాన్యం కొనుగోలు సాఫీగా జరిగేందుకు జిల్లాల వారీగా సీనియర్ ఐఏఎస్ అధికారులను నియమించి చర్యలు చేపట్టినట్టు తెలిపారు. సమావేశంలో వ్యవసాయ శాఖ ప్రధాన కార్యదర్శి రఘు, వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# నుమాయిష్ ప్రారంభం వాయిదా



తెలంగాణబ్యూరో: హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్లో ప్రతి ఏడాది నుమాయిష్ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. జనవరి 1న ప్రారంభం కావాల్సిన (నుమాయిష్) అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శన వాయిదా పడింది. ప్రతి ఏటా షెడ్యూల్ ప్రకారం జనవరి 1వ తేదీన ఈ నుమాయిష్ ప్రారంభమవుతుంది. దాదాపు 46 రోజుల పాటు పారిశ్రామిక ప్రదర్శన జరుగుతుంది. అయితే, మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ సంతాప దినాల నేపథ్యంలో నుమాయిష్ రెండు రోజుల పాటు వాయిదా పడినట్లు నిర్వాహకులు తెలిపారు. జనవరి 3వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నుమాయిష్ ప్రారంభం కానున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం ప్రదర్శనకు గాను దాదాపు 2500 స్టాళ్ల నిర్మాణం చేసేందుకు నిర్వాహకుల నుంచి దరఖాస్తులను స్వీకరించడంతో పాటు స్టాళ్ల కేటాయింపు చివరి దశకు చేరుకుంది. ప్రదర్శన ఏర్పాట్లు పనులు చకచకా సాగుతున్నాయి. కాగా, 1938 నిజాం కాలంలో మొదలయిన నుమాయిష్‌కు తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి సందర్శకులు వస్తుంటారు.

'సూర్య' సాహిత్య సాంస్కృతిక వేదిక
అక్షరం
4 సోమవారం 30 డిసెంబర్ 2024
suryaeditpage@gmail.com

# భూమి నుండి ఓషధులను పితికిన పృథుచక్రవర్తి

## శ్రీ మహాభాగవత కథ-16




వనం జ్వాలా నరసింహారావు
80081 37012

కం॥ చదివెడిది భాగవతమిది,
చదివించును కృష్ణు, దమృతఝరి పోతనయున్
చదివినను ముక్తి కలుగును,
చదివెద నిర్విఘ్నరీతి 'జ్వాలా' మతినై

ధ్రువుడి వంశ పరంపరలో అంగుడనే రాజుకు వేనుడు అనే కొడుకు పుట్టాడు. అంగుడు అధర్మ మార్గంలో సంచరిస్తున్న తన కొడుకు దుశ్శీలాన్ని చూసి రాజ్యాన్ని వదిలి ఒంటరిగా ఎక్కడికో వెళ్లిపోయాడు. అప్పుడు మునీశ్వరులు కోపించి, వేనుడిని చావమని శపించారు. లోకం రాజులేని రాజ్యమైంది. అప్పుడు హరి భక్తులు, మహావీరులు, మునులు మొదలైనవారు ప్రాణాలు కోల్పోయిన వేనుడి కళేబరం వద్దకు వచ్చి, అతడి ఊరువులను మథించగా, అందులోనుండి ఒక నిషాదుడు జన్మించాడు. దరిమిలా అతడి వంశంలో జన్మించిన వారంతా నిషాదులై అడవులలో, కొండలలో తిరుగుతూ, వేనుడి దుష్కీర్తిని సూచించే ప్రతీకలయ్యాయి. మునులు వేనుడి బాహువులను మథించగా, స్త్రీ-పురుషుల జంట జన్మించింది. మళ్లీ బాహువులను మథించగా నారాయణాంశతో 'తొలిచక్రవర్తి' గా ప్రసిద్ధికెక్కిన పృథుడు జన్మించాడు. లక్ష్మీదేవి అంశతో అర్చి అనే ఒక దేవతా స్త్రీ జన్మించింది. ఆమె ఆ పృథు చక్రవర్తినే వరించింది. వివాహం చేసుకుంది. ఆ సమయంలో అక్కడికి వచ్చిన బ్రహ్మాదిదేవతలు నారాయణాంశ సంభూతుడైన పృథుచక్రవర్తికి శాస్త్రబద్ధంగా రాజ్యాభిషేకం చేశారు.

పృథుచక్రవర్తి ఆజ్ఞ ఎదురులేనిద్గా లోకాలోక పర్వతం దాకా విస్తరించింది. యావత్ భూమిని తన గుణాలతో లోకాలను రంజింప చేశాడు. ప్రజలను కన్న తండ్రిలాగా ప్రేమిస్తూ రాజ్యాన్ని పాలిస్తున్నాడు. అలా ఉండగా ఒకనాడు, తన రాజమందిరానికి సమీపంలో ఉద్యానవనానికి వెళ్లి, అక్కడ మహనీయుడు సనత్కుమారుడిని చూశాడు. ఆయన్ను భక్తితో పూజించాడు. ఆ మహర్షి దగ్గర బ్రహ్మజ్ఞానాన్ని పొందుతాడు. ఆయనతో పాటు అక్కడున్న బ్రహ్మవేత్తలంతా సనత్కుమారుడి ఉపదేశాన్ని పొందారు. పృథుచక్రవర్తి పరాక్రమం గురించి ప్రజలు కథలు-కథలుగా చెప్పుకునేవారు.




అలా పృథుచక్రవర్తి రాజ్యాన్ని పాలిస్తున్నప్పుడు ఒకనాడు ప్రజలు ఆయన దగ్గరకు వెళ్లి తాము ఆకలి బాధతో పీడించబడుతున్నాం అని అన్నారు. దయతో తమకు అన్నం పెట్టి రక్షించమని నమస్కరించారు. రాజు వెంటనే, ప్రజల బాధను పరిష్కరించడానికి ధనస్సున బాణాన్ని ఎక్కుపెట్టాడు. పృథుచక్రవర్తిని చూసిన భూమాత, ఆవురూపాన్ని ధరించి, పరుగెత్తింది. ఇది చూసిన పృథుచక్రవర్తి కళ్లు ఎర్రబడ్డాయి. భూమాత ఎక్కడికిపోతే అక్కడికి వెంబడించాడు. అప్పుడామె ఏ దిక్కూ కనబడక చక్రవర్తిని రక్షించమని వేడుకుంది. జీవకోటికి నౌకలాగా ఆధారభూతమైన దృఢమైన శరీరం తనదనీ, అలాంటి తనను చంపితే భూమ్మీద ఉన్న ప్రజలందరినీ నీటిలో మునగకుండా ఎలా రక్షిస్తావనీ చక్రవర్తిని ప్రశ్నించింది. జవాబుగా పృథుచక్రవర్తి ఇలా అన్నాడు: "ఓ భూదేవీ! నువ్వు నా ఆజ్ఞను ఉల్లంఘిస్తున్నావు. నువ్వు ధాన్యాన్ని వృద్ధి చేయకుండా ఆవు రూపాన్ని ధరించి గడ్డి మేస్తూ, పాలను పితకకుండా నీలోనే దాచుకుంటున్నావు. నీలో వున్న ఓషధీ బీజాలు బ్రహ్మ సృష్టించినవే! వాటిని నీలోనే పెట్టుకుని లోకానికి బహిర్గతం చెయ్యని మూరు రాలివి నువ్వు. దురాత్మురాలివైన నిన్ను నా బాణాలతో సంహరిస్తాను. నీలాంటి దాన్ని చంపడం పాపం కాదు. నీ శరీరంలోని మాంసంతో ప్రజల ఆకలి బాధ తీరుస్తాను. ప్రాణికోటిని ఉద్ధరిస్తాను". అప్పుడు ఆ పృథుచక్రవర్తిని చూసి గోవు రూపంలో వున్న భూదేవి వణకుతూ ఆయన్ను అనేక విధాలుగా కీర్తించసాగిందిలా:

"ఓ కరుణాభరణా! నీకంటే వేరెవ్వరిని శరణు వేడుకుంటాను? నీ మాయా మహిమతో ఈ చరాచర సృష్టిని నిర్మించావు. బ్రహ్మను సృష్టించి, ఆయనతో సమస్త లోకాలను సృజింప చేస్తావు. ఈ లోకాల సృష్టి, స్థితి, లయలకు కారణభూతుడవైన నీకు నమస్కరిస్తున్నాను. నాకు అభయం ప్రసాదించు. నీకోపాన్ని ఉపశమించి, కరుణించి, నా విన్నపాన్ని విను. బ్రహ్మ సృష్టించిన ఓషధులను పాపపత్ములు తినడం చూసి ఎవ్వరూ అడ్డుకోకపోతే బాధపడ్డాను. యజ్ఞానికి సంబంధించిన కర్మకాండలు లేకపోవడంతో నేను అనాదరణకు గురయ్యాను. కాబట్టి, కావాలనే ఆ ఓషధీ సమూహాన్ని మింగాను. అవి నాలో జీర్ణమై పోయాయి. నాకొక దూడను ఇస్తే, నీ ప్రజలకు కావాల్సిన వాటిని అనుగ్రహిస్తాను. మిట్ట పల్లాలుగా వున్న నన్ను (భూమిని) సమతలంగా చెయ్యి".

అప్పుడు పృథుచక్రవర్తి స్వాయంభవ మనువును దూడగా చేసి, తన చేతిని పాత్రగా అమర్చి, స్వయంగా తానే సకల ఓషధులను భూమి నుండి పితికాడు. ఋషులంతా ఒకచోట చేరి బృహస్పతిని దూడగా చేసి తమ ఇంద్రియాలు అనే పాత్రలో ఛందోమయమైన క్షీరాన్ని పిండుకున్నారు. దేవతలు ఇంద్రుడిని దూడగా చేసి, అమృతమయమైన క్షీరాన్ని పొందారు. దైత్య-దానవులు ప్రహ్లాదుడిని దూడగా చేసుకుని, ఇనప పాత్రలో పుల్లటి కల్లు రూపంలో పాలను పితికి పొందారు. అప్సరసలు, గంధర్వులు గాంధర్వమనే క్షీరాన్ని పిండుకున్నారు. ఇలా పృథుచక్రవర్తి మొదలుకొని, ఒక్కొక్కరు, తమ-తమ అవసరాలకు అనుగుణంగా తగిన క్షీరాన్ని వేర్వేరు దూడలతో భిన్న-భిన్న పాత్రలలో పిండుకున్నారు. అప్పుడు పృథుచక్రవర్తి సంతోషించి భూమాతను తన కుమార్తెగా స్వీకరించాడు. భూమండలాన్నంతా చదును చేసి శాశ్వత కీర్తి పొందాడు. భూమండలాన్ని బ్రహ్మాండంగా పరిపాలించాడు.

**(బమ్మెర పోతన శ్రీమహాభాగవతం, రామకృష్ణ మఠం ప్రచురణ ఆధారంగా)**


# భారత ఆర్థిక సరళీకరణ రూప శిల్పి



ఆర్థిక సంస్కరణల
రూపశిల్పి దేశాన్ని
అగ్రరాజ్యాల సరసన
నిలబెట్టిన దార్శనికుడు
డాక్టర్ మన్మోహన్ సింగ్
పీ'వి'తో కలిసి ఆర్థిక రథాన్ని
పరుగుల పెట్టించాడు
ఆధునిక భారతాన్ని మేలి
మలుపు తిప్పిన ఆర్థికవేత్త
జీవకళ కోల్పోయిన
దేశార్థికానికి సంస్కరణల
శస్త్ర చికిత్స చేశాడు
దశబ్ద కాలంగా ప్రధానిగా
పనిచేసి ఎక్కడ మాట
తప్పలేదు అవినీతిరహిత
పాలకుడిగా మానవీయ
విలువలకు ప్రాధాన్యత
ఇచ్చిన ఉత్తమ ఆర్థికవేత్త
భారతావని ప్రగతి కోసం
విభిన్న హోదాల్లో ఐదు
దశాబ్దాలుగా పనిచేసిన
మన్మోహన్ సంపాదించిన
విశిష్ట వ్యక్తిత్వమే
ఆయన ఆస్తి
అజాత శత్రువుగా
మానవతా వాదిగా
అందరి మన్ననలు
పొందిన ఆర్థిక సంస్కర్త
నవ భారత నిర్మాత
మన్ మోహన్ సింగ్
సామాన్య కుటుంబంలో
జన్మించి అత్యున్నత
విజయ శిఖరాలను
అధిరోహించిన
ప్రపంచ స్థాయి
ఆర్థికవేత్తగా ఎదిగిన
మన్మోహన్ సింగ్ జీవితం
భావితరాలకు స్ఫూర్తి
అర్థశాస్త్ర రచయితగా
ఆచార్యుడిగా ఆ'ర్బి'ఐ
గవర్నర్ గా యు'జి'సి
'చైర్మెన్‌గా ఉత్తమ
పార్లమెంటరేయిన్
గా జాతీయ అంతర్జాతీయ
స్థాయిలో దేశ ఖ్యాతిని
చాటిన ఉన్నత శ్రేణి ఉత్తమ
ఆర్థిక సిద్ధాంతవేత్తగా
రాణించారు
మన్ మోహన్
ఆర్థిక మంత్రిగా ఎ'ల్పీ'జీ
పి'పి'పి'విదేశీ 'ప్రత్యక్ష
పెట్టుబడులుజి
రూపాయి మారకపు
విలువ మార్పు
వడ్డీరేటు సరళీకరణ
6ప్రైవేట్ బ్యాంకుల
జాతీయాకరణజి
క్యాపిటల్ మార్కెట్
అభివృద్ధి
ఫారెక్స్ నిలువ
పెంపుచర్యలతో
ఆర్థిక వ్యవస్థ శీఘ్రవృద్ధికి
పునాదులు వేశారు
గ్రామీణ రైతులకు
రుణ మాఫీ
ప్రాంతీయ గ్రామీణ
బ్యాంకులు స్థాపన
ప్రత్యేక ఆర్థిక మండళ్లు
సమాచార హక్కు
చంద్రయాన్ మంగళయాన్
విద్యా హక్కు చట్టం
ఆహారభద్రత చట్టం
వ్యాట్ స్థానంలో జి'ఎ'స్టి
ఆధార్ కార్డు రూపు
దిద్దుకుంది మన్మోహన్
నేతృత్వంలోనే
రైతుల ఆత్మహత్యల
నివారణకు ప్రత్యేక
ప్యాకేజీజి
భూసేకరణ చట్టం
భూమి కోల్పోయిన
వారికి అధిక పరిహారం
ఉగ్రవాదాన్ని అరికట్టడానికి
ఎన్ 'ఐ'ఏ ఏర్పాటు
అమెరికాతో అణు
ఒప్పందం చేసిన ధైర్య శాలి
సామాన్యుని చేతికి
పాశుపతాస్త్రమైన
సమాచార హక్కు చట్టాన్ని
అమలు చేసి పాలనలో
పారదర్శకతకుజి
పెద్దపీట వేశాడు
మన్మోహన్ సింగ్
ప్రభుత్వ హయంలో
మహిళా బిల్లు
తెలంగాణ బిల్లు
రూపకల్పనజరిగింది
ఉత్తమ పార్లమెంటేరియన్గ
హిందూ యేతర తొలి
ప్రధానమంత్రిగా సమర్థ
నాయకత్వం జాతికి
అందించిన
ఆణిముత్యం
మన్మోహన్ సింగ్
డాక్టర్ మన్మోహన్ సింగ్
1.1శాతం జి'డి'పి
వృద్ధిరేటునుజి
10 శాతానికి పెంచారు
583కోట్ల డాలర్లకు
పరిమితమైన విదేశీ
మారకపుజి
నిల్వలు ప్రస్తుతం65
వేలకొట్లకుపెరిగాయిజి
3.9లక్షల కోట్ల డాలర్ల
జి'డి'పి తో ప్రపంచంలో
ఐదో పెద్ద ఆర్థిక
వ్యవస్థగా ఇండియా
విరాజిల్లుతున్నదిజి
పీ'వీ చాణుఖ్యానికి
మన్మోహన్ మేధాశక్తికి
నిదర్శనం
వికసిత భారత్ లక్ష్య
సాధనకుజి
ఆర్థిక పథ నిర్దేశకుడు
ఆర్థిక వ్యవస్థ ఉజ్వల
భవిష్యత్తుకు దారి
చూపిన దార్శనికునికి
అశ్రు నివాళి

నేదునూరి కనకయ్య
9440245771

# ప్రకృతి తరంగాలే నా లోపలి తీరాలు




ఉపాధ్యాయవృత్తి అంటేనే నిరంతర అధ్యయనం. ఆ అధ్యయనమే వృత్తికి మరింత అందం తెస్తూ, విద్యార్థుల భవిష్యత్తుకు చక్కని మార్గాలు ఏర్పాటు చేయగలదు. సుంకరి కృష్ణ ప్రసాద్ గారు స్వతహా ఉపాధ్యాయునిగా కొనసాగుతున్న వర్తమాన కవి. ఈయన కవిత్వానికి సుమారు రెండు సంవత్సరాలు. గత సంవత్సరం నా చిన్ని హృదయం అంటూ నానీల సంపుటిని తెచ్చి అందరి హృదయాలలో చేరిపోవటమే కాకుండా ,ఎంతోమందిని ఆశ్చర్యపరిచారు. తనకు తాను ఎక్కువ అధ్యయనం చేసుకుంటూ మరికొన్ని కొత్త ఆలోచనలను రాసులుగా పోసుకొని "నా లోపలి తీరాలు" అనే మరో నానీల సంపుటి మన ముందుంచారు. ఒకసారి మనం అందరం అతని తీరాలను పరిశీలిద్దామా!

**కుండది/ వట్టి మట్టిమనసు/ దాహాన్ని మాత్రమే/ తీరుస్తుంది.** నిజమే కదా ! మట్టిది ఎంత స్వచ్ఛమైన మనస్సో . ఇవ్వటమే గాని తీసుకోవటం తెలియదు. అలాంటి మట్టినే నమ్ముకున్న రైతు కూడా మనందరికీ ఆకలి తీరుస్తున్నాడే గాని, ప్రకృతి పగ తీర్చుకుంటున్నా, దళారులు ఎంతలా మోసం చేసినా ఎవ్వరిని ఏమీ అనకుండా బాధను తనలోనే భరిస్తున్నాడే గాని ,ఎవరికీ హాని చేయడం లేదు. రైతు మనసు చాలా స్వచ్ఛమైనదని ఈ నానీ చెబుతుంది .

**పచ్చని ఆకును/ పురుగు తొలిచేస్తోంది / ఆ విషయం/ చెట్టుకూ తెలుసు**
ఈ నాని నేటి పిల్లల భవిష్యత్తును ప్రస్ఫుటం చేస్తుంది. చెడు వ్యసనాల బాటలో పడి పాడైపోతున్న పిల్లలను చూసి కన్నవారు పడే బాధను ఎంతో హృద్యంగా చెప్పారు. నేటి సెల్ ఫోన్ ల వినియోగ అలవాటు కాస్తా వ్యసనంగా మారకుండా తల్లిదండ్రులే పిల్లలను కంట్రోల్ చేస్తూ ఉండాలని హెచ్చరిస్తున్నారు.

**కుమ్మరి సారి/అవిశ్రాంతంగా తిరుగుతోంది/కుండే /రూపు దిద్దికోవట్లే !** కవి కులవృత్తుల వారి జీవిన దీనస్థితి కోసం చక్కగా చెప్పారు ఈ నాని లో . నేటి ఆధునిక సమాజంలో చోటుచేసుకున్న మార్పులు వలన కుమ్మరి జీవితాలు చాలా దయనీయంగా మారాయని ,జీవిత పోరాటం అవిశ్రామికంగా జరుగుతుంది కానీ కుండల వినియోగం లేవని ,దాని వలన వారి బ్రతుకుబండి ముందుకు సాగటంలేదని ఆవేదన వ్యక్తం చేసారు.

**బడిలో/ ఓ మొక్కను నాటాను/ లెక్కేస్తే /పిల్లల సంఖ్య ఒకటి పెరిగింది/**
నేడు సమాజంలో ప్రతి ఒక్కరూ మొక్కలను తమ పిల్లల వలె పెంచి తీరాలని ఈ నాని యొక్క ఉద్దేశ్యం భవిష్యత్తులో కాలుష్య విషపుకోరల నుండి మనల్ని మనం రక్షించుకోవడానికి మొక్క ఆవశ్యకత ఈ నానీలో చక్కగా చెప్పారు. మొక్కలను కూడా చిన్న పిల్లలతో పోల్చటం కవికి సమాజం పట్ల ఉన్న బాధ్యత కనిపిస్తుంది.

**తప్పిపోయిన/ ఓ నదికోసం/ నా లోని/ సంద్రం వెతుకుతోంది** తన నుండి దూరంగా వెళ్ళిన ప్రేయసిని నదితో పోల్చి , ఎన్నాళ్ళ నుండో తను ఎదురు చూస్తున్నానని తన మనసులోని స్వచ్ఛమైన ప్రేమను ఈ నాని రూపంలో వ్యక్తపరిచారు కవి. ఏ నదైనా ఎక్కడ ప్రవహించిన చివరకు సముద్రంలో కలవాలి. అలాగే కవి భావన కూడా ఎంత దూరంగా ఉన్నా సరే తన ప్రేయసిని కలుసుకోవాలనేది కవి భావన.

**కొందరిని కలిపి/ కొందరిని తీసేస్తుంది/ జీవితానికి/ అన్నీ తెలుసు** కాలం ప్రతి మనిషికి ఎందరినో పరిచయం చేస్తుంది . మరెందర్నో దూరం చేస్తుంది. కొన్ని పరిచయాలు మన జీవితాల్లో అద్భుతాలు సృష్టిస్తాయి .అలాగే కొన్ని పరిచయాలు మన జీవితాన్నే మార్చేస్తాయి. అందుకే ఎప్పుడు ఎవరితో ఎలా మనం గడపాలో కాలమే నిర్ణయిస్తుంది . అందుకే అందరితో మాట కలుపుతూ ముందుకు నడవాలని అంటారు కవి . ఇక్కడ జీవితం అనే పదులు కాలం అని పెట్టి ఉంటే ఇంకా బాగుండు అని నా అభిప్రాయం.

**అపార్ట్మెంట్లకు/ చందమామ దగ్గర /ప్రేమలే /కాస్తంత దూరం**ఈ నాని కవి తనలో దాగున్న వ్యంగ్యంకు మచ్చుతునక. ప్రస్తుత సమాజంలో పరిస్థితుల గురించి చక్కని నాని ఇది. భహుళ అంతస్తుల అపార్ట్మెంట్లో చంద్రుడికి దగ్గరగానే మనుషులు ఉంటున్నాయి కానీ అందులో ప్రక్కనే ఉన్న వారితోనే పలకరింపులే దూరంగా ఉంటున్నాయి . నేటి సమాజంలో మనుషులు దగ్గరగా ఉన్న మనసులు దూరంగానే ఉంటున్నాయని ఈ నాని లో మరో మారు గుర్తు చేశారు.

**ఆమె కలల మీద/ కన్నేశారు/ పచ్చని చెట్టు/ బూడిదయింది/** నేడు మన చుట్టూ ఉన్న సమాజంలో బాలికలపై జరుగుతున్న అఘాయిత్యాలకు నిలువుటద్దం ఈ నాని .కొందరు మృగాలు ముక్కుపచ్చలారని బాల్యాన్ని చిదిమేస్తున్నారని, వాళ్ళు రేపటి కలలు కనకుండా ఈరోజే వాళ్ళ కలలను బూడిద చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇలా అయితే బాల్యం ప్రశ్నార్థకంగా మారుదంటున్నారు కవి.

**నాతో ఏదో /చెప్పడానికే /ఓ పండుటాకు /నా ముందు రాలింది** రాలిన ఆకుకు ప్రతీక జీవితంలో ఏదీ శాశ్వతం కాదని. జీవితం కూడా ఏదో ఒక రోజు మట్టిలో కలిసి పోవచ్చు అనే తాత్వికత్వం ఈ నానిలో చెప్పుకొచ్చారు. స్వార్థం నిండిన మనసులను వదిలి , మంచి సహకార బుద్ధితో నీయొక్క కర్తవ్యం కరెక్ట్ గా చేయాలని, అందులోనే నీ సంతోషాలు వెతుక్కోవాలని అన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఈ పుస్తకం లో మరెన్నో నానీలు మన ఆలోచనలకు పని చెబుతాయి.కవి సుంకరి కృష్ణ ప్రసాద్ గారు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు అవటం వలన ప్రకృతి, బడి పిల్లలు, బడి పరిసరాలు మీద ఎక్కువ నానీలు కనిపిస్తాయి. కొన్ని నానీలు అయితే తాత్వికత్వం చాలా స్పష్టంగా కనిపిస్తుంది. ఈ నానీల పుస్తకంలో ప్రతి నాని దానికదే ప్రత్యేకంగా నిలుస్తుంది అని చెప్పవచ్చు. కవి గారి మొదటి నానీల సంపుటితో పోల్చుకుంటే కవిత్వం లోను , ఆలోచనల లోను చాలా మార్పులు చోటు చేసుకున్నాయి .సాహిత్య లోకంలో తనకంటూ ఓ ప్రత్యేకతను ఏర్పాటు చేసుకున్న సుంకరి కృష్ణ ప్రసాద్ గారికి నా ప్రత్యేక అభినందనలు.

**ప్రతులకు : సుంకరి కృష్ణ ప్రసాద్ , 9492884122**

చింతా రాంబాబు ,
9948178092

# పుస్తకాల తోటలో (21)

డా:అమ్మిన @ 7729883223.




స్వచ్ఛమైన సాహితీ కృషిలో భాగంగా బాలసాహిత్యానికి ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ సాగుతున్న సిరిసిల్ల ముద్దుబిడ్డ, అర్హత గల కేంద్రసాహిత్య బాలసాహితీ పురస్కార స్వీకర్త, డా: పత్తిపాక మోహన్ రాసిన బాలల గేయ సంపుటి "ఆకుపచ్చని పాట" పిల్లలకు పసిప్రాయం నుంచి నేర్పిందే పట్టుకుని ఉండి కడదాక నడిపిస్తుందనే గట్టి నమ్మకం గల మోహన్ గారి కలం దృష్టి అంతా ఆదిక్కే చూస్తుంది, అందుకే భావి ప్రమాదమైన పర్యావరణ కాలుష్యం సమూలంగా అంతరించాలనే లక్ష్యంతో భావి పౌరుల్లో పర్యావరణ స్పృహ కలిగించాలనే తపనతో వారికి ఇష్టమైన గేయ ప్రక్రియలో తన భావాలను ఇందులో పంచుకున్నారు.

అలతి అలతి పదాలతో అందంగా అక్షరాలంకరణ చేసిన బుల్లి బుల్లి గేయాలు భలేగా ఉన్నాయి, గేయాల శీర్షికలన్నీ ఆసక్తికరంగా ఉండి చదివిన కొద్ది మళ్లీ మళ్లీ చదవాలనేటట్టు ఉన్నాయి. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే సఫాయి కార్మికులను గాంధీజీ వారసులుగా పోలుస్తూ "ఆరోగ్య దూతలు" అనే శీర్షికతో వాళ్ళు చేసే పనిలోని గొప్పతనం కళ్ళకు కడుతూ బాలల్లో వారి పట్ల గౌరవం కలిగే రీతిలో ఈ గేయంను అభివర్ణించారు. పరిసరాల పరిశుభ్రత కేవలం ప్రభుత్వం వారిది, అధికారులది, మాత్రమే కాదు. ప్రతి పౌరుడు చేయాల్సిన బాధ్యత అనే విలువైన హెచ్చరిక చేశారు,

ఊరు మనది వాడమనది/ కాపాడే జిమ్మ మనది/ పాలకులే కాదు సుమా/ ప్రజలు పూనుకోవాలి..../ అంటూ పౌరుల ముఖ్య కర్తవ్యం చక్కగా గుర్తు చేశారు రచయిత డాక్టర్ పత్తిపాక "దివ్యధనం" గేయంలో. పుడమి తల్లికి వలువులైన చెట్లను "స్వచ్ఛ సైనికుల"తో పోల్చడంలో రచయిత సృజనాత్మకత ఎంత ఘనమైనదో అర్థం అవుతుంది. అందమైన చెట్టును అవనికి స్వచ్ఛ సైనికునిలా ఎలా అభివర్ణించారో తెలియాలి అంటే ఆ గేయం చదవాల్సిందే!!

ఇక పర్యావరణానికి ఆధ్యాత్మికతకు గల అవినాభావ సంబంధం చూపిస్తూ ఆదిదేవుడైన గణపతిని స్వచ్ఛ గణపతిగా ఎంతో చక్కగా అభి వర్ణించారు గేయం రచయిత, ఆకులతో పూజించే ఆది దేవుని రూపం అంతా సహజ సిద్ధమైన పర్యావరణ రూపం ఆ విషయాన్ని అందమైన గేయంలో అభి వర్ణించిన వైనం బహుదా ప్రశంసనీయం. ఇంపైన ఇతివృత్తాలు ఎంచక్కని ఎత్తుగడలతో బహు చక్కని పల్లె పట్టు తెలుగు పదాల భాషతో రంగరించి అందించిన ఈగేయా లహారం, చూసినా చదివిన అదో అని ర్వచనీయమైన అనుభూతిమయం, ఆరడంలో అక్షర సత్యం నిండి ఉంది, "స్వచ్ఛ గణపతి" మొదలు "పరిసరాలు" వరకు సాగిన ఈ గేయాల నడక అద్భుతం.

బాల సాహిత్యంలో కొత్తగా గేయ ప్రక్రియ ప్రారంభించాలి అనుకునే వారంతా ఈ "ఆకుపచ్చ పాటల" పుస్తకాన్ని పట్టు"కొని" చదవాల్సిందే..!!

స్వచ్ఛ దండు, దివ్యధనం, అగ్నిగోళం, వంటి ఆసక్తికర గేయ శీర్షికలతో సిద్ధం చేసిన ఈ "గేయ పేటిక" లోని ప్రతి గేయం ఒక ప్రత్యేకతను చాటుకుంది,

ప్రతి గేయంలోని భావానికి అద్దం పట్టే తీరున అందమైన బొమ్మలు గీసిన చిత్రకారుడు "దుంద్రపల్లి బాబు" కుంచె కృషి సైతం అభినందనీయం,

**ఆకుపచ్చని పాట (గేయ సంపుటి),**
**రచన: డాక్టర్ పత్తిపాక మోహన్,**
**పేజీలు: 54, ధర: 50/-రూ, ప్రతులకు మానేరు రచయితల సంఘం,**
**సిరిసిల్ల, 98112 39219.**

# లోకం ఒక్కటే



లోకం ఒక్కటే
యోగికి ఒకలా
భోగికి ఒకలా
కనబడుతోంది అంతే...!
మనం చూసే చూపు బట్టి
మనం చేసే పని బట్టి
మనం నిర్వర్తించే క్రియా బట్టి
మనం ఆలోచన బట్టి
మనం నడిచే విధానం బట్టి
మన బతుకుబండి
సాగే పద్ధతి బట్టి
మారుతూ ఉంటుంది
లోకం ఒక్కటే
దేహం ఒక్కటే

డాక్టర్ పగిడిపల్లి సురేందరు
8074846063

# ఉద్యమ 'నేత' గోలి హనుమంతరావు




జాకార్డు మగ్గం మీద అద్భుతమైన డిజైన్లతో చీరలు నేయించటం ఎప్పుడో 1978 లోనే చీరాలలో ప్రారంభించి అప్పటి మద్రాసు లోని ఏజెన్సీల ద్వారా ఆఫ్రికా దేశాలకు ఎగుమతి చేసే వ్యాపార ప్రారంభకుల్లో ఒకరైన గోలి హనుమంతరావు చేనేత నాయకుడిగా పేరుగాంచిన వారు. ఇటాలియన్ పర్యాటకుడు మార్కోపోలో తన పర్యటనలో చీరాల చేనేత పరిశ్రమ వైభవాన్ని, చేతివృత్తి మార్కెట్ల అందాన్ని, నేత నేసేవాళ్ళ అపూర్వ నైపుణ్యాలను 13 వ శతాబ్దంలోనే రాశాడు. ఆ వున్నత సంప్రదాయానికి కొనసాగింపుగా జాకార్డు నేత, మరికొన్ని కొత్త డిజైన్లు వస్తూనే వున్నాయి. జాకార్డ్ యంత్రాల్లో ఆకృతి(డిజైన్) కోసం అట్టముక్కలను ఏర్పాటు చేసుకొని కాలుతో యంత్రాన్ని తొక్కుతుంటేనే అది నడుస్తుంది. డిజైన్ కావాలంటే అట్టముక్కలు లోపల అమర్చాల్సి వచ్చేది. చీరపై రెండు మూడు రకాల డిజైన్లు వేయాలంటే ఒక్కో ఆకృతికి ఒక్కో రకమైన అట్టముక్కలను యంత్రంలో అనుసంధానించాల్సి వచ్చేది. దీనివల్ల జాకార్డు చీరల తయారీ వ్యయ ప్రయాసలతో కూడుకున్నదిగా మారింది. అయినప్పటికి చేనేత లాభదాయకంగా ఉండాలంటే కొత్త డిజైన్లు, కొత్త పద్ధతులు అవసరమని ప్రారంభించిన చేనేతలో నష్టపోయి మంగళగిరి వచ్చిన గోలి హనుమంతరావు మొదటి నుంచి కమ్యూనిస్టు. నాలుగు రోజుల క్రితమే భారత కమ్యూనిస్ట్ పార్టీ శత జయంతి ఉత్సవాలు దేశవ్యాప్తంగా ఘనంగా ప్రారంభం అయిన నేపథ్యంలో జీవితాంతం ఆ సిద్ధాంతాలనే నమ్మి ఆచరించిన చేనేత ఎర్రజెండా గోలి హనుమంతరావు ఒక స్ఫూర్తి. ప్రతి చేనేత పోరాటంలోనూ ఆయన కృషి గుర్తుకు వస్తూనే ఉంటుంది. అణచివేతకు వ్యతిరేకంగా ఎదురు తిరగటం చిన్నప్పటి నుంచే గోలి హనుమంతరావుకు అలవాటైంది. కోరి కష్టాలు తెచ్చుకోవడం పోరాటాలతో పెట్టిన విద్యగా మారింది. విజయవాడ కమ్యూనిస్టు పార్టీ నిర్మాతల్లో ఒకరైన కాగితాల కృష్ణమూర్తి ప్రభావంతో చేతపట్టిన ఎర్రజెండా చివరి వరకు వదల్లేదు. గుంటూరు జిల్లా తెనాలి దగ్గరలోని కూచిపూడిలో కమ్యూనిస్టు పార్టీ గ్రామశాఖ ఏర్పాటు చేయడంలో చురుకైన పాత్ర పోషించి శక్తికి మించిన కృషి చేశాడు. కష్టాలను చూసి బెదిరిందే లేదు. సోదరుడు గోలి దామోదరరావు ఆయన పోరాటానికి, తెగువకు చేదోడుగా నిలిచాడు. మరో సోదరుడు గోలి వెంకటేశ్వర్లు వీరికి అండదండగా ఉండేవాడు. కుట్టు లేకుండా కాంగ్రె స్ జెండాని మగ్గం పై నేసి ఆనాటి కాంగ్రెస్ నాయకుడు కల్లూరి చంద్రమౌళి(1898-1992) కి బహూ కరించి గోలి వెంకటేశ్వర్లు ప్రశంసలు అందుకున్నాడు. అభ్యుదయ రచయిత, కమ్యూనిస్టు పార్టీ నాయకుడు బొల్లిమంత శివరామ కృష్ణ, కనపర్తి నాగయ్య, వంగర వెంకటే శ్వర్లు ఇచ్చిన స్ఫూర్తిని గోలి హను మంతరావు జీవితాంతం మరచి పోలేదు. కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శిగా పని చేసిన పి.సి.జోషి అంటే గోలి హనుమంతరావుకు వల్లమాలిన అభిమానం. భారతదేశ కార్మిక ఉద్యమాన్ని నిర్మించిన ఎస్.ఎ.డాంగే అన్నా కూడా అంతకు మించిన అభిమానం. అందుకే కొంతకాలం డాంగే ఆలోచనలు ప్రాతిపదికగా ఏర్పాటైన యూసిపిఐ లో కూడా పని చేశారు. 1952లో ప్రగడ కోటయ్య నాయకత్వంలో 75 రోజులపాటు జరిగిన మద్రాసు చేనేత సత్యాగ్రహం లోనూ, తర్వాత ఆంధ్ర ప్రాంతంలో జరిగిన చేనేత సత్యాగ్రహంలో 20 రోజుల పాటు యువకార్యకర్తగా గోలి హనుమంతరావు పాల్గొన్నారు. చివరిదశలో ఈ ఉజ్వల పోరాటాన్ని'మద్రాసు చేనేత సత్యాగ్రహం' అనే పేరుతోనూ, ప్రగడ కోటయ్య జీవితాన్ని "చేనేతోద్యమ సూరీడు ప్రగడ కోటయ్య"గా రెండు పుస్తకాలను అక్షరబద్ధం చేసి గోలి హనుమంతరావు యువ తరానికి అందించారు.

1974 లో చీరాలలో అఖిల భారత చేనేత సదస్సు విజయవంతానికి పుత్సల సత్యనారాయణ, మెట్ల వీరయ్యలతో కలసి పని చేశారు. 1985 కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన జౌళి విధానం అంటే చేనేత, జనపనార, పవర్ లూమ్, కాంపోజిట్, పత్తి, ఊలు, సిల్కు అన్నింటినీ ఒకే గాట కట్టిన కేంద్రప్రభుత్వ చర్యకు వ్యతిరేకంగా ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జరిపిన పోరాటంలో అగ్రభాగాన నిలిచారు. మంగళగిరి నుంచి వందలాదిమందిని సమీకరించి ఢిల్లీలో జరిగిన చేనేత ధర్నాకు తీసుకువెళ్ళారు. ఇందులో చిమ్మన నాగభూషణం, అందె నరసింహరావు, బిట్రా వెంకటసుబ్బారావు, బిట్రా లక్ష్మీరాజ్యం, దోనేపూడి శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

చేనేత రంగంలో మనుషులు కన్నా పెట్టుబడి వేగం పెరిగింది. పాలకులు చేనేతను విస్మరించడమంటే రాజ్యాంగంలోని ఆర్టికల్ 38 ప్రకారం సంక్షేమం, ఆర్టికల్ 39(ఎ) ప్రకారం ఉపాధికల్పన, ఆర్టికల్ 41 ప్రకారం పనిచేసే హక్కులను నిర్ద్వంద్వంగా తిరస్కరిస్తున్నట్లే లెక్క. మిల్లు యజమానుల లాభాల కోసం చేనేత కార్మికుల హక్కులను మగ్గం గుంటలలోనే పూడ్చి వేస్తున్నారు. కులం కార్డుతో తమ ఆర్థిక ప్రయోజనాలు నెరవేర్చుకుంటూ చేనేతకు ద్రోహం చేస్తున్న నాయకుల పట్ల అప్రమత్తంగా వుండాలి.

తెల్లని దుస్తులతో, చెరగని చిరునవ్వులతో వుండే ఆయన రూపం భౌతికంగా దూరమై 13 ఏళ్ళయినా ప్రతి చేనేత పోరాటంలోనూ గుర్తుకు వస్తూనే వుంటుంది. బక్కపలచని ఆయన నల్లని శరీరంలో నరాలు దారాలుగా పోగు పోగు వడికిన జీవన తంత్రులుగా కనిపించేవి. చీకిపోయిన వేళ్ళ చివర్ల నుంచి నూరో నెంబర్ మెరుపుదనాన్ని దేహంపై ఆరేసినట్లుగా కనిపించేవాడు. చేనేత నాయకులు ప్రగడ కోటయ్య, పుత్సల సత్యనారాయణ, మోదుమూడి శ్రీహరిరావు, కడుపు రాములు, మెట్ల వీరయ్య, చిలువేరి మాణిక్యాలరావు, అక్కల కోటయ్య, దామర్ల రమాకాంతారావు, గుర్రం మల్లయ్య, ఆకురాతి వీర రాఘవయ్య, బూదాటి ఆదెయ్య, గుద్దంటి కోటయ్య, ఆరికాటి పానకాలు, గోలి హనుమంతరావు లాంటి జీవితాలు, చేనేత మనుగడ కోసం వారు చేసిన పోరాటాలు గుర్తు చేసుకుని చేనేతను సంరక్షించుకుందాం.

**(డిసెంబర్ 30న 18వ వర్ధంతి సందర్భంగా)**

**-కాగితాల రాజశేఖర్ ,99483 17270**

# గమ్యం తెలియని ప్రయాణం



గమ్యం తెలియని ప్రయాణంతో
పరిభ్రమిస్తున్న కాలచక్రం
సంవత్సరాలలో...
మరో మజిలీనిఆహ్వానించమంటుంది
అందుకే, అందరం కలసి
కోరికల చిట్టాతో స్వాగతిద్దాం
అంతర్జాతీయ నూతన సంవత్సర ఆగమనాన్ని
అక్షరాస్యులను..
నిత్య పాఠకులుగా మార్చమని అభ్యర్థిద్దాం
అర్హత కలవారందరికీ
ఉపాధి అవకాశాలను చూపమని
ప్రాధేయ పడదాం
ఆకలికేకల ప్రమేయం లేని రోజులను
వెంటతెమ్మని వేడుకుందాం
కల్తీలేని ఆహారపదార్థాలనే
ప్రసాదించమని కోరుకుందాం
ఆయాదేశాలమధ్య యుద్ధాలను
నిలిపివేయించమని నివేదిద్దాం
నూతన సంవత్సర శుభాకాంక్షలు
సత్ఫలితాలనిచ్చేటట్లు
తథాస్తు అంటూ దీవించమని
పంచభూతాలను ప్రార్థిద్దాం
అందరికీ అక్షరాంజలితో
శుభాకాంక్షలు

ఎ.సి.నాథ్
9290434551

# రేపటి భాస్కరులు



వెన్నెల ఎంత చల్లగా ఉన్నా..
వెచ్చటి ఉషోదయానికే ఎదురు చూపులు
రేయెండకు రవి దీవెనలే ఊపిరి
చంటోడికి అయ్యవ్వలే ఆదిగురువులు
భానుడే భవిష్యత్తుకు భరోసా నిత్యం
నేటి బాలలే రేపటి ఉదయ భాస్కరులు !
బాల్యం ఎంత మధురమో కదా
అమ్మ ఒడిలో ఓలలాడి..
నాన్న భుజాన షికారు కొట్టి..
పక్కింటి అక్కలతో తిరునాళ్లకెళ్లి..
పిల్లల ప్రపంచంలో మునిగి..
ఇంద్రధనస్సు తెలియకపోయినా..
గుంపులో తన అమ్మ చీరను..
గుర్తించగలిగే పిల్లల తెలివి తేటలు !
డిజిటల్ వెలుగుల్లో నేటి బాలలు
ఒత్తిడి పెంచుతున్న అమ్మానాన్నలు
ఆలోచనల రెక్కలకు..
సంకెళ్లు వేస్తున్న వైనాలు
అక్కున చేర్చుకున్నోళ్లనే..
అనుమానించాల్సిన అకాలాలు
గుడ్ టచ్ బ్యాడ్ టచ్ ఎంటో..
నేర్పాల్సిన దుస్థితుల విపరీతాలు !
నడకరాని పసి వయస్సులో..
వడివడిగా అంతర్జాలంలో పరుగులు
పదాలు పలకడమే తెలియని శిశువు..
వీడియో చూస్తేనే ముద్ద దిగే అకాలాలు
పసి కూనలకు కోడింగ్ క్లాసులు
వయసుకు మించిన లక్ష్యాలు..
మోయలేక చతికిల పడుతూ..
నలిగిపోతున్న బాల్య నవ్వులు !
ఆవు చేలో మేస్తే..
దూడ గట్టున మేస్తుందా
తల్లితండ్రుల పొరపాట్లు చేస్తే..
పిల్లలు మాత్రం చేయరా
అయ్యవ్వ చేస్తే ఒప్పు..
సంటోడు చేస్తే తప్పవుతుందా
పిల్లాడికి అమ్మానాన్నలే ఆది గురువులు
వారు చెప్పిందే పిల్లాడికి నిజం..
చేసిందే, చూపిందే ఆదర్శం
తల్లితండ్రులు సన్మార్గంలో నడిస్తే..
చిన్నారులు అనుకరణ అడుగులేస్తారు !
అడుగు తడబడినపుడు..
ఊతకర్రలుగా ధైర్యానిచ్చి..
పెద్దలు వంగడం కష్టమే కావచ్చు
పిల్లల్ని సరి చేయడం మాత్రం తేలిక
ప్రపంచంలో ఏ మార్పు కోరుకుంటామో..
ఆ మార్పును మనలోనే చూసుకోలేమా
రేపటి మన జీన్సు నేడు ఆదర్శంగా..
పెంచుదాం, సదా ప్రేమను పంచుదాం !

మధుపాళీ
9949700037

## తెలుగు సాహితీవనం కథా మరియు కవితా పురస్కారం -2025

తెలుగు సాహితీవనం కథా మరియు కవితా పురస్కారం కొరకు కథలను, కవితలను ఆహ్వానిస్తున్నాము. నలుగురు కథల విజేతలకు ఒక్కొక్కరికి రూ. 2,116, నలుగురు కవితల విజేతలకు రూ.1116 చొప్పున నగదు బహుమతులతో పురస్కార ప్రదానం ఉంటుంది. హైదరాబాద్ లో జరిగే తెలుగు సాహితీవనం 8వ వార్షికోత్సవ సభలో విజేతలకు పురస్కారం అందచేస్తాము.

**నిబంధనలు:** వర్తమాన పరిస్థితులు, మానవ సంబంధాలు... ఇలా ఏ సాంఘిక ఇతివృత్తం అయినా పర్వాలేదు. కథ 1200 పదాల కంటే మించరాదు. కవిత 25 వాక్యాలకంటే మించరాదు. ఒకరు ఒక కథ, ఒక కవిత మాత్రమే విడి విడిగా పంపించాలి. విజేతలు తప్పనిసరిగా హైదరాబాద్ లో జరిగే వార్షికోత్సవ సభకు వచ్చి పురస్కారంను అందుకోవాలి. -కథ /కవిత యూనికోడ్ లో టైప్ చేసి టెక్స్ట్ రూపం లో మేమిచ్చిన గూగుల్ ఫామ్ ద్వారా పంపించాలి. https://tinyurl.com/sahitivanam-poti పంపటానికి చివరి తేదీ : 20.01.2025. సంప్రదించుటకు: 9502236670, 83096 86404 నిర్వహణ: శాంతికృష్ణ & టీమ్

# బిజినెస్




## హెచ్‌ఎంఏ ఆగ్రో ఇండస్ట్రీస్‌కు హెచ్డీఎఫ్సీ రూ.1,600 మిలియన్ల క్రెడిట్

హైదరాబాద్ః హెచ్ఎమ్ఎ ఆగ్రో ఇండస్ట్రీస్ లిమిటెడ్ తన బోర్డు సమావేశంలో హెచ్డిఎఫ్సి బ్యాంక్ లిమిటెడ్ ద్వారా కంపెనీకి అందించబడిన రూ. 1,600 మిలియన్ల క్రెడిట్ సౌకర్యాలను ఆమోదించింది. తాజాగా, కంపెనీ ఏఎల్ రాయిన్ ఎక్స్ పోర్ట్ తో ఒప్పందం చేసుకుంది.
దీని ద్వారా హలాల్ బోన్లెస్ బఫెలో మాంసం స్లాటరింగ్, చిల్లింగ్, ప్రాసెసింగ్, ఫ్రీజింగ్, మరియు ప్యాకింగ్ వంటి సేవలను అందించనుంది. ముందుగా, మలేషియాలోని సెలాంగర్ రాష్ట్రం ప్రభుత్వ సంస్థ పెర్బడనన్ కెమజువాన్ పెర్టానియన్ సెలాంగర్ తో ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం సెలాంగర్ రాష్ట్ర ముఖ్యమంత్రి సమక్షంలో నడిచింది.
దీని ద్వారా ప్రీమియం నాణ్యత కలిగిన బోన్లెస్ బఫెలో మాంసం సరఫరాకు కృషి చేయడం మరియు ఇతర పరిశోధన ప్రాజెక్టులను కలసి నిర్వహించడం లక్ష్యం. హెచ్ఎమ్ఎ ఆగ్రో ఇండస్ట్రీస్ 1472 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో ఆరు నగరాల్లో అత్యాధునిక తయారీ కేంద్రాలను కలిగి ఉంది. కంపెనీ 60 దేశాల్లో తన సేవలను విస్తరించింది. భారత్లో 63 ఏళ్ల అనుభవంతో, కంపెనీ ప్రపంచవ్యాప్తంగా అత్యున్నత ఫుడ్ చైన్గా ఎదిగింది.మొత్తంగా 25,000 మంది ఉద్యోగులతో పనిచేస్తున్న హెచ్ఎమ్ఎ తన ఉత్పత్తుల నాణ్యతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తోంది. ఏపిఇడిఏ వంటి ప్రభుత్వ సంస్థల గుర్తింపు పొందిన కంపెనీ, ఎఫ్ సిసిఏఐ, ఐఎస్ఓ, హెచ్ ఏసిసిపి వంటి గ్లోబల్ ప్రమాణాలకు అనుగుణంగా పనిచేస్తుంది. హెచ్ఎమ్ఎ ఆగ్రో ఇండస్ట్రీస్ లిమిటెడ్ దీర్ఘకాలంలో స్థిరమైన వ్యాపార వృద్ధిని సాధించడంలో కట్టుబడి ఉంది.

## ఓటీటీ ప్లాన్స్ అందించే బెస్ట్ రీఛార్జ్‌లు



టెలికాం కంపెనీలు తమ రీఛార్జ్ ప్లాన్లలో కాలింగ్, ఇంటర్నెట్ డేటాతోపాటు అనేక ఇతర ప్రయోజనాలను అందిస్తాయి. వీటిలో ఓటీటీ ప్లాట్ఫారమ్లకు ఉచిత సభ్యత్వం, ఉచిత కాలర్ ట్యూన్ మొదలైనవి కూడా ఉంటాయి. జియో, ఎయిర్టెల్ కూడా ఇటువంటి రీఛార్జ్ ప్లాన్లను అందిస్తున్నాయి. ఇందులో వినియోగదారులు కాలింగ్, డేటా, ఎస్ఎంఎస్, కాలర్ ట్యూన్ ఇంకా ముఖ్యంగా ఉచిత ఓటీటీ ప్లాట్ఫారమ్లకు యాక్సెస్ పొందుతున్నారు. మరి ఈ రెండు కంపెనీలు అందిస్తున్న ప్లాన్ల గురించి చూద్దాం..

**ఎయిర్టెల్ రూ. 449 ప్లాన్:**
ఎయిర్టెల్ 449 రూపాయల రీఛార్జ్ ప్లాన్ని అందిస్తోంది. ఈ ప్లాన్లో రోజుకు 3 జిబి డేటా ఇవ్వబడుతుంది. అంటే, ఈ ప్లాన్లో మొత్తం 84%+దీ% డేటా 28 రోజుల చెల్లుబాటుతో అందుబాటులో ఉంటుంది. ఎయిర్టెల్ ఈ ప్లాన్లో అపరిమిత 5G డేటాను అందిస్తోంది. ప్లాన్ ఇతర ప్రయోజనాలతో.. రోజుకు 100 SMS, అపరిమిత ఉచిత కాలింగ్ అందిస్తాయి.

**22 ఓటీటీలకి యాక్సెస్..**
ఎయిర్టెల్ ఈ ప్లాన్తో ఎయిర్టెల్ ఎక్స్ట్రీమ్ ప్లే ప్రీమియం సబ్స్క్రిప్షన్ను అందిస్తోంది. ఇందులో సోనీ లివ్, చౌపాల్, సన్ నెక్స్ట్ సహా 22 %ఋ% ప్లాట్ఫారమ్ల కంటెంట్ను చూడవచ్చు. ఈ సబ్స్క్రిప్షన్ 28 రోజుల పాటు చెల్లుబాటు అవుతుంది. ఇది కాకుండా, హలో ట్యూన్స్ కూడా ఈ ప్లాన్లో ఒక నెలపాటు ఉచితంగా లభిస్తుంది.

**జియో రూ.448 ప్లాన్:**
28 రోజుల చెల్లుబాటుతో ఈ ప్లాన్లో, ప్రతిరోజూ 2 జిబి హై స్పీడ్ డేటా లభిస్తుంది. ఈ విధంగా 28 రోజుల్లో మొత్తం 56 జిబి డేటా అందుబాటులో ఉంటుంది. అర్హత ఉన్న వినియోగదారులు అపరిమిత 5 జి డేటాకు కూడా యాక్సెస్ పొందుతారు. ఈ ప్లాన్లో రోజుకు 100 ఉచిత ఎస్ఎంఎస్ , అపరిమిత ఉచిత వాయిస్ కాలింగ్ కూడా ఉన్నాయి.

**12 ఓటిటి యాప్లకు యాక్సెస్..**
ఈ ప్లాన్తో, కంపెనీ జియో టీవీ యాప్ ద్వారా జియో సినిమా ప్రీమియం, సోనీ లివ్, జీ5, లియోన్స్గ్ , డిస్కవరీ ప్లస్ , సన్ నెక్స్ట్ కంచా లంకా, ప్లానెట్ మళయాలం , ఫాన్కోడ్ , హోయ్చోయ్ మొదలైన వాటికి ఉచిత సభ్యత్వాన్ని కూడా ఇస్తోంది. ఈ ప్లాన్లో వినియోగదారులు జియో క్లౌడ్కు ఉచిత యాక్సెస్ను కూడా పొందగలరు.

### నూతన సంవత్సర వేడుకలకు
## పూలదండలు, బొకేలు తీసుకురావద్దు
### నిండు మనస్సుతో అభిమానం చాలు
### పేద విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు తీసుకురండి -
### -రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి అచ్చెన్నాయుడు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పేద విద్యార్థులకు నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా తనను కలిసేందుకు, శుభాకాంక్షలు తెలిపేం దుకు వచ్చే అభిమానులు, ప్రజలు, నాయకులు, కార్యకర్తలు పూల బొకేలు, గజమాలలు, పూల దండలు, దుశ్శాలువలు తీసుకు రావద్దని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు. నిండు మనస్సుతో అభిమానంతో శుభాకాంక్షలు చాలు అని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. బొకేలు, పూల మాలలు, దుశ్శాలువలు తెచ్చే వారు అదే ఖర్చుతో “చదువుకునే పేద విద్యార్థులకు” ఉపయోగపడే విధంగా పుస్తకాలు, పెన్నులు అందించాలని మంత్రి అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు.ప్రతి ఏటా మంత్రి అచ్చెన్నాయుడుకు శుభాకాంక్షలు తెలిపేందుకు ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి, రాష్ట్రం నలుమూలల నుంచి వేలాదిగా అభిమానులు వస్తుంటారు.

### హెూమ్ బాక్స్ ఆఫీస్ ఫౌండర్
## చార్లెస్ డోలన్ కన్నుమూత




ప్రముఖ అమెరికన్ వ్యాపారవేత్త, హెూమ్ బాక్స్ ఆఫీస్ టెలివిజన్ ఛానెల్ ఫౌండర్ చార్లెస్ డోలన్ తుది శ్వాస విడిచారు. 98 సంవత్సరాల వయస్సులో సహజ కారణాలతో మరణించారు. ఈ విషయాన్ని కంపెనీ ఓ ప్రకటనలో అధికారికంగా తెలిపింది. కాగా డోలన్ హెచ్బిఓ ఛానెల్ ను 1972లో స్థాపించారు. ఆ తర్వాత 1973లో దేశంలోని అతిపెద్ద కేబుల్ బ్రాడ్కాస్టింగ్లో ఒకటైన కేబుల్విజన్ ని సృష్టించారు. అలాగే 1986లో న్యూయార్క్ నగరంలో న్యూస్ 12ను ప్రారంభించాడు. యూఎస్ లో ఇది మొదటి 24 గంటల లోకల్ కేబుల్ న్యూస్ ఛానెల్. కాగా చార్లెస్ డోలన్ భార్య కొన్ని నెలల క్రితమే మరణించారు. వీరికి మొత్తం ఏడుగురు సంతానం ఉన్నారు. వీరిలో ఒకరైన పాట్రిక్ డోలన్ ప్రస్తుతం హెచ్బిఓకంపెనీ బాధ్యతలు చూసుకుంటున్నారు.

## మారిషస్ నుండి గిఫ్ట్ సిటీకి మారిన ఆర్థ గ్లోబల్ ఆపర్చునిటీస్ ఫండ్



గిఫ్ట్ సిటీని గ్లోబల్ ఫైనాన్షియల్ హబ్గా స్థాపించాలనే ప్రధాని మోడీ దృష్టికి అనుగుణంగా ఉంటుంది.”

ముంబై : అర్థ గ్లోబల్ ఆపర్చునిటీస్ ఫండ్, మారిషస్ లో ప్రధాన కార్యాల యాన్ని కలిగి వున్న సెబీ-రిజిస్టర్డ్ ఫండ్, గిఫ్ట్ సిటీని ప్రపంచ స్థాయి అంత ర్జాతీయ ఆర్థిక సేవల కేంద్రంగా మార్చాలనే పిఎంమోదీ ఆశయానికి ప్రతి స్పందనగా, భారత దేశంలో డిస్ట్రెస్డ్ ఆస్తులు మరియు ప్రత్యేక పరిస్థితులలో పెట్టుబడులు పెట్టడానికి, మారిషస్ నుండి గిఫ్ట్ సిటీ, గాంధీనగర్కు మారిన మొదటి విదేశీ పోర్ట్ఫోలియో ఇన్వెస్టర్ అయ్యింది.“2023లో మారిషస్లో వేరియ బుల్ క్యాపిటల్ కంపెనీ నిర్మాణం కింద ప్రారంభించిన మా రేడియంట్ క్యాపిట ల్ గ్లోబల్ ఆపర్చునిటీస్ ఇన్కార్పొరేటెడ్ విసిసిసబ్ ఫండ్ 1, గిఫ్ట్ సిటీకి మారడంలో భాగంగా, డిస్ట్రెస్డ్ ఆస్తులలో ప్రత్యేకత కలిగిన మొదటి సెబి-రిజిస్టర్డ్ కేటగిరీ I విదేశీ పోర్ట్ఫోలియో పెట్టుబడిదారుగా మారిందిబీ అని , అర్థ భారత్ ఇన్వెస్ట్మెంట్ మేనేజర్స్ ఐఎఫ్ఎస్సి ఎల్ ఎల్ పి వ్యవస్థాపకుడు & మేనేజింగ్ పార్ట్నర్ సచిన్ సావ్రికర్, అన్నారు. “ఈ నిధుల శాశ్వత స్థాపన ఈ మార్పులో భాగంగా, రేడియంట్ క్యాపిటల్ గ్లోబల్ ఆపర్చునిటీస్ విసిసి సబ్ ఫండ్ 1, అర్థ గ్లోబల్ ఆపర్చునిటీస్ ఫండ్ పేరుతో కొత్తగా స్థాపించబడిన, ఐఎఫ్ఎస్సి-నమోదిత సంస్థలో విలీనం అవుతుంది. ఈ ప్రత్యేక పరిస్థితులు/ బాధతో కూడిన రుణ నిధి, పరివర్తనను ఖరారు చేయడానికి రుణదాతల నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ల కోసం వేచి ఉంది. 7 సంవత్సరాల ప్రణాళికాబద్ధమైన జీవితకాలంతో ఈ ఫండ్ భారతదేశంలోని అసెట్ రీకన్స్ట్రక్షన్ కంపెనీలు జారీ చేసే సెక్యూరిటీ రసీదులలో పెట్టుబడి పెడుతుంది. అర్థ భారత్, ఫండ్ తన ఫండ్ జీవితంలో పెట్టుబడి దారులకు రాబడిని అందజేస్తుందని నిర్ధారించడానికి కార్యాచరణ ఆస్తుల ద్వారా మద్దతునిచ్చే నాన్-పెర్ఫార్మింగ్ లోన్లను సూచించే ఎస్ఆర్ లను జాగ్రత్తగా ఎంపిక చేస్తుంది.“మా అర్థ గ్లోబల్ ఆపర్చునిటీస్ ఫండ్ పెట్టుబడి పెట్టిన మూల ధనంపై 5 రెట్ల కంటే ఎక్కువ రాబడిని యూనిట్హోల్డర్లకు అందించడానికి మంచి ట్రాక్లో ఉండటం ద్వారా, అసాధారణమైన ఫలితాలను సాధించగల మా సామర్థ్యాన్ని ప్రదర్శిస్తుంది” అని సావ్రికర్ తెలిపారు.

## పిఆర్ ఉద్యోగుల ర్యాంప్ వాక్



ఇండోర్ : విభిన్న సంస్కృతులు, సంప్రదాయాలు, భాషల కోసం జరుపుకునే దేశం భారతదేశం భిన్నత్వంలో ఏకత్వానికి నిదర్శనంగా నిలుస్తోంది. ఈ దేశంలోని ప్రతి రాష్ట్రం దాని ప్రత్యేక వారసత్వాన్ని కలిగి ఉంది, భారతదేశాన్ని శక్తివంతమైన ప్రదేశంగా మారుస్తుంది. అయినప్పటికీ, భిన్నత్వం ఉన్నప్పటికీ, దేశాన్ని ఒకటిగా బంధించే ఏకత్వం యొక్క సాధారణ థ్రెడ్ ఉంది. ఇండోర్లో ఉన్న ప్రఖ్యాత పిఆర్ కంపెనీ పిఆర్ 24%ఇ%7 యొక్క వార్షిక ఈవెంట్ ఉడాన్ 2025లో ఈ సెంటిమెంట్ స్పష్టంగా జీవం పోసింది.
ఈ కార్యక్రమంలో మేఘాలయ, మిజోరాం, అస్సాం, అరుణాచల్ ప్రదేశ్, ఛత్తీస్గఢ్, ఉత్తరాఖండ్, సిక్కిం, గోవా, హర్యానా మరియు హిమాచల్ ప్రదేశ్లతో సహా దేశం అంతటా పది రాష్ట్రాల నుండి సాంప్రదాయ దుస్తులను ప్రదర్శించే అద్భుతమైన ర్యాంప్ ప్రదర్శనను ప్రదర్శించారు. పిఆర్ 24x7 ఉద్యోగులు వేదికను అలంకరించారు, ఈ రాష్ట్రాల సాంస్కృతిక వైభ వాన్ని అలంకరిస్తారు, భారతీయ వారసత్వం యొక్క గొప్పతనాన్ని మరియు వైవిధ్యాన్ని జరుపుకునే ప్రదర్శనను అందించారు. ప్రేక్షకులు ముగ్ధులయ్యారు, భారతదేశ సాంస్కృతిక మొజాయిక్ యొక్క అద్భుతమైన చిత్రణకు ప్రశంసల వర్షం కురిపించారు.
గోవాకు ప్రాతినిధ్యం వహించిన పిఆర్ 24x7లో గ్రాఫిక్స్ మరియు డిజైనింగ్ సీనియర్ మేనేజర్ ఇక్బాల్ పటేల్ మాట్లాడుతూ “భారతదేశం యొక్క వైవిధ్యమే దాని అతిపెద్ద బలం. ఈ ప్రెజెంటేషన్ ద్వారా, మన మూలాలకు కనెక్ట్ అవ్వడం వల్ల ఇతరులకు వారి వారసత్వాన్ని ఆదరించడానికి మరియు సంరక్షించడానికి ఎలా ప్రేరేపిస్తుందో మేము ప్రదర్శించాలనుకుంటున్నాము. ఉడాన్ 2025 భారతదేశ సాంస్కృతిక వారసత్వాన్ని వేదికపైకి తీసుకొచ్చింది.
అదేవిధంగా, మేఘాలయకు ప్రాతినిధ్యం వహించిన కంటెంట్ రైటింగ్ సీనియర్ మేనేజర్ సురభి చౌరాసియా మాట్లాడుతూ “భారతదేశం ప్రపంచంలోనే అత్యంత అందమైన దేశం ఎందుకంటే దాని వేల సంస్కృతులు, ప్రతి ఒక్కటి యుగాలుగా దాని విలువను సుసంపన్నం చేస్తాయి. 24x7లో భాగంగా మనం వృత్తిపరంగానే కాకుండా సాంస్కృతికంగా కూడా ఎలా ఎదుగుతున్నామో, భారతదేశ విభిన్న హృదయాలను ఆలింగనం చేసుకుంటూ ఈ ప్రదర్శన ప్రతిబింబిస్తుంది. ఒక్కో రాష్ట్రంలోని సంప్రదాయ వస్త్రధారణ, ప్రత్యేక సాంస్కృతిక అంశాలు ప్రేక్షకులను ఉర్రూతలూగించాయి. మేఘాలయ యొక్క పూల ఆకృతులు మరియు వస్త్రాలు సొగసును వెదజల్లాయి, మిజోరాం యొక్క శక్తివంతమైన రంగులు మరియు సాంప్రదాయ సంగీతం ఉల్లాసాన్ని కలిగించాయి, అస్సాం యొక్క ప్రసిద్ధ పట్టు చీరలు మరియు బిహు నృత్యం దాని కళాత్మక దయను హైలైట్ చేసాయి, అరుణాచల్ ప్రదేశ్ యొక్క గిరిజన సంప్రదాయాలు దాని వారసత్వం యొక్క గర్వాన్ని ప్రదర్శించాయి, ఛత్తీస్గఢ్ యొక్క సంపన్నమైన గిరిజన నృత్యాలు ఉత్తరాక్ యొక్క సంపన్నమైన గిరిజన నృత్యాలు. సంస్కృతి దాని నిర్మలమైన అందాన్ని ప్రతిబింబిస్తుంది, సిక్కిం యొక్క టిబెటన్-నేపాలీ ప్రభావం ఒక ప్రత్యేకమైన రుచిని జోడించింది, గోవా యొక్క కొంకణి జీవనశైలి మరియు వస్త్రధారణ మనోజ్ఞతను ప్రసరింపజేస్తుంది, హర్యానా యొక్క బలమైన వారసత్వం స్థితిస్థాపకతకు చిహ్నంగా నిలిచింది మరియు హిమాచల్ ప్రదేశ్ యొక్క పహాడీ శైలి ర్యాంప్ వాక్కు మంత్రముగ్ధులను చేసింది. ఈ సంఘటన భారతీయ గుర్తింపు యొక్క ప్రధాన భాగాన్ని నొక్కి చెప్పింది.

## 2024లో స్టాక్ మార్కెట్లకు భారీ లాభాలు

2024లో తీవ్ర ఒడుదొడుకులు ఎదుర్కొన్న దేశీయ స్టాక్ మార్కెట్లు, చివరికి మదుపరులకు మంచి లాభా లనే తెచ్చిపెట్టాయి. వాస్తవానికి ఈ ఏడాది దేశీయ స్టాక్ మార్కెట్లు ఓ దశలో రికార్డ్ లాభాలను నమోదు చేసి, ఆ తరువాత భారీ నష్టాలను చవిచూశాయి. అయినప్పటికీ దేశీయ సంస్థాగత పెట్టుబడులు పెరగడం, దేశ ఆర్థిక వృద్ధి ఆశాజనకంగా ఉండడం వల్ల మార్కెట్లు మళ్లీ కోలుకున్నాయి.
మోతీలాల్ ఓస్వాల్ వెల్త్ మేనేజ్మెంట్ ప్రకారం, ‘ఈ ఏడాది మొదటి అర్ధభాగంలో కార్పొరేట్ ఆదాయాలు, దేశీయ సంస్థాగత పెట్టుబడులు పెరిగాయి. వీటికి తోడు స్థిరమైన ఆర్థిక వృద్ధి ఉండడం వల్ల, సెప్టెంబర్లో నిఫ్టీ 26,277.35 వద్ద జీవనకాల గరిష్ఠాలను తాకింది.
అయితే గత రెండు నెలల్లో, దేశీయ మార్కెట్లు తీవ్రంగా నష్టపోయాయి ముఖ్యంగా 2020 కొవిడ్-19 మహ మ్మారి తరువాత దేశీయ స్టాక్ మార్కెట్లు మూడో అతి పెద్ద క్షీణతను చవిచూశాయి. పశ్చిమాసియాలో రాజ కీయ ఉద్రిక్తతలు కొనసాగడం, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, అమెరికా అధ్యక్ష ఎన్నికలు, యూఎస్ ఫెడరల్ రిజర్వ్ కీలక నిర్ణయాలు, విదేశీ సంస్థాగత పెట్టుబ డులు తరలివెళ్లడం వంటివి దేశీయ మార్కెట్లను దెబ్బతీశాయి.

**మదుపరులకు లాభాలు:**
2024 డిసెంబర్ 27 నాటికి బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజీ సూచీ సెన్సెక్స్ 6,458.81 పాయింట్లు లేదా 8.94 శాతం మేర లాభపడింది. ఇక జాతీయ స్టాక్ ఎక్స్ఛేంజీ సూచీ నిఫ్టీ 2,082 పాయింట్లు లేదా 9.58 శాతం మేర లాభాలను ఆర్జించింది.

**బుల్స్ వెసర్స్ బేర్స్ :‘**
‘2024లో బుల్స్ - బేర్స్ మధ్య గట్టి టగ్ ఆఫ్ వార్ జరిగింది. గ్లోబల్ మైక్రోఎకానమిక్ డేటా అంత సానుకూలంగా లేదు. పైగా భౌగోళిక రాజ కీయ ఉద్రిక్తతలు పెరిగాయి. దీనితో ప్రపంచవ్యాప్తంగా తీవ్ర అనిశ్చిత పరిస్థితులు ఏర్పడ్డాయి. అయినప్పటికీ దేశీయ స్టాక్ మార్కెట్లు ఈ ఒత్తిళ్లు అన్నింటినీ తట్టుకుని నిలబడ్డాయి. మదుపరులకు మంచి రాబడిని అందించాయి.వాల్యుయేషన్స్ పెరగడం వల్ల ఈ ఏడాది భారతీయ మార్కెట్లు ప్రపంచంలోనే అత్యంత విలువైనవిగా మారాయి. ఫండమెంటల్ థియరీలను అధిగమించి, షేర్ల వాల్యూ విపరీతంగా పెరిగిపోయింది. దీనితో అనివార్యంగానే మార్కెట్లో కరెక్షన్ వచ్చింది. ఫలితంగా మార్కెట్లు దిద్దుబాటుకు గురయ్యాయి” అని మెహతా ఈక్విటీస్ లిమిటెడ్కు చెందిన ప్రశాంత్ తాప్సే అన్నారు.

**రికార్డ్ పీక్స్ :**
ఈ ఏడాది సెప్టెంబర్ 27న సెన్సెక్స్ 85,978.25 వద్ద ఆల్-టైమ్ రికార్డ్ హైకు చేరింది. అదే రోజు నిఫ్టీ 26,277.35 వద్ద జీవనకాల గరిష్ఠాలను తాకింది.“మొత్తంగా చూసుకుంటే, భారతీయ ఈక్విటీ మార్కెట్లు గత 9 ఏళ్లుగా (ఈ 2024 వరకు) వరుసగా మదుపరులకు లాభాలు అందిస్తూనే వస్తున్నాయి. ఈ ఏడాది చివరి త్రైమాసికంలో పలు సవాళ్లు ఎదురైనప్పటికీ, మార్కెట్లు మాత్రం బలంగానే నిలదొక్కుకోగలిగాయి. ముఖ్యంగా మిడ్ క్యాప్, స్మాల్ క్యాప్ స్టాక్లు ఇన్వెస్టర్లకు మంచి ప్రతిఫలాన్ని అందించాయి. అయితే యూఎస్ మార్కెట్లలో పోల్చి చూస్తే, బెంచ్మార్క్ సూచీలైన సెన్సెక్స్, నిఫ్టీలు బాగా వెనుబడి ఉన్నాయి. దేశం నుంచి విదేశీ సంస్థాగత పెట్టుబడులు భారీగా తరలివెళ్లడమే ఇందుకు కారణం” అని స్వస్తిక ఇన్వెస్ట్మార్ట్ లిమిటెడ్ రీసెర్చ్ హెచ్ సంతోష్ మీనా తెలిపారు.

**దెబ్బకు దిగివచ్చాయ్ :**
“సెప్టెంబర్లో జీవనకాల గరిష్ఠాలను చేరుకున్న సెన్సెక్స్, నిఫ్టీ అక్టోబర్ నెలలో భారీగా క్షీణించాయి. ముఖ్యంగా సెన్సెక్స్ గరిష్ఠ స్థాయి నుంచి 8.46 శాతం, నిఫ్టీ గరిష్ఠ స్థాయి నుంచి 9.37 శాతం వరకు దిగివచ్చాయి. ఆఖరి త్రైమాసికంలో కార్పొరేట్ ఆదాయాలు నిరాశాజనకంగా ఉండడం, ఆర్థిక వృద్ధి ఆశించిన దానికంటే బలహీనంగా ఉండడమే ఇందుకు కారణం. ఫలితంగా మదుపరులు తమ పెట్టుబడులను వెనక్కు తీసుకోవడమో, సైడ్లైన్లో ఉండడం జరిగింది” అని సంతోష్ మీనా తెలిపారు.
ఒక్క అక్టోబర్లోనే సెన్సెక్స్ 4,910.72 పాయింట్లు లేదా 5.82 శాతం మేర క్షీణించింది. నిఫ్టీ 1605.5 పాయింట్లు లేదా 6.22 శాతం మేర నష్టపోయింది. ఈ డిసెంబర్లో ఇప్పటి వరకు సెన్సెక్స్ 1,103.72 పాయింట్లు లేదా 1.38 శాతం పడిపోయింది.

**భారీగా తరలివెళ్లిన విదేశీ పెట్టుబడులు :**
అక్టోబర్లో రికార్డ్ స్థాయిలో కోట్ల విలువైన ఈక్విటీ షేర్లను విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు అమ్మేశారు. ముఖ్యంగా చైనాకు పెట్టుబడులు తరలివెళ్లడం,




కార్పొరేట్ ఆదాయాలు తగ్గడం, జీడీపీ వృద్ధి మందగించడం వల్ల రెండో త్రైమాసికం తీవ్ర నిరాశపరిచింది. ఇవన్నీ దేశీయ మార్కెట్లను దెబ్బతీశాయి. అయితే యూఎస్ ఫెడరల్ రిజర్వ్ కీలక వడ్డీ రేట్లను తగ్గించడం కాస్త ఊరట కలిగించింది.

**మార్కెట్లపై ప్రభావం చూపించిన అంశాలు ఇవే!**
“2023లో సెన్సెక్స్ 11,399.52 పాయింట్లు లేదా 18.73 శాతం మేర పెరిగింది. నిఫ్టీ 3,626.1 పాయింట్లు లేదా 20 శాతం మేర వృద్ధిచెందింది. అయితే భారత్లో జనరల్ ఎలక్షన్స్ జరగడం, ద్రవ్యోల్బణం, యెన్ క్యారీ ట్రేడ్ తగ్గించడం, యూఎస్ ఫెడ్ కీలక వడ్డీ రేట్లు తగ్గించడం, యూఎస్ ఎన్నికలు, ఆర్బీఐ నిర్ణయాలు మార్కెట్లపై ప్రభావం చూపించాయి” అని వల్లమ్ క్యాపిటల్ అడ్వైజర్స్ సీఈఓ అండ్ పోర్ట్ఫోలియో మేనేజర్ మనీశ్ భండారీ అన్నారు.

**2025లో ఎలా ఉండబోతుంది?**
కొత్త ఏడాదిలో స్టాక్ మార్కెట్లు ఎలా ఉంటాయనేది చూడాలి. అయితే అమెరికాలో ట్రంప్ అధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన తరువాత పెట్టుబడిదారుల సెంటిమెంట్ పెరిగే అవకాశం ఉంది. ఇక లార్జ్ క్యాప్ స్టాక్ల పనితీరు, విదేశీ పెట్టుబడుల ప్రవాహాలు అనేవి మార్కెట్పై ప్రభావం చూపించే అవకాశం ఉంది. వీటికి తోడు భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, యూఎస్ ఫెడ్ వడ్డీ రేట్లు, డొనాల్డ్ ట్రంప్ ఆర్థిక, విధానపరమైన నిర్ణయాలు, యూఎస్-చైనా ద్వైపాక్షిక సంబంధాలు కూడా స్టాక్ మార్కెట్లను ప్రభావితం చేసే అవకాశముంది.

## బంగారు, వెండి ధరలు



దేశంలో బంగారం, వెండి ధరలు దాదాపు స్థిరంగా ఉన్నాయి. శనివారం 10 గ్రాముల బంగారం ధర రూ.78,600 ఉండగా, ఆదివారం నాటికి రూ.100 పెరిగి రూ.78,700కు చేరుకుంది. శనివారం కిలో వెండి ధర రూ.89,600 ఉండగా, మంగళవారం నాటికి రూ.82 పెరిగి రూ.89,682కు చేరుకుంది.
హైదరాబాద్లో పది గ్రాముల బంగారం ధర రూ.78,700గా ఉంది. కిలో వెండి ధర రూ.89,682గా ఉంది.
విజయవాడలో పది గ్రాముల పసిడి ధర రూ.78,700గా ఉంది. కిలో వెండి ధర రూ.89,682గా ఉంది.
విశాఖపట్నంలో 10 గ్రాముల పుత్తడి ధర రూ.78,700గా ఉంది. కిలో వెండి ధర రూ.89,682గా ఉంది.
ప్రొద్దుటూరులో 10 గ్రాముల పసిడి ధర రూ.78,700గా ఉంది. కిలో వెండి ధర రూ.89,682గా ఉంది.

**స్పాట్ గోల్డ్ ధర? :**
అంతర్జాతీయ మార్కెట్లోనూ గోల్డ్, సిల్వర్ రేట్లు స్థిరంగా ఉన్నాయి. ఔన్స్ గోల్డ్ధర 2,622 డాలర్లు ఉండగా, ఆదివారం నాటికి 2,621 డాలర్లకు చేరింది. ప్రస్తుతం ఔన్స్ సిల్వర్ ధర 29.42 డాలర్లుగా ఉంది.

**పెట్రోల్, డీజిల్ ధరలు**
తెలుగు రాష్ట్రాలైన ఏపీ, తెలంగాణలో పెట్రోల్, డీజిల్ ధరలు స్థిరంగా ఉన్నాయి. హైదరాబాద్లో లీటర్ పెట్రోల్ ధర రూ.107.45గా ఉంది. డీజిల్ ధర రూ.95.63గా ఉంది. విశాఖపట్నంలో లీటర్ పెట్రోల్ ధర రూ.108.27గా ఉంది. డీజిల్ ధర రూ.96.16గా ఉంది. దిల్లీలో లీటర్ పెట్రోల్ ధర రూ.94.76గా ఉంటే, డీజిల్ ధర రూ.87.66గా ఉంది.

## నేడు పల్నాడుకు సిఎం చంద్రబాబు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిది : 31న పల్నాడు జిల్లా, నరసరావుపేట నియోజకవర్గం, యల్లమంద గ్రామంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఆయన పర్యటన వివరాలు ఇవి
ఉదయం 10.30 గంటలకు ఉండవల్లి నివాసం నుంచి పల్నాడు జిల్లాకు బయలుదేరుతారు.
10.50 గంటలకు నరసరావుపేట మండలం, యల్లమంద గ్రామానికి చేరుకుంటారు.
11.00 - 11.30 వరకు లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేస్తారు.
11.35-12.35 వరకు లబ్ధిదారులతో ముచ్చటిస్తారు.
మధ్యాహ్నం 12.40-01.00 వరకు పల్నాడు జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులతో సమావేశమవుతారు
01.45 గంటలకు కోటప్పకొండ త్రికోటేశ్వరస్వామిని దర్శించుకుంటారు.
02.55 గంటలకు ఉండవల్లి నివాసానికి చేరుకుంటారు.

## 2025లో భారత వృద్ధి 6.8 శాతం: డెలాయిట్




ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారత ఆర్థిక వ్యవస్థ 6.5-6.8 శాతం వృద్ధి చెందుతుందని డెలాయిట్ ఓ ప్రకటనలో తెలిపింది. అలాగే, అధిక వినియో గం ద్వారా వచ్చే 2025-26లోనూ 6.7-7.3 శాతం మధ్య పుంజుకోనుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ప్రథమార్ధంలో వృద్ధి అనుకున్న దానికంటే నెమ్మదించింది. ఎన్నికలు, అధిక వర్షపాతం, భౌగోళిక రాజకీయ పరిణామాల వల్ల డిమాండ్, ఎగుమతులపై ప్రభావం కనిపించింది. అయినప్పటికీ వినియో గం పెరగడం, సేవల వృద్ధి, అధిక విలువైన తయారీ ఎగుమతులు ఎక్కువగా ఉండటంతో ద్వితీయార్ధం నుంచి వృద్ధి రికవరీ కనిపిస్తోందని డెలాయిట్ ఇం డియా ఎకనామిస్ట్ రుమ్కీ మజుందార్ ఆదివారం ప్రకటనలో వివరించారు. ప్రభుత్వం సైతం మౌలిక అభివృద్ధి, డిజిటలైజేషన్, ఎఫ్డీఐల ఆకర్షణపై దృష్టి సారించడం వల్ల వృద్ధికి ఊతం లభిస్తోంది. ప్రధానంగా ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్స్, కెమికల్స్ వంటి కీలక తయారీ ఎగుమతులు పటిష్టంగా ఉన్నాయి. 2025లోనూ ఈ ధోరణి కొనసాగుతుందని డెలాయిట్ అంచనా వేసింది. దేశీ యంగా గ్రామీణ, పట్టణ డిమాండ్ కీలకంగా ఆర్థిక వృద్ధికి దోహదపడ నున్నాయని పేర్కొంది.

## రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణంలో పురోగతి

- సంగారెడ్డి నుంచి చౌటుప్పల్ వరకు తొలిదశ
- ఉత్తర భాగాన రోడ్డు నిర్మాణానికి జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ టెండర్లు
- ప్రతిపాదిత పొడవు 161.5 కి.మీ. ఇది నాలుగు-లేన్
- , యాక్సెస్-నియంత్రిత గ్రీన్ఫీల్డ్ ప్రాంతీయ ఎక్స్ప్రెస్వే గా నిర్మాణం
- ఇంజనీరింగ్, ప్రొక్యూర్మెంట్, కన్స్ట్రక్షన్ మోడ్లో చేపట్టాలని నిర్ణయం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి:తెలంగాణలో గేమ్ ఛేంజర్గా భావిస్తున్న రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణంలో కీలక ముందడుగు పడింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ విజ్ఞప్తులకు కేంద్రం పాజిటివ్గా రియాక్ట్ అయ్యింది. ఈమేరకు నాలుగు లైన్ల ఎక్స్ప్రెస్ మార్గానికి శ్రీకారం చుట్టింది కేంద్ర ప్రభుత్వం. నార్త్ పార్ట్కి టెండర్ల ప్రక్రియకు కేంద్రం టెండర్స్ పిలిచింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రీజినల్ రింగు రోడ్డు నిర్మాణానికి చకచకా అడుగులు పడుతున్నాయి. ఈ ప్రాజెక్టు నిర్మాణంలో కీలక పురోగతి లభించింది. ఈ రీజినల్ రింగు రోడ్డు ప్రాజెక్టును ఉత్తర, దక్షిణ భాగాలుగా నిర్మించాలని నిర్ణయించగా.. ప్రస్తుతం ఉత్తర భాగానికి కేంద్ర ప్రభుత్వం టెండర్స్ కాల్ ఫర్ చేసింది. నాలుగు లైన్ల ఎక్స్ప్రెస్ మార్గానికి కేంద్రం టెండర్స్ పిలిచింది. రీజినల్ రింగు రోడ్డు నార్త్ పార్టులో భాగంగా.. సంగారెడ్డిలోని గిమ్మాపూర్ నుంచి యాదాద్రి వరకు నాలుగు లైన్ల ఎక్స్ప్రెస్ మార్గం నిర్మాణానికి టెండర్స్ పిలిచింది. మొత్తం 4 భాగాలుగా రోడ్డు నిర్మాణానికి కేంద్ర రోడ్డు రవాణా శాఖ టెండర్లను పిలిచింది. 5వేల 555 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించతలపెట్టిన పనులకు కేంద్రం టెండర్లను పిలిచింది. వీలైనంత త్వరగా ఈ ప్రాజెక్టును పూర్తి చేయాలని భావిస్తున్న కేంద్రం.. రెండు సంవత్సరాల్లో రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని నిబంధన కూడా పెట్టింది. డిసెంబర్ 27 నుంచే టెండర్ల ప్రక్రియ అందుబాటులోకి వచ్చింది. టెండర్ల దాఖలుకు చివరి తేదీ ఫిబ్రవరి 14. ఇక అదేరోజు టెండర్లు తెరవనున్నట్లు జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ ఒక ప్రకటనలో తెలిపింది. 2017 లో రీజినల్ రింగ్ రోడ్డు ప్రతిపాదించింది అప్పటి ప్రభుత్వం. అయితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే ఈ ప్రక్రియను వేగవంతం చేశారు. ఇందులో భాగంగా అనేకసార్లు కేంద్ర రోడ్డు రవాణ, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి వినతులు



సమర్పించారు. దీంతో కేంద్ర ట్రిపుల్ ఆర్ నిర్మాణాన్ని వేగవంతం చేసింది. ముందుగా సంగారెడ్డి జిల్లా గిర్మ్పూర్ గ్రామం నుంచి రెడ్డిపల్లి గ్రామం వరకు 34.518 కిలోమీటర్లు.. రెడ్డిపల్లి గ్రామం నుండి ఇస్లాంపూర్ గ్రామం వరకు 26 కిలోమీటర్లు.. ఇస్లాంపూర్ నుంచి ప్రజ్ఞాపూర్ వరకు 23 కిలోమీటర్లు.. ప్రజ్ఞాపూర్ నుంచి యాదాద్రి జిల్లా రాయగిరి వరకు 43 కిలోమీటర్లు.. మొత్తం 161.5 కిలోమీటర్ల పొడవు రోడ్డు నిర్మాణానికి కేంద్రం టెండర్లు పిలిచింది. ఇప్పటికే ఈ మార్గంలో తెలంగాణ ప్రభుత్వం భూసేకరణ పనులు కూడా చేపట్టినట్లు తెలుస్తోంది. ఇప్పుడు టెండర్లకు కేంద్రం పిలుపివ్వటంతో.. ఈ ప్రాజెక్టు నిర్మాణంలో కీలక ముందడుగు పడ్డట్టయింది.

# 200 జైళ్లు నిర్మిస్తున్న జిన్ పింగ్

బీజింగ్ : చైనా లో సర్కారు సరికొత్తగా 200 ప్రత్యేకమైన జైళ్లను నిర్మిస్తోంది. అధ్యక్షుడు జిన్పింగ్ చేపట్టిన అవినీతి వ్యతిరేక కార్యక్రమంలో వినియోగించేందుకు వీలుగా వీటిని నిర్మిస్తోంది. ఈ విషయాన్ని ఆంగ్ల మీడియా సీఎన్ఎన్ కథనంలో పేర్కొంది. వీటిని లియుజూ కేంద్రాలుగా వ్యవహరిస్తున్నారు. వీటిల్లో అనుమానితులను కుటుంబంతో కలవకుండా.. న్యాయ సాయం అందించకుండా దాదాపు 6 నెలల వరకు బంధించి ఉంచేలా ఏర్పాట్లు చేస్తున్నారు.
2012లో జిన్పింగ్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పార్టీపై పట్టు బిగిస్తున్నారు. వరుసగా అధికారం చేపట్టడం ఇది మూడోసారి. ఆయన మొదటి నుంచి అవినీతిపై పోరాటం పేరిట తన అసమ్మతి వర్గాన్ని జైల్లోవేస్తారన్న విమర్శలను ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే గతంలో ఉన్న షుయాంగి వ్యవస్థకు చెడ్డపేరు రావడంతో తాజాగా లియుజూ కేంద్రాలతో భర్తీ చేయనున్నారు. 24 గంటలూ గస్తీ, నిఘా కెమెరాలు వంటి ఏర్పాట్లు చేస్తున్నారు.
వీటిల్లో కేవలం కమ్యూనిస్టు పార్టీ అధికారులేకాదు.. అధికారులు, సివిల్ సర్వెంట్లు, హైప్రొఫైల్ వ్యక్తులు, వ్యాపారవేత్తలు వంటి వారిని లక్ష్యంగా చేసుకోనున్నట్లు తెలుస్తోంది. 2017-2024 మధ్యలో 210 లియుజూ సెంటర్లను నిర్మించడమో.. విస్తరించడమో చేశారు. ఇక్కడ బంధించిన వారిని కనీసం సరిగ్గా నిద్రకూడాపోనీయరు. వారు దాదాపు 18గంటల సేపు కూర్చొనే ఉండాలని ఈ కేంద్రాల్లో పనిచేసిన మాజీ అధికారి ఒకరు తెలిపారు.
ఈ కేంద్రాలను నిర్మించడానికి ప్రత్యేకమైన నిబంధనలున్నాయి. 2023 నుంచి 2027వరకు నిర్మాణం చేపట్టేవాటిల్లో ఖైదీలు తమకు తాము ఎటువంటి హానీ చేసుకోవడానికి వీల్లేకుండా చూడనున్నారు. ఇందుకోసం ప్యాడెడ్ వాల్, యాంటీ స్లీప్ సర్ఫేస్ వంటివి నిర్మించున్నారు.



# దక్షిణ కొరియాలో ఘోర ప్రమాదం

- ల్యాండింగ్ గేర్ వైఫల్యంతో కుప్పకూలిన విమానం
- ముయాన్ లో ఘటన 179 మంది మృతి
- ప్రాణాలతో బయటపడ్డవారు ఇద్దరే



ముయాన్ : దక్షిణ కొరియాలోని ముయాన్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఘోర ప్రమాదానికి కారణం ల్యాండింగ్ గేర్ వైఫల్యమే అని ప్రాథమికంగా తెలుస్తోంది. థాయ్ రాజధాని బ్యాంకాక్ నుంచి బయల్దేరిన ది జేజు ఎయిర్ ఫ్లైట్కు చెందిన 7%జ%2216 నంబర్ బోయింగ్ 737-800 శ్రేణి విమానం ల్యాండ్ అవుతూ అదుపుతప్పింది. రక్షణ గోడను ఢీకొని మంటల్లో చిక్కుకొని పేలిపోయింది. విమానం ల్యాండ్ కావడానికి ప్రయత్నించిన సమయంలో ల్యాండింగ్ గేర్ సమస్యతోనే ఈ ప్రమాదం జరిగినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. ఇద్దరు సిబ్బంది తప్ప మిగిలిన వారంతా మరణించినట్లు తెలుస్తోంది.
ఈ విమానం అప్పటికే ల్యాండింగ్కు యత్నించి విఫలమైందని అధికారులు పేర్కొన్నారు. ఇది నేలపైకి దిగిన తర్వాత రన్వే చివరికి వస్తున్న సమయంలో కూడా వేగాన్ని నియంత్రించుకోవడంలో విఫలమైనట్లు చెప్పారు. ఇది ఎయిర్పోర్టు గోడను ఢీకొనడంతో విమానంలో ఇంధనం ఒక్కసారిగా మండిపోయి మంటలు వ్యాపించినట్లు తెలిపారు.
విమానం నేలపైకి దిగే సమయంలో ల్యాండింగ్ గేర్, టైర్లు పనిచేయడంలేదని కొందరు ప్రత్యక్ష సాక్షులు చెప్పినట్లు అధికారులు చెబుతున్నారు. ఏదైనా పక్షిని ఢీకొనడం వల్లే అవి పనిచేయకపోయి ఉండొచ్చన్న అనుమానాలున్నాయి. దీనిని బలపర్చేలా విమానం ల్యాండింగ్ యత్నించే సమయంలో ఓ ఇంజిన్ నుంచి ఒక్కసారిగా నిప్పులు బయటకు వచ్చిన దృశ్యాలను స్థానిక టెలివిజన్ ఛానల్ ప్రసారం చేసింది. దక్షిణ కొరియా ఫైర్ చీఫ్ లీ జియోంగ్ హ్యెయూన్ మాట్లాడుతూ.. విమానం ఇంజిన్ను పక్షి ఢీకొనడం, వాతవరణ పరిస్థితుల కారణంగా ల్యాండింగ్ గేర్లో సమస్య కారణమై ఉండొచ్చని పేర్కొన్నారు. ప్రమాదం జరిగిన వీడియో దృశ్యాల్లో కూడా విమానం రన్వేపై అదుపుతప్పి దూసుకెళుతూ గోడను ఢీకొనే సమయానికి ల్యాండింగ్ గేర్ వెనక్కే ఉన్నట్లు భావిస్తున్నారు. జరిగిన ప్రమాదానికి థాయ్ల్యాండ్కు చెందిన జేజు ఎయిర్ సంస్థ క్షమాపణలు తెలిపింది. ప్రమాద నివారణకు తాము శక్తివంచన లేకుండా ప్రయత్నించినట్లు వెల్లడించింది. బాధిత కుటుంబాలకు సాయం చేస్తామని పేర్కొంది. దక్షిణ కొరియాలో 1997లో జరిగిన విమాన ప్రమాదంలో 228 మంది మృతి చెందారు. ఆ తర్వాత ఇదే అతిపెద్ద ప్రమాదం.
**మృతుల సంఖ్య 179..** ఈ ప్రమాదం చోటు చేసుకొన్న సమయంలో మొత్తం 175మంది ప్రయాణికులు, ఆరుగురు సిబ్బంది విమానంలో ఉన్నారు. ఇద్దరు సిబ్బందిని ప్రాణాలతో కాపాడారు. 179 మంది మృతి చెందినట్లు యాంహాప్ న్యూస్ ఏజెన్సీ వెల్లడించింది. ఈ ఘటనలో విమానం మొత్తం పూర్తిగా కాలిపోయిందని అధికారులు ధ్రువీకరించారు.
ఈ విమాన ప్రమాదంపై తాత్కాలిక అధ్యక్షుడు చోయ్ సాంగ్ మోక్ స్పందించారు. తక్షణమే అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు ఇంటీరియర్, ల్యాండ్ మినిస్టర్లకు, పోలీసులు, అగ్నిమాపక శాఖకు మార్గదర్శకాలు జారీ చేశారు. ముయాన్ అంతర్జాతీయ విమానాశ్రయంలో అన్ని విమానాల రాకపోకలను రద్దు చేశారు









# చైనా మరో నూతన ఆవిష్కరణ


- గంటకు 450 కిలోమీటర్ల వేగంతో ప్రయాణ అత్యాధునిక రైలు

బీజింగ్ : చైనా వరుసగా ఆవిష్కరణలను ప్రపంచానికి చూపిస్తోంది. తాజాగా గంటకు అత్యధికంగా 450 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించగల బుల్లెట్ రైలును ప్రపంచానికి పరిచయం చేసింది. దీనిని సీఆర్450గా వ్యవహరిస్తోంది. ఆదివారం బీజింగ్లో పరీక్షించారు. గంటకు 400 కిలోమీటర్ల వేగాన్ని అందుకొంది. ఈ రైల్ డిజైన్ చాలా నాజుగ్గా, బుల్లెట్ షేప్ ముక్కుతో ఉంటుందని చైనా రైల్వే వెల్లడించింది. ఇది అత్యధికంగా గంటకు 450 కిమీ వేగాన్ని అందుకోగలదని తెలిపింది. ఇది వినియోగంలోకి వచ్చే నాటికి ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన వాణిజ్య రైలుగా నిలుస్తుందని చెప్పింది. ఈ ట్రైన్ బీజింగ్ నుంచి షాంఘైకి కేవలం 2.5 గంటల్లోనే ప్రయాణించగలదు. గతంలో ఈ ప్రయాణానికి నాలుగు గంటల సమయం పట్టేది.ప్రస్తుతం చైనాలోని హైస్పీడ్ రైలు వ్యవస్థ అతిపెద్దది. మొత్తం 45,000 కిలోమీటర్ల మేరకు విస్తరించింది. ఈ ఏడాది సెప్టెంబర్లోనే చైనా ప్రభుత్వరంగ రైల్వే సంస్థ సీఆర్450 ప్రొటోటైప్ను డిసెంబర్లో పరీక్షిస్తామని పేర్కొంది.
చైనా 14వ పంచవర్ష ప్రణాళికలో భాగంగా ఈ ప్రాజెక్టును చేపట్టారు. దీని కింద హైస్పీడ్ రైళ్లు, వంతెనలు, ట్రాక్లు, సొరంగాలు నిర్మించనున్నారు. ఈ రైలు బాడీ బరువు కేవలం 10 టన్నులు మాత్రమే. ప్రస్తుతం సీఆర్400 మోడల్ కంటే ఇది 12 శాతం తక్కువ. విద్యుత్తును కూడా 20 శాతం తక్కువగానే వినియోగించుకుంటుందని అధికారులు చెబుతున్నారు. ఇక గత మోడల్ కంటే అదనంగా 50 కిలోమీటర్లు అధిక వేగంతో ప్రయాణించగలదు. ఇంజిన్ పరీక్షల్లో ఇది అత్యధికంగా గంటకు 453 కిమీ వేగాన్ని అందుకుంది.చైనా రెండ్రోజుల క్రితమే ఆరో తరానికి చెందినదిగా చెబుతున్న జె-36 యుద్ధ విమానాన్ని ఆవిష్కరించింది. సిచువాన్ ప్రావిన్స్లోని చెంగ్డూలో దీనిని అభివృద్ధి చేసినట్లు భావిస్తున్నారు. దీనికి మూడు ఇంజిన్లు అమర్చినట్లు భావిస్తున్నారు. ఇది అమెరికాకు చెందిన ఎఫ్-35, ఎఫ్-22 రాప్టర్లను సవాలు చేయగలదని చెబుతున్నారు.

# హెచ్1బీ వీసాలకు నేనెప్పుడూ అనుకూలమే

- తేల్చి చెప్పిన డొనాల్డ్ ట్రంప్
- ఈ అంశంపై పబ్లికన్ పార్టీలో తీవ్ర చర్చ
- పార్టీ నేతలు, ట్రంప్ మద్దతుదారుల్లో భిన్న వాదనలు






వాషింగ్టన్: హెచ్1 బీ వీసాల విస్తరణపై డొనాల్డ్ ట్రంప్ పార్టీలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్న సంగతి తెలిసిందే. ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ భారతీయ- అమెరికన్ వివేక్ రామస్వామి ఈ చట్టబద్ధమైన వలసలకు మద్దతు ఇచ్చారు. దీనిపై అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. నైపుణ్యం కలిగిన కార్మికులు, ఉద్యోగులు అమెరికాకు రావడానికి ఉపయోగపడే ప్రత్యేక వీసా ప్రోగ్రాంకు తాను మద్దతిస్తున్నానని తెలిపారు. తాను ఎల్లప్పుడూ హెచ్1 బీలకు అనుకూలంగా ఉంటానని అన్నారు. అందుకే తమ దేశంలో ఆ వీసాలు ఉన్నాయని అన్నారు.
అమెరికా ప్రభుత్వ వ్యవస్థలో సమూల మార్పులే లక్ష్యంగా ఏర్పాటు చేసిన డిపార్ట్మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియెన్సీకి సంయుక్త సారథులుగా నియమితులైన మస్క్, వివేక్రామస్వామి ఈ విషయంపై మాట్లాడారు. యూఎస్ తక్కువ స్థాయిలో నైపుణ్యం గల గ్రాడ్యుయేట్లను తయారు చేస్తున్నందున ఇతర దేశాల నుంచి అమెరికాకు వచ్చే నైపుణ్యం గలవారిని దేశంలోకి అనుమతించడానికి హెచ్1బీ వీసా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. టాలెంట్ ఎక్కడున్నా దానిని అందిపుచ్చుకోవాలని అన్నారు. ప్రపంచ దేశాల్లో అమెరికా ఎప్పటికీ మొదటి స్థానంలో ఉండాలంటే ఈ ప్రోగ్రాంకు మద్దతివ్వాలని కోరారు. మస్క్ కూడా హెచ్1బీ వీసా పైనే అమెరికాకు వలస వచ్చారు.
కాగా ఈ విషయంపై పలువురు భిన్నమైన వాదనలు వినిపించారు. రిపబ్లికన్ పార్టీకి చెందిన నిక్కీ హేలీ మాట్లాడుతూ తాను సౌత్ కరోలినా గవర్నర్గా పనిచేసిన సమయంలో నిరుద్యోగిత రేటు 11 శాతం నుంచి 4 శాతానికి పడిపోయిందని అన్నారు. విదేశీ ఉద్యోగులను కాకుండా పెట్టుబడులను మాత్రమే ఆహ్వానించాం కాబట్టే అది సాధ్యమైందని.. కొత్త ఉద్యోగాల కోసం ప్రజలకు శిక్షణ ఇవ్వడం వల్ల వారు ఇప్పుడు విమానాలు, ఆటోమొబైల్స్ తయారీలో రాణిస్తున్నారని పేర్కొన్నారు. అంతేకానీ అమెరికన్లను తక్కువ అంచనా వేయొద్దని తన అభిప్రాయాన్ని వినిపించారు.
ప్రత్యేక నిపుణులైన విదేశీయులను మరింత తేలిగ్గా నియమించు కొనేందుకు అమెరికా కంపెనీలకు అవకాశం కల్పిస్తూ బైడెన్ కార్యవర్గం పలు నిబంధనల్లో మార్పులు చేసింది. దీంతోపాటు సులువుగా ఎఫ్-1 విద్యార్థి వీసాలను హెచ్-1బీ వీసా లుగా మార్చుకొనే అవకాశం కల్పించింది. ఇది లక్షల మంది భారతీయ వృత్తి నిపుణులకు ప్రయోజనం కల్పించనుంది. ఈ వీసా నాన్ ఇమిగ్రెంట్ కేటగిరీలోకి వస్తుంది. టెక్నాలజీ కంపెనీలు విదేశీ వృత్తి నిపుణులను దీని సాయంతో నియమించుకొంటుంటాయి. ముఖ్యంగా భారత్, చైనా దేశాలు ఈ వీసా నుంచి చాలా లబ్ధి పొందాయి.



# దక్షిణ కొరియాలో రాజకీయ సంక్షోభం పీక్స్

- 15 రోజుల్లో రెండో అధ్యక్షుడి అభిశంసన!

దక్షిణ కొరియా రాజకీయ సంక్షోభం మరింత ముదిరింది. ఆపద్ధర్మ అధ్యక్షుడిగా కొనసాగుతున్న హాన్ డక్ సూపై ప్రవేశపెట్టిన అభిశంసన తీర్మానానికి జాతీయ అసెంబ్లీ శుక్రవారం ఆమోదం తెలిపింది. ఈ సమావేశాలను అధికార పీపుల్ పవర్ పార్టీ(పిపిపి) బాయ్ కాట్ చేయడంతో తీర్మానానికి 192-0 ఓట్లతో సభ ఆమోదం లభించింది. ప్రతిపక్ష డెమోక్రటిక్ పార్టీ అభిశంసనకు మద్దతు పలకగా అధికార పీపుల్స్ పవర్ పార్టీ సభ్యులు స్పీకర్ పోడియం ముందు నిరసనకు దిగారు. చివరకు సభను బాయ్ కాట్ చేశారు.అభిశంసన తీర్మానానికి ఆమోదం లభించడంతో అధ్య క్ష అధికారాలు, బాధ్యతలకు హాన్ తాత్కాలికంగా దూరమయ్యారు. ప్రస్తుతం బంతి ఆ దేశ రాజ్యాంగ న్యాయస్థానంలో ఉంది. పదవీచ్యుతుడైన యూన్ను తిరిగి పదవిలో పునఃప్రతిష్ఠించాలా లేదా డిస్మిస్ చేయాలా అనేది రాజ్యాంగ న్యాయస్థానమే తేలుస్తుంది. తన అభిశంసన తీర్మానం ఆమోదం పొందడంపై హాన్ విచారం వ్యక్తం చేశారు. అయితే, సభ నిర్ణయాన్ని తాను గౌరవిస్తున్నట్ట ప్రకటించారు.
అధికార పీపీపీ పార్టీకి చెందిన అధ్యక్షుడు యూన్ సుక్ యోల్ దేశంలో మార్షియల్ లా (మిలిటరీ పాలన) విధించడంతో దేశంలో రాజకీయం రసకందాయంలో పడిన విషయం తెలిసింది. మార్షియల్ లా విధించడాన్ని వ్యతిరేకించిన ప్రతిపక్ష డెమోక్రటిక్ పార్టీ జాతీయ అసెంబ్లీలో ఆయనకు వ్యతిరేకంగా అభిశంసన తీర్మానాన్ని ప్రవేశపెట్టింది. దీనికి సభ ఆమోదం లభించడంతో డిసెంబర్ 14న యూన్ అభిశంసనకు గురయ్యారు. ఆయన స్థానంలో ప్రధాన మంత్రి హాన్ తాత్కాలిక అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించారు. మరోవైపు, యూన్ అభిశంసన తీర్మానం ప్రస్తుతం రాజ్యాంగ న్యాయస్థానం పరిశీలనలో ఉంది. న్యాయస్థానం ఆమోదం పొందేందుకు ఆరుగురు న్యాయమూర్తుల మద్దతు కావాలి. రాజ్యాంగ కోర్టులో మొత్తం సభ్యుల సంఖ్య 9 కాగా ప్రస్తుతం ఆరుగురే ఉన్నారు. మరో ముగ్గురిని నామినేట్ చేసేందుకు ప్రతిపక్ష పార్టీ ప్రయత్నిస్తోంది. ఈ నేపథ్యంలో కొత్త న్యాయమూర్తుల నియామకం రాజకీయంగా కాకరేపుతోంది.జాతీయ అసెంబ్లీ ప్రతిపాదించిన ముగ్గురు న్యాయమూర్తుల నియామకాన్ని పూర్తి చేయాలంటూ అపద్ధర్మ అధ్యక్షుడు హాన్ను ప్రతిపక్షం పట్టుబడుతోంది. యూన్ మద్దతుదారులు మాత్రం దీన్ని వ్యతిరేకిస్తున్నారు. ఆపద్ధర్మ అధ్యక్షుడిగా ఉన్నందున హాన్కు ఈ అధికారం లేదని వాదిస్తున్నారు. న్యాయమూర్తులను నియమించేందుకు తాను సిద్ధంగా లేనని హాన్ కూడా స్పష్టం చేశారు. సభ్యులందరి ఏకాభిప్రాయంతోనే న్యాయమూర్తుల నియామకం చేపట్టాలని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రతిపక్ష పార్టీ హాన్పై కూడా అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టి ఆమోదింప చేసుకుందిదక్షిణ కొరియా నిబంధనల ప్రకారం, అధ్యక్షుడి అభిశంసనకు జాతీయ అసెంబ్లీ సభ్యుల్లో మూడింట రెండు వంతుల మంది ఆమోదం తెలపాలి. ఇక సభలో సభ్యుల సంఖ్య 300. అయితే, ఆపద్ధర్మ అధ్యక్షుడి అభిశంసనకు సంబంధించి స్పష్టమైన నిబంధనలేమీ లేవు. ఈ క్రమంలో తీర్మానానికి సాధారణ మెజారిటీ లభించినా ఆపద్ధర్మ అధ్యక్షుడి అభిశంసనకు గురవుతారని స్పీకర్ ప్రకటించారు. చివరకు 190 మంధి సభ్యుల మద్దతు పలకడంతో ఈ తీర్మానానికి జాతీయ అసెంబ్లీ ఆమోదం లభించినట్టైంది. ప్రస్తుతం రాజ్యాంగ ధర్మాసనం ఈ రెండు అభిశంసనలపై తీర్పు వెలువరించాల్సి ఉంది. దీంతో, తదుపరి ఏం జరుగుతుందనేది ఆసక్తికరంగా మారింది. ప్రస్తుతం దక్షిణ కొరియా అధ్యక్ష పదవి ఖాళీగా ఉంది. ఆ స్థానంలో ఆర్థిక మంత్రి చోయి సాంగ్ మోక్ రెండో తాత్కాలిక అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టే అవకాశం ఉంది.

# మరో రెండు విమానాలకు తప్పిన పెను ప్రమాదాలు..!

## ఒకటి నార్వేలో కాగా.. మరొకటి కెనడాలో

హాలీఫాక్స్ : దక్షిణ కొరియాలోని ముయాన్ ఎయిర్ ఎయిర్పోర్టులో చోటుచేసుకున్న ఘోర విమాన ప్రమాదంలో 179 మంది ప్రాణాలు కోల్పోగా.. కొన్ని గంటల తేడాతో మరో రెండు విమానాలు వేర్వేరు దేశాల్లో అలాంటి ప్రమాదాలనే తప్పించుకున్నాయి. ఎయిర్ కెనడాకు చెందిన విమానానికి శనివారం రాత్రి పెను ప్రమాదం తప్పింది. హాలిఫాక్స్ ఎయిర్పోర్టులో ఎయిర్ కెనడాకు చెందిన %ూజ%2259 విమానం అత్యవసరంగా ల్యాండ్ అయింది.ఆ సమయంలో దాని ల్యాండింగ్ గేర్ విఫలం కావడంతో రన్వేపై ఓ పక్కకు జారిపోయి మంటలు వచ్చాయి. ఈ విమానం కెనడాలోని సెయింట్ జోన్స్ నుంచి హాలిఫాక్స్కు ప్రయాణిస్తోంది. ఇది డాష్ 8-400 రకం విమానంగా గుర్తించారు. ఈ ప్రమాదంలో దాని రెక్కలు పూర్తిగా రన్వేకు రాసుకుపోయాయి. ఆ సమయంలో మంటలు వచ్చినట్లు ప్రయాణికులు తీసిన వీడియో దృశ్యాల్లో కనిపిస్తున్నాయి. దీంతో ఎయిర్పోర్టును తాత్కాలికంగా మూసివేశారు. దక్షిణ కొరియాలో విమాన ప్రమాదం జరిగిన కొన్ని గంటల్లోనే ఇది చోటు చేసుకొంది.
**నార్వేలో కేఎల్ఎం రాయల్ డచ్ ఎయిర్లైన్స్..**
రాయల్ డచ్కు చెందిన విమానం ఒకటి నార్వేలోని టోర్ప్ ఎయిర్పోర్టులో రన్వేపై అదుపు తప్పింది. బోయింగ్ 737-800శ్రేణికి చెందిన విమానం ఇది. ఓస్లో ఎయిర్ పోర్టులో టేకాఫ్ తీసుకొన్న వెంటనే.. హైడ్రాలిక్ ఫెయిల్యూర్ చోటుచేసుకొంది. దీంతో 110 కిలోమీటర్ల దూరంలోని టోర్ప్ ఎయిర్ పోర్టుకు దీనిని మళ్లించారు. ఇది సురక్షితంగా నేలపైకి దిగినా.. రన్వే పై మాత్రం అదుపుతప్పింది. ఈ విషయాన్ని ఏవియేషన్ 24 సంస్థ పేర్కొంది. కాకపోతే ఇది సురక్షితంగా సమీపంలోని గడ్డి మైదానంలోకి వెళ్లి ఆగిపోయింది. ఈ ఘటన జరిగిన సమయంలో విమానంలో మొత్తం 182 మంది ఉన్నారు. ప్రయాణికులను అత్యవసరంగా విమానం నుంచి దించేశారు. విమానాశ్రయాన్ని తాత్కాలికంగా మూసేసి సహాయక చర్యలు చేపట్టారు. బోయింగ్ 737-800 శ్రేణి విమానమే దక్షిణ కొరియాలో ప్రమాదానికి గురైంది.




### తెలుగు సినిమాను మరో స్థాయికి

# తీసుకువెళ్లిన అక్కినేని

- 'మన్కీ బాత్' 117వ ఎసిపోడ్లో ప్రధాని నరేంద్ర మోడీ
- భారతీయ సంప్రదాయాలు, విలువలను చక్కగా చూపిన ఘనత ఆయనదే
- తన సినిమాలతో సున్నితమైన అంశాలను స్పృశించిన రాజ్ కపూర్
- వచ్చే ఏడాది వరల్డ్ ఆడియో విజువల్ ఎంటర్టైన్మెంట్ సమ్మిట్ నిర్వహణ




డిల్లీ: ప్రతి నెలా చివరి ఆదివారం నిర్వహించే 'మన్కీ బాత్' కార్యక్రమం 117వ ఎసిపోడ్లో ప్రధాని నరేంద్ర మోదీ పలు విషయాలు పంచుకున్నారు. అక్కినేని నాగేశ్వరరావు తెలుగు సినిమాకు చేసిన కృషిని కొనియాడారు. తెలుగు సినిమాను ఆయన మరోస్థాయికి తీసుకువెళ్లారని ప్రశంసించారు. నాగేశ్వరరావు సినిమాల్లో భారతీయ సంప్రదాయాలు, విలువలను చాలా చక్కగా చూపించేవారని గుర్తు చేసుకున్నారు. బాలీవుడ్ దర్శకుడు తపన్ సిన్హా సినిమాలు సమాజానికి కొత్త బాటలు వేశాయని పేర్కొన్నారు. రాజ్ కపూర్ తన సినిమాల ద్వారా భారతదేశంలోని సున్నితమైన అంశాలను ప్రపంచానికి పరిచయం చేశారన్నారు. భారతీయ చలనచిత్ర రంగం వైపు ప్రపంచ దేశాలు చూస్తున్నాయని ప్రధాని అన్నారు. తొలిసారిగా వరల్డ్ ఆడియో విజువల్ ఎంటర్టైన్మెంట్ సమ్మిట్ను వచ్చే ఏడాది మన దేశంలో నిర్వహించబోతున్నామని ప్రధాని చెప్పారు. ఈ సమ్మిట్లో మీడియా, వినోద పరిశ్రమకు చెందిన ప్రపంచ దేశాల దిగ్గజాలు పాల్గొంటారని తెలిపారు.రాజ్యాంగ విలువల గురించి మాట్లాడుతూ.. రాజ్యాంగం భారతీయులందరికీ ఓ మార్గనిర్దేశకం అని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. రాజ్యాంగం ఆమోదం పొంది 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఓ ప్రత్యేక వెబ్సైట్ను రూపొందించినట్లు పేర్కొన్నారు. ఈ పవిత్ర గ్రంథంపై ప్రజలు తమ అభిప్రాయాలను వీడియోలుగా రూపొందించి.. ఈ వెబ్సైట్లో పంచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ 75 ఏళ్ల సంబరాల్లో ప్రజలను భాగం చేయాలనే ఉద్దేశంతో దీనిని రూపొందించామన్నారు. అంతే కాకుండా ఈ వెబ్సైట్లో అనేక భారతీయ భాషల్లో రాజ్యాంగాన్ని అందుబాటులోకి తీసుకువచ్చామని.. అన్ని భాషల వారు రాజ్యాంగ పీఠికను.. అనేక విషయాలను చదివి.. అర్థం కాని వాటిపై ప్రశ్నలు సైతం అడగవచ్చని ప్రధాని తెలిపారు. జనవరి 13 నుంచి ప్రయాగ్రాజ్లో జరగనున్న మహాకుంభ మేళాను ఐక్యతా మేళాగా అభివర్ణించారు. దీనికి సంబంధించిన టూర్ ప్యాకేజీలు, వసతి వంటి సమాచారం తెలుసుకోవడానికి భక్తులకు ఏఐ చాట్బాట్ 11 భారతీయ భాషల్లో అందుబాటులో ఉంటుందన్నారు. అందులోని డిజిటల్ నావిగేషన్ సహాయంతో భక్తులు కుంభమేళాలోని వివిధ ఘాట్లు, దేవాలయాలు, సాధువుల శిబిరాలను చేరుకోగలుగు తారని పేర్కొన్నారు. కుంభమేళాలో తప్పిపోయిన వారిని కనుగొనడానికి ఏఐ అధారిత కెమెరాలను, డిజిటల్ లాస్ట్ అండ్ ఫౌండ్ సెంటర్లను ఏర్పాటు చేశామని అన్నారు. కార్యక్రమం లో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా రోబోటిక్ ఫైర్ టెండర్లు సైతం వినియోగిస్తున్నట్లు తెలిపారు.

# ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల తేదీలు ఖరారు?

## ముక్కోణపు పోరులో తథ్యం - ఇప్పటికే ఇండియా కూటమికి ఆప్ బై బై



ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల కోసం కేంద్ర ఎన్నికల సంఘం కసరత్తు దాదాపు పూర్తి చేసింది. ఉన్నతాధికారులతో ఇప్పటికే సమావేశాలు నిర్వహించిన ఈసీ అధికారులు, జనవరి మొదటి వారంలో షెడ్యూల్ విడుదల చేసేం దుకు సమాయత్తమవు తున్నా రు. 2025 ఫిబ్రవరి 15తో ప్రస్తుత అసెంబ్లీ (ఢిల్లీ 7వ అసెంబ్లీ) గడువు ముగుస్తోంది. ఈలోగా ఎన్నికలు ప్రక్రియను పూర్తిచేయాల్సిన బాధ్యత కేంద్ర ఎన్నికల సంఘంపై ఉంది. గత అసెంబ్లీ ఎన్నికల(2020) సమయంలో జనవరి 14న నోటిఫికేషన్ జారీ అవ్వగా, ఫిబ్రవరి 8న పోలింగ్ జరిగింది. ఫిబ్రవరి 11న ఓట్ల లెక్కింపు జరిగింది. ఈసారి కూడా కాస్త అటూఇటుగా తేదీలు ఖరారయ్యే అవకాశం కనిపిస్తోంది. ఎన్నికల నిర్వహణలో విద్యాశాఖ అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొంటారు. కాబట్టి ఈ ఏడాది జరగబోయే సెంట్రల్ బోర్డ్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ పరీక్షల తేదీలతో ఎన్నికల తేదీలకు ఇబ్బంది కలుగకుండా కేంద్ర ఎన్నికల సంఘం కసరత్తు చేస్తోంది.ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో గత రెండు పర్యాయాలు పోటీ ప్రధానంగా ఆమ్ ఆద్మీ పార్టీ భారతీయ జనతా పార్టీ మధ్యనే పోటీ నెలకొనగా.. ఈసారి కాంగ్రెస్ తన పూర్వవైభవం చాటుకోవాలని చూస్తోంది. ఆప్ కంటే ముందు సుదీర్ఘకాలం పాటు దేశ రాజధానిలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ, ఆ తర్వాత డిపాజిట్లు సైతం దక్కించుకోలేని స్థితికి చేరుకుంది. ఆ పార్టీ ఓటు బ్యాంకు దాదాపుగా ఆప్ హస్తగతం చేసుకుంది. దాంతో కాంగ్రెస్ ఓటు బ్యాంకు 10 శాతానికి పడిపోయింది. కొద్ది నెలల క్రితం జరిగిన లోక్సభ ఎన్నికల్లో ఉమ్మడి శత్రువు బీజేపీని ఓడించేందుకు కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీలు కలసికట్టుగా పోటీ చేసినా ఫలితం లేకపోయింది. ఢిల్లీ ఓటర్లు అసెంబ్లీ ఎన్నికలకు, లోక్సభ ఎన్నికలకు వేర్వేరు తీర్పులు ఇస్తున్నారు. జాతీయస్థాయిలో బీజేపీ నేతృత్వంలోని సుస్థిర ప్రభుత్వానికి మొగ్గుచూపుతూ వచ్చారు. అందుకే ఈ రెండు పార్టీలు కలిసినా సరే.. 7 సీట్లలో ఒక్కటి కూడా కైవసం చేసుకోలేకపోయింది. కానీ అసెంబ్లీ ఎన్నికల విషయానికి వచ్చేసరికి మాత్రం ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ప్రకటించి అమలు చేస్తున్న ఉచితాలు, ప్రజాకర్షక పథకాలు వరుసగా ఆయన్ను గెలిపిస్తూ వచ్చాయి. రాజధానిలో ప్రభుత్వ విద్య, వైద్య వ్యవస్థలను మెరుగుపరిచి మార్కులు సాధించడం కూడా కేజ్రీవాల్కు కలిసొచ్చిన అంశాలయ్యాయి.దళిత, మైనారిటీ వర్గాల్లో కోల్పోయిన పట్టును మళ్లీ సాధిస్తూ తమ ఓటుబ్యాంకును మెరుగుపరుచుకుంటున్న కాంగ్రెస్ పార్టీ, ఈ సారి ఎలాగైనా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి తీరాలన్న పట్టుదలతో ఉంది. ఇప్పటికే పొరుగునే ఉన్న హర్యానాలో గెలుపు వాకిట తడబడి ఓడిన కాంగ్రెస్ పార్టీ, ఢిల్లీ విషయంలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా ఆప్ ప్రభుత్వంపై విమర్శనాస్త్రాలు సంధిస్తోంది. 2020 అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ సాధించిన 53.57 శాతం ఓట్లు సాధించి 70 అసెంబ్లీ స్థానాల్లో 62 గెలుపొందగా, 38.51 శాతం ఓట్లు సాధించిన బీజేపీ 8 సీట్లలో విజయం సాధించింది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ కేవలం 4.26 శాతానికే పరిమితమైంది.పదేళ్ల పాలనపై సహజంగా ఏర్పడే వ్యతిరేకతకు తోడు ఢిల్లీ మద్యం పాలసీ కుంభకోణం, శీష్ మహల్గా పేరొందిన విలాస నివాస భవనం సహా 2020 ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపర్చిన హామీలను అమలు చేయలేకపోవడం వంటివి కేజ్రీవాల్కు ప్రతికూలాంశాలుగా మారాయి. ఈ ప్రతికూలతలు కేజ్రీవాల్ గతంలో సాధించిన 53 శాతం ఓట్లలో కోత విధిస్తాయని రాజకీయ పండితులు అభిప్రాయపడుతున్నారు. అయితే అవి ఎటువైపు మళ్లుతాయి అన్నదే ఇక్కడ అసలు ప్రశ్న. ఒకవేళ నేరుగా బీజేపీకి బదిలీ అయితే ఆ పార్టీ విశేషంగా లాభపడుతుంది. అలాకాకుండా కాంగ్రెస్ వైపు మళ్లినా సరే.. పరోక్షంగా బీజేపీకే వరంగా మారుతుంది. కాంగ్రెస్ పెంచుకునే ఓట్లశాతం ఆ పార్టీని గెలిపించకపోయినా.. దశాబ్దకాలం తర్వాత ఖాతా తెరిచేందుకు ఉపయోగపడుతుంది. అదే సమయంలో ఆమ్ ఆద్మీ పార్టీని బలహీనపరిచి, బీజేపీకి పరోక్ష ప్రయోజనం చేకూర్చే అవకాశం ఉంది.మరోవైపు అవినీతి వ్యతిరేక ఉద్యమంలో పురుడుపోసుకున్న ఆమ్ ఆద్మీ పార్టీ ఇతర రాజకీయ పార్టీలకు భిన్నమేమీ కాదని, అనేక రకాల అవినీతి, అక్రమాలకు తెరలేపిందని కమలదళం ప్రజాకోర్టులో బురదజల్లింది. ఇది తనపై సాగుతున్న కక్షసాధింపు రాజకీయమని, ప్రజాకోర్టులోనే తీర్పు అడుగుతానని సీఎం పదవిని వదులుకుని ఎన్నికల ప్రచారం చేపట్టిన కేజ్రీవాల్, కేసులు, అరెస్టు, జైలుపాలవడాన్ని సానుభూతి పవనాలుగా మలచుకునే ప్రయత్నం చేస్తున్నారు. గత ఎన్నికల్లో సాధించిన ఓట్లశాతాన్ని సమీప ప్రత్యర్థి బీజేపీతో పోల్చుకుంటే 15 శాతం తేడా ఉంది. ఇందులో ప్రతికూలతల కారణంగా కొంత మేర ఓట్లు తగ్గినా.. ఈ భారీ వ్యత్యాసాన్ని పూడ్చలేవని, సీట్లు కొన్ని తగ్గినా విజయం తమదేనన్న ధీమాలో ఆమ్ ఆద్మీ పార్టీ ఉంది

# నిరుపేదలకు సహకారం

**తెలంగాణ బ్యూరో ప్రతినిధి:** చలికాలంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేద వృద్ధులకు సహకారం అందిస్తున్నారు వాకింగ్ గ్రూప్ పెద్దలు. శాతవాహన నగర్ వాకింగ్ గ్రూప్ పెద్దలు అనునిత్య సామాజిక సేవా ప్రదాత, బివిఆర్ చారిటబుల్ ట్రస్ట్ (ఫౌండర్ అండ్ చైర్మన్) బొమ్మారెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఈ చలికాలంలో హైదరాబాద్ నగరంలో ఫుట్ పాత్ మీద విశ్రాంతి భవనాలలో, ఇతర షెల్టర్లలో ఇంతటి చలిలో కనీసం కప్పుకోవడానికి దుప్పట్లు కూడా లేకుండా నిద్రిస్తున్నటువంటి నిరుపేదలకు ఎంతో దాతృత్వ గుణంతో వెంకటరెడ్డి వారి మిత్ర బృందం అర్ధరాత్రి వేళలో నగరమంతా తిరిగి ఆ నిరుపేదలకు దుప్పట్లు కప్పి చలికి అలమటిస్తున్న వారి పట్ల చూపిన ప్రేమాభిమానాలకు నగరంలోని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ యొక్క కార్యక్రమానికి అతిథులుగా బాలానగర్ ఏసీపీ హనుమంతరావు, రిటైర్డ్ ఎస్పీ సురేందర్ రెడ్డి, వాకింగ్ గ్రూప్ సభ్యులు రాధాకృష్ణ,వాకింగ్ గ్రూప్ ప్రెసిడెంట్ రామ్మోహన్ రావు, జగన్మోహన్ రావు, హనుమంతరావు, బి.వి.ఆర్ యూత్ ప్రెసిడెంట్ శ్యామ్, ఇతర వాకింగ్ గ్రూప్ సభ్యులు బీవీఆర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## ముగిసిన సబ్ కమిటీ మీటింగ్

### - రైతు భరోసా పై కేబినెట్ సబ్ కమిటీలో చర్చ

**తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:** రైతు భరోసాపై కేబినెట్ సబ్ కమిటీ భేటీ ముగిసింది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో ఈరోజు జరిగిన సమావేశంలో రైతు భరోసా విధి విధా నాలపై గంటన్నరపాటు సమావేశం కొనసాగింది. ఎన్ని ఎకరాలకు రైతు భరోసా అమలు చేయాలనే విషయంపై కేబినెట్ సబ్ కమిటీ పూర్తిగా నిర్ణయించ లేదు. అయితే సంక్రాంతి నుంచి రైతు భరోసా అమలు చేయనున్నట్లు సమాచారం. ప్రధానంగా టాక్స్ పేయర్స్, ప్రభుత్వ ఉద్యోగులను రైతు భరోసా అనర్హులుగా ప్రకటిం చాలని సూచనప్రాయ నిర్ణయం తీసుకున్నారు. అయితే మరోసారి రైతు భరోసాపై సమావేశం కావా లని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. కాగా, రాష్ట్ర వ్యాప్తంగా రైతు వేదికల ద్వారా అభి ప్రాయ సేకరణ జరిగింది, సాగు చేసే భూమికి మాత్ర మే రైతు భరోసా ఇవ్వాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉందని తెలుస్తోంది. సచివాలయంలో జరిగిన సబ్ కమిటీ సమావేశానికి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,మంత్రి శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వర రావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో సహా,వ్యవసాయ అధికారులు సమావేశానికి హాజరయ్యారు.

## స్థానిక సంస్థల ఎన్నికలు..

### - బీఆర్ఎస్ కొత్త పాచికలు

**తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:** కారు పార్టీలో సీన్ రివర్స్ అయ్యిందా? ఎన్నికలంటే ఒకప్పుడు సిద్ధమేనని చెప్పే బీఆర్ఎస్.. ప్రస్తుతం ఆమడ దూరంగా ఎందుకుంటోంది? స్థానిక సంస్థల ఎన్నికలను వాయిదా వేసేలా ప్లాన్ చేసిందా? రకరకాల పాచికలు ఎందుకు వేస్తోంది? కవితను తెరపైకి తీసుకురావడం వెనుక అసలు ఉద్దేశం అదేనా? అవుననే అంటున్నారు అధికార పార్టీ నేతలు. తెలంగాణలో స్థానిక ఎన్నికల సందడి షురూ అయ్యింది. పార్టీలు ఇప్పుడు లోకల్ మూడ్‌లోకి వెళ్తున్నాయి. ఈ విషయంలో అధికార పార్టీ ఓ అడుగు ముందుకేసింది. అనుకున్న సమయానికి ఎన్నికలు జరిపాలని ఆలోచన చేస్తోంది. ఏ మాత్రం ఆలస్యమైనా స్థానిక సంస్థలకు కేంద్రం నుంచి రావాల్సిన నిధులు ఆగిపోతాయని భావిస్తోంది. దీనివల్ల నిధుల సమస్య ఏర్పడుతుందని అంచనా వేస్తోంది. ఇందుకు సంబంధించి చకచకా అడుగు లేస్తోంది అధికార పార్టీ.
సర్పంచులు, ఎంపీటీసీ, జెడ్పీటీసీల పదవీకాలం ముగియడంతో స్థానిక సంస్థలు ఇన్‌ఛార్జీల పాలనలోకి వెళ్లాయి. అందుకే వేగంగా ఎన్నికలు జరిపించాలనే పట్టుదలతో ఉంది రేవంత్ సర్కార్. ఇప్పటికిప్పుడు లోకల్ బాడీ ఎన్నికలు జరిగితే పార్టీ పరిస్థితి మరింత దారుణంగా ఉంటుందని ఆలోచన చేస్తోందట బీఆర్ఎస్. గత అసెంబ్లీ ఎన్నికల్లో గ్రామీణ ప్రాంతాల్లో పార్టీకి వ్యతిరేకత ఉందని అంచనా వేసింది కారు పార్టీ. ఈ క్రమంలో రేవంత్ సర్కార్ రైతు రుణమాఫీ చేసింది. ఈ వ్యవహారం బీఆర్ఎస్‌కు దెబ్బపడడం ఖాయమన్నది ఆ పార్టీలో కొందరి నేతల మాట. రేపో మాపో రైతు భరోసా సైతం ఇస్తామని ప్రకటనతో బీఆర్ఎస్ టెన్షన్ పడుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు కారుని మరింత డ్యామేజ్ చేస్తాయని అంటున్నారు. ఈ నేపథ్యంలో లోకల్ బాడీ ఎన్నికలను ఎలాగైనా ఆపాలన్నది కేసీఆర్ ప్లాన్. ఈ క్రమంలో కవితను తెరపైకి తెచ్చారు. కవిత ఆధ్వర్యంలో యాక్టివేట్ అయ్యింది తెలంగాణ జాగృతి సంస్థ. జిల్లాలకు చెందిన సంఘాలపై కవిత భేటీ అయ్యారు. ఎట్టి పరిస్థితుల్లోనూ స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించరాదన్నది జాగృతి ప్రధాన డిమాండ్. ఈ నేపథ్యంలో బీసీ వాయిస్‌ని తెరపైకి తెచ్చారు.బీసీ కులగణన, 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు కవిత. రిజర్వేషన్లు లేకుండా స్థానిక సంస్థలు నిర్వహిస్తే బీసీలకు అన్యాయం జరుగుతోందని మెలిక పెట్టారు. అంతేకాదు హైదరాబాద్‌లో భారీ ఎత్తున బీసీ సభ నిర్వహించేందుకు ప్లాన్ చేశారు. హైదరాబాద్ వేదికగా జరగనున్న సభలో బీసీ గళం వినిపించాలన్నది బీఆర్ఎస్ పార్టీ ఆలోచన. అసలు ఈ ఉద్యమాన్ని బీసీ నేతలకు కాకుండా కవిత ఎత్తుకోవడం ఏంటని ప్రశ్నలు ప్రత్యర్థుల నుంచి పడిపోయతున్నాయి. గడిచిన పదేళ్లు ఏం చేశారంటూ అధికార పార్టీ నుంచి కౌంటర్ల మీద కౌంటర్లు పడిపోతున్నాయి. ఎటుచూసినా స్థానిక సంస్థల ఎన్నికల్లో కారు పార్టీకి కష్టాలు తప్పవన్నది విశ్లేషకులు అంటున్న మాట.

## రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణంలో పురోగతి

### - సంగారెడ్డి నుంచి చౌటుప్పల్ వరకు తొలిదశ
### - ఉత్తర భాగాన రోడ్డు నిర్మాణానికి జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ టెండర్లు
### - ప్రతిపాదిత పొడవు 161.5 కి.మీ. ఇది నాలుగు-లేన్
### - యాక్సెస్-నియంత్రిత గ్రీన్‌ఫీల్డ్ ప్రాంతీయ ఎక్స్‌ప్రెస్‌వే గా నిర్మణం
### - ఇంజనీరింగ్, ప్రొక్యూర్‌మెంట్, కన్‌స్ట్రక్షన్ మోడ్‌లో చేపట్టాలని నిర్ణయం

**తెలంగాణ బ్యూరో ప్రతినిధి:** తెలంగాణలో గేమ్ ఛేంజర్‌గా భావిస్తున్న రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణంలో కీలక ముందడుగు పడింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ విజ్ఞప్తులకు కేంద్రం పాజిటివ్‌గా రియాక్ట్ అయ్యింది. ఈమేరకు నాలుగు లైన్ల ఎక్స్‌ప్రెస్ మార్గానికి శ్రీకారం చుట్టింది కేంద్ర ప్రభుత్వం. నార్త్ పార్ట్‌కి టెండర్ల ప్రక్రియకు కేంద్రం టెండర్స్ పిలిచింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రీజినల్ రింగు రోడ్డు నిర్మాణానికి చకచకా అడుగులు పడుతున్నాయి. ఈ ప్రాజెక్టు నిర్మాణంలో కీలక పురోగతి లభించింది. ఈ రీజినల్ రింగు రోడ్డు ప్రాజెక్టును ఉత్తర, దక్షిణ భాగాలుగా నిర్మించాలని నిర్ణయించగా.. ప్రస్తుతం ఉత్తర భాగానికి కేంద్ర ప్రభుత్వం టెండర్స్ కాల్ ఫర్ చేసింది. నాలుగు లైన్ల ఎక్స్‌ప్రెస్ మార్గానికి కేంద్రం టెండర్స్ పిలిచింది.
రీజినల్ రింగు రోడ్డు నార్త్ పార్టులో భాగంగా.. సంగారెడ్డిలోని గిమ్మాపూర్ నుంచి యాదాద్రి వరకు నాలుగు లైన్ల ఎక్స్‌ప్రెస్ మార్గం నిర్మాణానికి టెండర్స్ పిలిచింది. మొత్తం 4 భాగాలుగా రోడ్డు నిర్మాణానికి కేంద్ర రోడ్డు రవాణా శాఖ టెండర్లను పిలిచింది. 5వేల 555 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించతలపెట్టిన పనులకు కేంద్రం టెండర్లను పిలిచింది. వీలైనంత త్వరగా ఈ ప్రాజెక్టును పూర్తి చేయాలని భావిస్తున్న కేంద్రం.. రెండు సంవత్సరాల్లో రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని నిబంధన కూడా పెట్టింది. డిసెంబర్ 27 నుంచే టెండర్ల ప్రక్రియ అందుబాటులోకి వచ్చింది. టెండర్ల దాఖలుకు చివరి తేదీ ఫిబ్రవరి 14. ఇక అదేరోజు టెండర్లు తెరవనున్నట్లు జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ ఒక ప్రకటనలో తెలిపింది. 2017 లో రీజినల్ రింగ్ రోడ్డు ప్రతిపాదించింది అప్పటి ప్రభుత్వం. అయితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే ఈ ప్రక్రియను వేగవంతం చేశారు. ఇందులో భాగంగా అనేకసార్లు కేంద్ర రోడ్డు రవాణ, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి వినతులు సమర్పించారు. దీంతో కేంద్ర ట్రిపుల్ ఆర్ నిర్మాణాన్ని వేగవంతం చేసింది. ముందుగా సంగారెడ్డి జిల్లా గిర్మ్‌పూర్ గ్రామం నుంచి రెడ్డిపల్లి గ్రామం వరకు 34.518 కిలోమీటర్లు.. రెడ్డిపల్లి గ్రామం నుండి ఇస్లాంపూర్ గ్రామం వరకు 26 కిలోమీటర్లు.. ఇస్లాంపూర్ నుంచి ప్రజ్ఞాపూర్ వరకు 23 కిలోమీటర్లు.. ప్రజ్ఞాపూర్ నుంచి యాదాద్రి జిల్లా రాయగిరి వరకు 43 కిలోమీటర్లు.. మొత్తం 161.5 కిలోమీటర్ల పొడవు రోడ్డు నిర్మాణానికి కేంద్రం టెండర్లు పిలిచింది. ఇప్పటికే ఈ మార్గంలో తెలంగాణ ప్రభుత్వం భూసేకరణ పనులు కూడా చేపట్టినట్లు తెలుస్తోంది. ఇప్పుడు టెండర్లకు కేంద్రం పిలుపివ్వటంతో.. ఈ ప్రాజెక్టు నిర్మాణంలో కీలక ముందడగు పడ్డట్టయింది.

## బీజేపీలో ఉన్నందుకు గర్వపడుతున్నాను




- మోడీ హయాంలో దేశం ఎంతగానో అభివృద్ధి
- అన్ని వర్గాల అభివృద్ధికి ఎన్డీఏ ప్రభుత్వం కృషి
- తెలంగాణ రాష్ట్రంలో సైతం భవిష్యత్తు బిజెపిదే
- రాబోయే గ్రేటర్ ఎన్నికల్లో వికసించేది కమలమే
- ఎంపీ ఈటల రాజేందర్

**తెలంగాణ బ్యూరో ప్రతినిధి:** తాను భారతీయ జనతా పార్టీలో ఉన్నందుకు గర్వపడుతున్నానని మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ అన్నారు. 140 కోట్ల ప్రజలున్న మన భారత దేశం ప్రశాంతంగా ఉండడానికి కారణం బీజేపీ, మన నాయకుడు మోదీ అని ప్రజలందరికీ అర్థం అయ్యిందన్నారు. తెలంగాణ లో హైదారాబాద్ చుట్టు గెలిచిన పార్టీ మనది. రాబోయే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ వికసించేది కూడా బీజేపీనే అని ధీమా వ్యక్తం చేస్తారు. మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో అధికార పార్టీకి 40 శాతం ఓట్లు వస్తే బిజెపికి 35% ఓట్లు వచ్చాయి. ఇక భవిష్యత్తు భారతీయ జనతా పార్టీదేనని అన్నారు. మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ గారి ఆధ్వర్యంలో బీజేపీ పార్టీలో భారీ చేరికలు, బీజేపీ పార్టీలో జాయిన్ అయిన నేరెడ్ మేట్ కార్పొరేటర్ మీనా ఉపేందర్ రెడ్డి, సాయి కిరణ్ రెడ్డి, ఆకారం సాయి తదితరులు పాల్గొన్నారు. ఏ పార్టీలో అయినా జాతీయ అధ్యక్షుడు దగ్గరనుండి గ్రామస్థాయి కార్యకర్త వరకు ఈ పార్టీ నాది అనే భావన లేకపోతే ఆ పార్టీ బ్రతకదు. ప్రతి ఒక్కరూ ఓనర్లె.బీజేపీలో కూడా ప్రతి ఒక్కరూ ఓనర్ లెక్కనే ఉంటారు. ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వం కలిగిన పార్టీ బీజేపీ.అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి నాయకత్వం వహిస్తున్న పార్టీ బీజేపీ. దేశానికి దిక్సూచి మోడీ తప్ప ఎవరు కనిపించడం లేదు అని సీనియర్ టిఆర్ఎస్ కాంగ్రెస్ నాయకులు ఈరోజు నాతో అన్నారు. ఆ మాటలు విని నేను గర్వపడ్డా. మహాభారతంలో సంజయుడికి మాత్రమే ఎక్కడ ఏం జరుగుతుందో చూసే శక్తి ఉండేది.. ఆయనే ధృతరాష్ట్రునికి యుద్ధంలో ఏం జరుగుతుందో కళ్ళకు కట్టినట్లు చెప్పేవాడు. కానీ ఈనాడు సెల్ ఫోన్ ద్వారా ప్రపంచంలో ఏం జరుగుతుందో ప్రతి సామాన్యుడు తెలుసుకుంటున్నాడు. ప్రతి ఒక్కరూ సంజయుడే. సిరియా, ఇరాక్, ఇరాన్, ఆఫ్ఘనిస్థాన్, బంగ్లాదేశ్ లో జరుగుతున్న నరమేదాన్ని గమనిస్తున్నారు. 140 కోట్ల ప్రజలున్న మన భారత దేశం ప్రశాంతంగా ఉండడానికి కారణం బీజేపీ, మన నాయకుడు మోదీ అని అందరికీ అర్థం అయ్యింది. భారత జాతి అంతా అదే భావనకు వచ్చింది. మొన్న జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో బిజెపికి అధికారం ఇచ్చాం కానీ ఇంకా శక్తివంతం చేయాల్సిఉండే అనే అభిప్రాయం పార్లమెంటులో జరిగే పరిణామాలు చూసి అనుకుంటున్నారు. ఎక్కడో తప్పు జరిగింది.. ఆ శక్తి ఇచ్చి ఉంటే భారత్ ఇంకా సుభిక్షంగా ఉండేదని భావిస్తున్నారు. అందుకే ఏ ఎన్నిక జరిగినా బీజేపీకే పట్టం కడుతున్నారు. మోడీ ఆయురారోగ్యాలతో ఉండి మరింతకాలం ఈ దేశానికి నాయకత్వం వహించాలని కోరుకుంటున్నారు.
ప్రపంచంలో ఏ మూలన ఉన్న నేను భారతీయుణ్ణి అని గర్వంగా చెప్పుకునే స్థితిని తీసుకొచ్చిన ఘనత నరేంద్ర మోడీ ది. కరోనా కష్టకాలంలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ తిరోగమనంలో ఉంటే మనది మాత్రం స్థిరంగా ఉండటమే కాదు ఇప్పుడు అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశం భారతదేశం. 11 వ స్థానం నుండి 5వ స్థానానికి ఎదిగింది. మూడవ స్థానంలో నిలబెట్టాలి అనేది మోడీ గారి సంకల్పం. ప్రపంచంలో దేశానికి అయినా అన్నం పెట్టే స్థాయికి ఎదిగింది. అందుకే ప్రజలందరి గుండెల్లో మోడీ గారు స్థానం సంపాదించుకున్నారు. వికసిత భారత్ కోసం కలలు కంటున్నారు. భారతదేశం విశ్వగురువుగా ఎదగటానికి మోడీ వేసిన పునాది పని చేస్తుందన్నారు.

## తెలంగాణ క్రైమ్ రేటు నివేదికలో వెలుగులోకి సంచలన విషయాలు

**తెలంగాణ బ్యూరో ప్రతినిధి:** తెలంగాణలో 2024కి సంబంధించి వార్షిక క్రైమ్ నివేదికను డీజీపీ జితేందర్ బాబు ప్రకటించారు. దీని ప్రకారం సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. అయితే నివేదిక ప్రకారం ఈసారి క్రైం రేటు పెరిగిందా, తగ్గిందా, ఎంత ఉందనే వివరాలను ఇక్కడ చూద్దాం. రాష్ట్రంలో 2024 సంవత్సరానికి సంబంధించిన వార్షిక క్రైమ్ నివేదికను డీజీపీ జితేందర్ బాబు తాజాగా విడుదల చేశారు.
ఈ నివేదికలో తెలంగాణలో క్రైమ్ రేటు, లా ఆర్డర్, సైబర్ క్రైమ్, డ్రగ్స్ స్మగ్లింగ్ వంటి వివిధ అంశాలను వెల్లడించారు. దీని ప్రకారం 2024లో తెలంగాణలో క్రైమ్ రేటు గణనీయంగా పెరిగింది. 2023తో పోలిస్తే, ఈ ఏడాది 9.87 శాతం పెరిగి 2,34,158 కేసులు నమోదు అయ్యాయి. కానీ, శాంతి భద్రతల అంశం మరింత మెరుగుపడినట్లు డీజీపీ తెలిపారు. ఒకటి రెండు మినహా అన్ని ప్రాంతాలలో శాంతి భద్రతలు నియంత్రణలో ఉన్నాయని పేర్కొన్నారు.

**నక్సల్స్, డ్రగ్స్..** ఈ ఏడాది తెలంగాణ పోలీసులు 85 మంది నక్సల్స్‌ను అరెస్టు చేయగా, 41 మందిని సరెండర్ చేయించారు. అలాగే, డ్రగ్స్ పై తీవ్ర చర్యలు తీసుకోవడం కొనసాగించారు. రాష్ట్రవ్యాప్తంగా 1,942 డ్రగ్స్ కేసులు నమోదు చేసి, 4,682 మందిని అరెస్టు చేశారు. రూ. 142.95 కోట్ల విలువైన డ్రగ్స్‌ను పోలీసులు పట్టుకున్నారు.

**సైబర్ క్రైమ్ పెరుగుదల..** సైబర్ క్రైమ్‌లో కూడా తెలంగాణలో ఈ ఏడాది 43.33 శాతం పెరుగుదల కనిపించింది. 25,184 సైబర్ క్రైమ్ కేసులు నమోదు అయ్యాయి. ఈ క్రైమ్‌లలో రూ. 180 కోట్లు వదిలిన ఫండ్స్ రీఫండ్ అయిపోతే, రూ. 247 కోట్లు విలువైన ఆస్తులను పోలీసులు ఫ్రీజ్ చేశారు.

**కొత్త చట్టాల అమలులో చర్యలు :** 2024లో కొత్త చట్టాల అమలు ప్రారంభమైంది. ఈ కొత్త చట్టాల కింద 85,190 కేసులు నమోదు అయ్యాయి. "జీరో FIR" వ్యవస్థను అమలు చేయడంతో, 1,313 కేసులు న్యాయ విధానం ద్వారా నమోదు చేయబడ్డాయి.

**పోలీసుల భర్తీ, డయల్ 100 సేవలు:** ఈ ఏడాది 547 ఎస్ఐలను, 12,338 కానిస్టేబుళ్లను నియమించారు. డయల్ 100 సేవకు నమ్మకంగా స్పందించిన ప్రజలు 16,92,173 కాల్స్ చేశారు.
దీంతోపాటు రాష్ట్రంలో పోలీసుల ఆత్మహత్యలు సహా పలు అంశాలపై డీజీపీ స్పందించారు.

**ఆత్మహత్యల కారణాలు:** ఆర్థిక ఇబ్బందులు, వ్యక్తిగత సమస్యలు, ఫ్యామిలీ సమస్యలు అనేవి ప్రధాన కారణాలుగా ఉన్నాయి. ప్రతి సంవత్సరమూ ఏదో ఒక కారణం వల్ల ప్రజలు ఆత్మహత్య చేసుకుంటున్నారు. వర్క్ ప్రెజర్స్ (పని ఒత్తిడి) కారణంగా కూడా కొన్ని సందర్భాలలో ఆత్మహత్యలు జరిగాయని ఆయన అన్నారు.

**పోలీసుల చర్యలు :** ఆత్మహత్యలకు గురయ్యే వారికి ఫ్యామిలీ కౌన్సిలింగ్ నిర్వహించడం, కౌన్సిలింగ్ ద్వారా సమస్యల పరిష్కారానికి ప్రయత్నించడం జరుగుతున్నట్లు ఆయన తెలిపారు.

**అల్లు అర్జున్ కేసు:** ఈ కేసు ప్రస్తుతం కోర్టులో ఉంది, దీనిపై సమగ్ర విచారణ జరుగుతున్నట్లు చెప్పారు.

**ఫోన్ ట్యాపింగ్ కేసు:** ఈ కేసులో కూడా విచారణ కొనసాగుతోంది. ఇందులో సీబీఐ(సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్)కి లేఖ రాశారు.

**ప్రభాకర్ రావు కేసు:** అమెరికా నుంచి ప్రాథమిక ప్రక్రియ ద్వారా భారత్‌కు రప్పించేందుకు ఇంటర్నేషనల్ ప్రాసెస్ జరుగుతోంది. ఇంటర్‌పోల్ సహాయం తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.
ఈ ఏడాది తెలంగాణలో క్రైమ్ రేటు పెరిగినప్పటికీ, శాంతి భద్రతలు, సైబర్ క్రైమ్, డ్రగ్స్ పై అధికారుల చర్యలు విశేషమైనవిగా ఉన్నాయి. ప్రజల భద్రతకు కట్టుబడి ఉన్న పోలీసులు, నూతన చట్టాల ద్వారా న్యాయ వ్యవస్థను మరింత సమర్థంగా చేశారని డీజీపీ ఈ సందర్భంగా తెలిపారు. 2024లో శాంతి, భద్రతల ప్రాముఖ్యత మరింత పెరిగినట్లుగా ఈ నివేదిక ద్వారా తెలుస్తోంది.


## నిరుపేద విద్యార్థికి మంత్రి కోమటిరెడ్డి సహకారం

### - నిరుపేద అర్కిటెక్ట్ విద్యార్థిని ప్రణవి ఇటలీ విద్యకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అండ

**తెలంగాణ బ్యూరో ప్రతినిధి:** తనకు ఇటలిలోని ప్రఖ్యాత విద్యాసంస్థ పాలిటెక్నికో డి టోరినో (పాలిటో) లో అర్కిటెక్చర్ కన్ స్ట్రక్షన్ లో మాస్టర్స్ లో సీటొచ్చింది. కానీ, ఆర్థికంగా మా కుటుంబం అంత భరించేస్థితిలో లేదు సర్ అంటూ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి ప్రణవి చొల్లేటి అనే విద్యార్థిని విన్నవించింది. విషయం తెలుసుకున్న మంత్రి. ఆదివారం ఉదయం ఇంటికి పిలిపించుకొని లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించారు. అందించడమే కాదు, నీ చదువుకు అండగా ఉంటా అంటూ భరోసా ఇచ్చారు. ఎంతో భవిష్యత్తు ఉన్న విద్యార్థి చదువు ఆగిపోతే.. వారి జీవితం ఆగిపోతుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆవేదనవ్యక్తం చేశారు. ప్రతిభ కలిగిన ఏ విద్యార్థి చదువు ఆగిపోకుడదని తెలిపిన ఆయన.. జీవితాలను మార్చే ఆయుధం చదువు ఒక్కటేనని అయన అన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సహాయంపై ప్రణవి ఆనందం వ్యక్తం చేశారు. సర్ నా పరిస్థితి ఇలా ఉందని తెలియగానే.. స్పందించి నువ్వేం భయపడకు ప్రణవి, నేనున్నా అని భరోసా ఇచ్చారని.. ఈ రోజు ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించారని తెలిపారు. సర్ అందించిన తోడ్పాటుతో ఉన్నత చదువులు పూర్తి చేసి జీవితంలో స్థిరపడి నాలాంటి వాళ్లకు తోడుగా ఉంటానని ఈ సందర్భంగా తెలిపారు. కోమటిరెడ్డి సర్ ఇప్పటికే ప్రతిభ కలిగి, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఎందరో విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తున్నారని వారి మంచి మనసుకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ప్రణవి తెలిపారు.

## అదుపులోనే శాంతిభద్రతలు


### తెలంగాణలో శాంతిభద్రతలపై డీజీపీ జితేందర్



**తెలంగాణ బ్యూరో ప్రతినిధి :** మైనర్ ఘటనలు మినహా తెలంగాణలో శాంతిభద్రతలు అదుపులోనే ఉన్నాయని డీజీపీ జితేందర్ అన్నారు. నూతన సంవత్సరం సమీపిస్తోన్న వేళ ఏడాది పాటు చోటుచేసుకున్న నేర వివరాలు మీడియాకు వెల్లడించారు. 2024లో 2,34,158 కేసులు నమోదు అయినట్లు తెలిపారు. జీరో డ్రగ్స్ స్టేట్□గా తెలంగాణను నిలపాలన్నదే తమ లక్ష్యమని అన్నారు. ఈ ఏడాది 20 టన్నుల గంజాయి సీజ్ చేసినట్లు స్పష్టం చేశారు. సీజ్ చేసిన గంజాయి విలువ రూ. 142 కోట్లు ఉంటుందని అంచనా వేశారు. 48 డ్రగ్స్ కేసుల్లో నిందితులకు శిక్ష పడిందని అన్నారు. ఈ ఏడాది సైబర్ క్రైమ్ రేట్ పెరిగింది..దేశంలో తొలిసారి రూ. 2.42 కోట్ల నగదు సైబర్ నేరగాళ్ల నుంచి విడిపించాం తెలంగాణ డీజీపీ స్పష్టం చేశారు.

**ఈ ఏడాది 9.87 శాతం కేసులు పెరిగాయి**
**రు తెలంగాణ డీజీపీ జితేందర్**

తెలంగాణ పోలీస్ వార్షిక సమావేశంలో హాట్ కామెంట్లు బన్నీ కేసులో చట్టం తన పని తాను చేసుకుపోతుంది.
హైదరాబాద్ హీరో అల్లు అర్జున్ కేసుపై మరోమారు తెలంగాణ డీజీపీ జితేందర్ స్పందించారు. తెలంగాణ పోలీస్ వార్షిక సమావేశంలో అల్లు అర్జున్ కేసు గురించి డీజీపీ మాట్లాడారు. ఈ కేసులో చట్టం తన పని తాను చేసుకుపోతుందన్న డీజీపీ కీలక కామెంట్స్ చేశారు. తెలంగాణ డీజీపీ కార్యాలయంలో ఆదివారం తెలంగాణ పోలీస్ వార్షిక సమావేశాన్ని నిర్వహించిన డీజీపీ మాట్లాడుతూ.. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది 9.87 శాతం కేసులు పెరిగాయన్నారు.
ఈ ఏడాది 2,34,158 కేసులు నమోదు చేసినట్లు, ఒకటి రెండు ఘటనలు మినహా శాంతి భద్రతలు అదుపులో ఉన్నాయని తెలిపారు. ఈ ఏడాది 85 మంది ని నక్సల్స్ ని అరెస్ట్ చేసినట్లు, 41 మందిని సరెండర్ చేశామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1942 డ్రగ్స్ కేసులు నమోదు కాగా, ఈ కేసులలో 4682 మందిని అరెస్ట్ చేసినట్లు, అలాగే 142.95 కోట్ల డ్రగ్స్ పట్టుకున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా భారీగా సైబర్ క్రైమ్ నేరాలు పెరిగాయని, గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది 43.33 శాతం సైబర్ నేరాలు జరిగినట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. మొత్తం 25,184 సైబర్ క్రైమ్ కేసులు నమోదు కాగా, రూ. 180 కోట్ల వరకు సైబర్ క్రైమ్ లో రీఫండ్ జరిగిందని డీజీపీ తెలిపారు. అలాగే రూ. 247 కోట్లు ఫ్రీజ్ చేశామన్నారు. కొత్త చట్టాలు అమల్లోకి వచ్చిన తరువాత 85,190 కేసులు నమోదు చేశామని, జీరో %ఖీ×=% కింద 1313 కేసులు నమోదు కాగా, ఈ ఏడాది 547 మంది ఎస్సై లు, 12,338 మంది కానిస్టేబుళ్ల నియామకం ప్రభుత్వం చేపట్టిందన్నారు. డయల్ 100 ద్వారా 16,92,173 కాల్స్ వచ్చినట్లు డీజీపీ తెలిపారు. అంతేకాకుండా 38,231 మొబైల్స్ రికవరీ చేసినట్లు, గత ఏడాది తో పోలిస్తే ఈ ఏడాది శిక్ష ఖరారు శాతం డీజీపీ తగ్గిందని తెలిపారు. గత ఏడాది 39,371 కన్విక్షన్ పడగా, ఈ ఏడాది 28,477 మంది మాత్రమే శిక్ష ఖరారైందన్నారు. ముగ్గురికి మరణ శిక్షను న్యాయస్థానం విధించిందని, హైదరాబాద్ లో ఇద్దరు, సంగారెడ్డి ఒక కేసులో ఒకరికి మరణ శిక్ష పడిందన్నారు. అలాగే 18 కేసుల్లో 35 మంది రౌడీ షీటర్లు కు జీవిత ఖైదీ విధించారని, అత్యాచారం కేసులో మూడు కేసుల్లో నలుగురికి జీవిత ఖైదీ విధించారని డీజీపీ అన్నారు. సంధ్య థియేటర్ ఘటనపై స్పందించిన డీజీపీ మాట్లాడుతూ.. ఈ కేసులో చట్టం తన పని తాను చేసుకుపోతుందన్నారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు సాగిస్తున్నట్లు, నిందితులందరిపై కేసులు నమోదు చేశామన్నారు. చట్టం ముందు అందరూ సమానులేనన్న విషయాన్ని అందరూ గుర్తించాలన్నారు. పోలీసుల సూసైడ్ పై డీజీపీ మాట్లాడుతూ.. పోలీసులు పర్సనల్, ఫ్యామిలీ ఇష్యూతోనే ఆత్మహత్యలు చేసుకుంటున్నట్లు, వర్క్ ఇష్యూ ఉందో లేదో తనకు తెలియదన్నారు. చాలా చోట్ల వ్యక్తిగత కారణలతోనే సూసైడ్ చేసుకుంటున్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు.




**2024 తెలుగు రాష్ట్రాల రాజకీయాలను కీలక మలుపు తిప్పింది. ప్రత్యర్థులను చిత్తుచేసి అధికారం సాధించిన నేతలు, హోరాహోరీ పొలిటికల్ వార్ లో అనుకోని సంఘటనలు ఇలా 2024లో జరిగిన టాప్ పొలిటికల్ సెన్సేషన్స్ పై ఓ లుక్కేద్దాం!**


## తెలంగాణ పాలిటిక్స్ - 2024

### కవిత అరెస్ట్



బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, మాజీ సీఎం కేసీఆర్ కుమార్తె కల్వకుంట్ల కవిత అరెస్ట్ దేశ రాజకీయాల్లో పెనుసంచలనం అయ్యింది. ఢిల్లీ మద్యం కేసులో కవితను మార్చి 15న ఈడీ అరెస్టు చేసింది. అనంతరం సీబీఐ సైతం కవితను అరెస్టు చేసింది. సుమారు 165 రోజుల పాటు తీహాడ్ జైలులో ఉన్న కవిత సుప్రీంకోర్టు బెయిల్ ఇచ్చింది. తెలంగాణ అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఘోర పరాజయం, ఎమ్మెల్సీ కవిత అరెస్టుతో బీఆర్ఎస్ కు దెబ్బ మీద దెబ్బ పడింది. ఆగస్టులో జైలు నుంచి విడుదలై కవిత కొన్నాళ్ల పాటు సైలెంట్ గా ఉన్నారు. ఏడాది చివర్లో రాజకీయాల్లో మళ్లీ యాక్టివ్ అవుతున్నారు.

### బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు జంప్



39 స్థానాలు గెలిచి ప్రతి పక్ష స్థానంలో ఉన్న బీఆర్ఎస్‌నుంచి పలువురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరారు. మొత్తం 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ కండువా కప్పున్నారు. మరోవైపు బీఆర్ఎస్‌కు చెందిన ఎమ్మెల్సీలు కూడా కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, గద్వాల్ ఎమ్మెల్యే క్రిష్ణ మోహన్ రెడ్డి, రాజేందర్ నగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, శేరి లింగంపల్లి ఎమ్మెల్యే అరికపూడి గాంధీ కాంగ్రెస్‌లో చేరారు. వీరు కాకుండా శాసన మండలి సభ్యులు భానుప్రసాద్, బస్వరాజు సారయ్య, దండె విఠల్, ఎంఎస్ ప్రభాకర్, యెగ్గె మల్లేషం, బొగ్గారపు దయానంద్ కూడా కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.

### బలపడిన బీజేపీ–బీఆర్ఎస్ లూజర్



2024 లోక్ సభ ఎన్నికల్లో తెలంగాణలో కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి. మొత్తం 17 లోక్ సభ స్థానాల్లో కాంగ్రెస్ 8, బీజేపీ 8, ఎంఐఎం 1 ఎంపీ సీటు కైవసం చేసుకున్నాయి. కానీ బీఆర్ఎస్ పార్టీ ఒక్క సీటు కూడా గెలవలేదు. పలుచోట్ల డిపాజిట్లు కూడా కోల్పోయింది. జులైలో జరిగిన తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు విపక్ష నాయకుడిగా కేసీఆర్ హాజరయ్యారు. ప్రతిపక్ష నేతగా సభకు హాజరైనప్పటికీ సభలో మాట్లాడలేదు. శాసనసభ ప్రాంగణంలో మాట్లాడుతూ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.

### 'తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం'




సెప్టెంబర్ 17 ను 'తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం' జరపాలని తెలంగాణ ప్రభుత్వం జీవో జారీ చేసింది. ఏడాది పాలన సందర్భంగా ప్రజాపాలన–విజయోత్సవాలను నిర్వహించింది. ఇందులో భాగంగా.. తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ ఏడాదిలోనే రాష్ట్ర గీతంగా జయ జయహే తెలంగాణను గుర్తించారు. ఈ పాటను అందెశ్రీ రాశారు. రాష్ట్ర గీతంతో పాటు విగ్రహ మార్పుపై తీవ్రస్థాయిలో చర్చ జరిగింది.

### కేటీఆర్‌పై కేసు



ఫార్ములా ఈ రేస్ పై ఏసీబీ కేసు నమోదు చేసింది. కేటీఆర్ పై విచారణకు గవర్నర్ అనుమతి ఇచ్చారు. ఈ కేసులో ఏ1గా కేటీఆర్ పేరును ప్రస్తావించింది. త్వరలోనే ఆయన్ను విచారించే అవకాశం ఉంది.

## ఏపీ పాలిటిక్స్ - 2024


2024 కొత్త సంవత్సరం వచ్చినప్పుడు ఎన్నికల ఏడాది కావడంతో సంచలనాత్మక పరిణామాలు ఉంటాయని అందరూ ఊహించారు. కానీ ఆ పరిణామాలు ఎటు వైపు ఉంటాయో ఊహించలేకపోయారు. హోరాహోరీ పోరాటం ఉంటుందని అంచనా వేశారు. పోరాటం అలాగే ఉంది. దాడులుతో ఎన్నికలు హోరెత్తిపోయాయి. కానీ ఫలితాలు మాత్రం ఏకపక్షంగా వచ్చాయి. 2024 ఏపీ.. భవిష్యత్ కూడా చర్చించుకునే విధంగా మార్పులు తీసుకు వచ్చింది.

### విభజన అంశాలపై

విభజన అంశాలపై చర్చించేందుకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ముఖ్యమంత్రులు హైదరాబాద్లోని ప్రజా భవన్లో సమావేశమయ్యారు. ఇరు రాష్ట్రాలకు చెందిన పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు కూడా హాజరయ్యారు.



### పొత్తులో బీజేపీ చేరిక



చంద్రబాబును అరెస్టు చేసినప్పుడు రాజమండ్రి జైలు బయటే పవన్ కల్యాణ్ పొత్తు ప్రకటన చేశారు. అది 2023లోనే అయిపోయింది. అయితే ఈ కూటమిలో బీజేపీ చేరుతుందా లేదా అన్న సస్పెన్స్ మాత్రం సుదీర్ఘంగా కొనసాగింది. ఎన్నికల షెడ్యూల్ వచ్చిన తర్వాత పొత్తులు ఖరారయ్యాయి. అప్పటికి టీడీపీ, జనసేన తొలి జాబితా కూడా ప్రకటిం చారు. ఈ పొత్తులు ఓ గేమ్ ఛేంజర్ గా మారాయి. ఎన్డీఏ కూటమిగా ప్రజల్లోకి వెళ్లేందుకు సిద్ధమయ్యారు. అయితే మరో వైపు జగన్ మోహన్ రెడ్డి మాత్రం ఒంటరి పోరుకు సిద్ధమయ్యారు. కమ్యూనిస్టుల్ని కూడా దగ్గరకు తీసుకోలేదు. ఎన్నికల షెడ్యూల్ కు.. నామినేషన్లకు నెల గడువు ఉండటంతో బస్సుయాత్ర చేశారు. మధ్యలో విజయవాడలో రాయిదాడి జరగడం రాజకీయంగా కలకలం రేపింది.

### ఏపీ రాజకీయాల్లో అసలైన పవర్ స్టార్



జూన్ మూడున వచ్చిన ఫలితాలతో ఏపీ రాజకీయాల్లో పవన్ కల్యాణ్ సరికొత్త పవర్ స్టార్ గా ఆవిర్భవించారు. జనసేన పార్టీ పోటీ చేసిన 21 అసెంబ్లీ సీట్లలో విజయం సాధించింది. రెండు ఎంపీ సీట్లలోనూ గెలిచింది. బీజేపీ పోటీ చేసిన వాటిలో మూడు చోట్ల మినహా అన్ని చోట్ల గెలిచింది. టీడీపీ పోటీ చేసిన వాటిలో ఎనిమిది చోట్ల మినహా అన్ని చోట్ల గెలించింది. ఓ రకంగా ఏపీ పసుపుమయం అయిపోయింది. పవన్ కల్యాణ్ డిప్యూటీ సీఎంగా బాధ్యతలు తీసుకున్నారు. ఆ తర్వాత రెండు నెలలు పూర్తిగా పాలనపైనా దృష్టి పెట్టిన పవన్ .. తిరుమలలో శ్రీవారి లడ్డూ ప్రసాదం కల్తీ వ్యవహారం వెలుగులోకి రావడంతో సనాతన ధర్మ పరిరక్షణకు సిద్ధమయ్యారు. వారాహి సనాతన ధర్మ డిక్లరేషన్ ప్రకటించారు. ప్రపంచవ్యాప్తంగా ఎక్కడ హిందు వులకు కష్టం వచ్చినా స్పందిస్తున్నారు. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారం తర్వాత పవన్ కల్యాణ్ జాతీయ స్థాయిలో క్రేజ్ తెచ్చుకున్నారు. ఓ రకంగా 2024లో ఏపీలో కొత్త పవర్ స్టార్ రాజకీయంగా ఉద్భవించారని అనుకోవచ్చు. ఏడాది చివరిలో ఆయన సోదరుడు నాగబాబు కూడా మంత్రిగా బాధ్యతలు చేపట్టబోతున్నారు. అంటే పోటీ చేసిన రెండు సీట్లలో ఓడిపోయిన స్థాయి నుంచి ఏపీ డిప్యూటీ సీఎం స్థాయికి చేరిన పవన్ కల్యాణ్ కు 2024 బాగా కలిసొచ్చిందే చెప్పాలి.

### తుడిచి పెట్టుకుని పోయిన వైసీపీ



పోలింగ్ రోజు ఎన్ని దాడులు ఎన్ని దౌర్జన్యాలు జరిగాయో చెప్పాల్సిన పని లేదు. అయితే ఈసీ కన్నెర్ర చేయడంతో తర్వాత పూర్తిగా సద్దుమణిగి పోయాయి. మాచర్ల లో ఈవీఎంను అప్పటి ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి బద్దలు కొట్టడం దేశవ్యాప్తంగా హైలెట్ అయింది. ఆ తర్వాత కౌంటింగ్ రోజున వైసీపీ పూర్తిగా తుడిచి పెట్టుకుపోయింది. మొత్తగా పదకొండు స్థానాల్లో మాత్రమే విజయం సాధించింది. వైసీపీ నేతలకు ఏడుపొక్కటే తక్కువ అన్నట్లుగా ఫలితాలు వచ్చాయి. కొంత మంది సర్వేలను నమ్ముకుని వైసీపీ నేతలు వందల కోట్ల మేర బెట్టింగులు కాసి డబ్బులు పోగొట్టుకున్నారు. బెట్టింగుల్లో నష్టపోయి పెద్దఎత్తున ఆత్మహత్యలకు పాల్పడ్డారు.

### కేసుల ఒత్తిడిలో వైసీపీ – జగన్ చుట్టూ అమెరికా కేసు



అధికారం కోల్పోయిన వైసీపీ తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటోంది. ఓ వైపు పార్టీకి మనుగడు ఉంటుందా ఉండదా అన్న అనుమానంతో చాలా మంది సీనియర్ నేతలు ఇప్పటికీ బయటకు రావడం లేదు. శ్రీకాకుళం నుంచి నెల్లూరు వరకు కూటమి అభ్యర్థులుకు ఎక్కడ చూసినా కనీసం యాభై వేల మెజార్టీ వచ్చింది. దీంతో కూటమిగా ఉన్నంత కాలం టీడీపీ, జనసేన పార్టీలను ఓడించడం అసాధ్యమన్న భావనకు ఎక్కువ మంది వస్తున్నారు. కుదిరితే ఆ రెండు పార్టీల్లో చేరేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. మరో వైపు వైసీపీ కీలక నేతలంతా కేసుల ఒత్తిడిలో ఉన్నారు. అధికారంలో ఉన్నప్పుడు బహిరంగంగా దోపిడీ చేశారని టీడీపీ ప్రభుత్వం విచారణలకు ఆదేశాలు జారీ చేసింది. మరో వైపు ఉరుములేని పిడుగులా సెకీ విద్యుత్ ఒప్పందాల విషయంలో అదానీ నుంచి జగన్ రూ. 1750 కోట్లు లంచం తీసుకున్నారని అమెరికా దర్యాప్తు సంస్థ ఎఫ్బీఐ కోర్టుకు వెల్లడించడంతో ఇక్కడ దుమారం రేగింది. ఈ కేసు ఇంకా నివురుగప్పిన నిప్పులానే ఉంది.

### ఎదిగేందుకు షర్మిల ప్రయత్నాలు !



వైఎస్ షర్మిల తన రాజకీయాలను తెలంగాణ నుంచి ఏపీకి షిఫ్ట్ చేశారు. వైఎస్ఆర్ తెలంగాణ పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేసిన షర్మిల...ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు అయ్యారు. తెలంగాణ నుంచి ఏపీ రాజకీయాల్లోకి వచ్చిన షర్మిల.. ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో వామపక్షాలతో జట్టుకట్టి పోటీ చేశారు. ఆమె తన పార్టీని కనీస ఓటు బ్యాంక్ సంపాదించి పెట్టేందుకు చేయని ప్రయత్నం లేదు. ఎ అయితే పోటీ చేసిన అన్ని స్థానాల్లో కాంగ్రెస్ ఓటమి పాలైంది. చివరికి ఎంపీగా పోటీ చేసి షర్మిల సైతం ఓడిపోయారు. ఏపీ ఎన్నికల్లో కాంగ్రెస్ అనుకున్న ఫలితాలు సాధించకపోయిన... కొన్ని చోట్ల వైసీపీ ఓటమికి కారణం అయ్యింది. ఆ ధైర్యంతో రానున్న కాలంలో పార్టీని బలోపేతం చేసుకు నేందుకు విస్తృతంగా పర్యటిస్తున్నారు.

మొత్తంగా 2024 ఏపీ రాజకీయాల్లో సమూల మార్పులుతీసుకు వచ్చింది. వచ్చే ఏడాది రాజకీయంగా మరిన్ని సంచలనాలు ప్రజల ముందు ఉండటం ఖాయంగా కనిపిస్తోంది.

### వివాదంగా తెలంగాణ తల్లి విగ్రహం



గత ప్రభుత్వ హయాంలో రూపొందిన తెలంగాణ తల్లి విగ్రహానికి రేవంత్ రెడ్డి సర్కార్ తెలంగాణ రూపంలో మార్పులు చేయడం రాష్ట్ర రాజకీయాల్లో సంచలనంగా మారింది. కాంగ్రెస్, బీఆఎస్ మధ్య చిచ్చు రాజేసింది. ఇటీవలే తెలంగాణ సచివాలయ ప్రాంగణంలో సరికొత్త తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. కాగా, విగ్రహంలో మార్పులు చేయడాన్ని బీఆర్ఎస్ తీవ్రంగా తప్పు పట్టింది. తాము అధికారంలోకి వచ్చాక పాత తెలంగాణ తల్లి విగ్రహాన్ని తిరిగి ఆవిష్కరిస్తామని బీఆర్ఎస్ నేతలు చెబుతున్నారు. డిసెంబర్ నెల 9న రాష్ట్ర సచివాలయ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. గత ప్రభుత్వంలో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి పూర్తి భిన్నంగా కొత్త రూపంతో తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించారు. గతంలో తెలంగాణ తల్లి విగ్రహానికి కిరీటం, బంగారు హారాలు, నెక్లెస్, చెవికి కమ్మలతో ఉండగా.. కొత్త విగ్రహ రూపంలో తెలంగాణ తల్లి చేతిలో మొక్కజొన్న, వరి, సజ్జ కంకులు ఉన్నాయి. మరో చేత్తో అభయ హస్తం ఉన్నాయి.

### కూటమి హిట్టు

తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో 2024 ఏడాదికే హైలెట్ ఏపీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు. 2019 ఎన్నికల్లో 151 సీట్లతో అఖండ విజయం సాధించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేవలం 11 సీట్లకే పరిమితం అవ్వడం ఎవ్వరూ ఊహించి ఉండరు. సంక్షేమానికి పెద్ద పీట వేసిన వైసీపీ ప్రభుత్వం...ప్రతి ఇంటికీ ఏదో రూపంలో డబ్బులు అందించింది. ఎక్కడో ఉన్న అసంతృప్తి ఓటు రూపంలో వైసీపీకి ఘోరమైన దెబ్బకొట్టింది. టీడీపీ, జనసేన, బీజేపీ జట్టుకట్టి కూటమి ఏర్పాటు చేసి...వైసీపీని ఊహించని దెబ్బకొట్టాయి. 175 సీట్లలో కూటమి పార్టీలు 164 సీట్లు కైవసం చేసుకున్నాయి. ఇక జనసేన అయితే పోటీ చేసిన అన్ని స్థానాల్లో విజయం సాధించింది. చాలా ఏళ్ల తర్వాత టీడీపీకి జాతీయ స్థాయిలో చక్రం తిప్పే అవకాశం కూడా 2024లోనే వచ్చింది. ఎన్డీఏలో బీజేపీ తర్వాత 16 ఎంపీలతో రెండో స్థానంలో కీలక భాగస్వామిగా అవతరించింది.





# గవాస్కర్ కాళ్లు మొక్కిన నితీష్‌రెడ్డి తండ్రి..

భారత యువ క్రికెటర్ నితీష్ కుమార్ రెడ్డి ఆస్ట్రేలియా తో మెల్‌బోర్న్ టెస్టులో 8వ స్థానంలో వచ్చి అద్భుతమైన సెంచరీ చేయడంతో ఆయన తండ్రి ముత్యాల రెడ్డి ఎంతో ఎమోషనల్ అయ్యారు. మ్యాచ్ అనంతరం నితీష్ తండ్రి ముత్యాలరెడ్డి సునీల్ గవాస్కర్ కాళ్లు మొక్కారు. ఆ తర్వాత నితీష్ రెడ్డి సోదరి కూడా గవాస్కర్ పాదాలకు నమస్కరించారు. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. మెల్‌బోర్న్ టెస్టు మూడో రోజు ఆట ముగిసిన అనంతరం నితీష్ కుమార్ రెడ్డి కుటుంబం గవాస్కర్‌తో సమావేశమైంది. ఈ సమావేశంలో నితీష్ తండ్రి భావోద్వేగానికిలోనయ్యారు. గవాస్కర్ కనిపించగానే ఆయనను ఆలింగనం చేసుకోవడానికి ముందు కాళ్లపై పడ్డారు. మోకాళ్లపై కూర్చుని కాళ్లు మొక్కారు. అదేవిధంగా తన కుమారుడిపై ప్రశంసలు కురిపించిన మాజీ ఆటగాళ్లు అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో సునీల్ గవాస్కర్.. నితీష్ కుమార్ రెడ్డి గురించి, అతని బ్యాటింగ్ గురించి మాట్లాడారు. ఆతనో వజ్రమని కితాబిచ్చాడు. మెల్‌బోర్న్ టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో 8వ స్థానంలో క్రీజులోకి వచ్చిన నితీష్ రెడ్డి.. 189 బంతులు ఎదుర్కొని 114 పరుగులు చేశాడు. దాంతో ఇన్నింగ్స్‌లో భారత్ తరపున అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. నితీష్ ఆటను టెస్టు చరిత్రలోనే అత్యుత్తమ ఇన్నింగ్స్‌గా క్రికెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు. తాజా ఇన్నింగ్స్‌తో భారత టెస్టు చరిత్రలో 8వ నంబర్ బ్యాట్స్‌మెన్‌గా బరిలో దిగి రెండో అత్యధిక పరుగులు సాధించిన ఆటగాడిగా నితీష్ నిలిచాడు. అంతకుముందు 2002లో వెస్టిండీస్‌పై అజయ్ రాత్రా అజేయంగా 115 పరుగులు చేశాడు. కాగా మెల్‌బోర్న్‌లో సాధించిన సెంచరీని నితీష్ కుమార్ రెడ్డి తన తండ్రికి అంకితమిచ్చాడు.

# వాషింగ్టన్ సుందర్ 50 నాటౌట్.. సెంచరీకి చేరువలో నితీశ్ రెడ్డి



బాక్సింగ్ డే టెస్టులో భారత్ బ్యాటర్లు నితీశ్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్ అద్భుతంగా పోరాడుతున్నారు. 221కే 7 వికెట్లు కోల్పోయిన దశలో జట్టుకు ఫాల్ ఆన్ తప్పదా అనే దశ నుంచి 400 రన్స్ దిశగా తీసుకెళ్తున్నారు. ఈ క్రమంలో ఇద్దరు ఆల్‌రౌండర్లు అర్ధశతకాలు నమోదుచేశారు. నితీశ్ రెడ్డి 81 బాల్స్‌లో 50 రన్స్ చేయగా, సుందర్ 152 బంతుల్లో 50 పరుగులు చేశాడు. దీంతో సుందర్ తన టెస్టు కెరీర్‌లో 4 అర్ధసెంచరీలు నమోదుచేశాడు. ఇక ఆసీస్‌పై తగ్గేదే లేదంటూ జోరుమీదున్న నితీశ్ రెడ్డి సెంచరీ (95) మార్కుకు చేరువలో ఉన్నాడు. ఈ క్రమంలో ఈ తెలుగు బ్యాటర్ అరుదైన రికార్డు నెలకొల్పాడు. ఎనిమిదో స్థానంలో అత్యధిక పరుగులు చేసిన బ్యాట్స్‌మెన్ నిలిచాడు. ఇంతకుముందు అనిల్ కుంబ్లే ఈ ఘనత సాధించాడు. ప్రస్తుతం భారత్ 7 వికెట్లు కోల్పోయి 345 రన్స్ చేసింది. మరో 128 రన్స్ చేస్తే మొదటి ఇన్నింగ్స్‌లో లీడ్‌లోకి వస్తుంది. ఇంకా బుమ్రా, సిరాజ్ బ్యాటింగ్ చేయాల్సి ఉంది.

# ఆసీస్ 333 పరుగుల ఆధిక్యం

**● జట్టును ఆదుకున్న కెప్టెన్ కమిన్స్, నాథన్ లియాన్ ● ప్రస్తుతం భారత్‌పైనే ఒత్తిడి**

రే పిచ్ బౌలర్లకు అనుకూలిస్తే భారత్‌కు కష్టాలు తప్పనట్టే బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో భాగంగా మెల్‌బోర్న్‌లో భారత్-ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న నాలుగో టెస్టు నాలుగో రోజు ఆట ముగిసింది. రెండో ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా 9 వికెట్లు కోల్పోయి 228 పరుగులు సాధించింది. తొలి ఇన్నింగ్స్ ఆధిక్యాన్ని కలుపుకొంటే ఆసీస్ లీడ్ 333 పరుగులకు చేరింది. భారత జట్టు 369 పరుగుల వద్ద ఆలౌట్ అయిన తర్వాత రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆస్ట్రేలియాను భారత బౌలర్లు బుమ్రా, సిరాజ్ కోలుకోలేని దెబ్బతీశారు. పదునైన బంతులతో బ్యాటర్లను వణికించారు. వీరి దెబ్బకు వడివడిగా వికెట్లు కోల్పోయిన ఆస్ట్రేలియా ఒకానొక దశలో 91 పరుగులకే ఆరు వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో కూరుకుపోయింది. అయితే, కెప్టెన్ పాట్ కమిన్స్, నాథన్ లియాన్ (41) వికెట్ల పతనానికి అడ్డుకట్ట వేశారు. ఇద్దరూ కలిసి నెమ్మదిగా పరుగులు సాధిస్తూ స్కోరు బోర్డుపై పరుగులు పేర్చుకుంటూ పోయారు. 41 పరుగులు చేసిన కమిన్స్‌ను రవీంద్ర జడేజా బోల్తా కొట్టించాడు. ప్రస్తుతం నాథన్ లియాన్ 41, స్కాట్ బోలాండ్ 10 పరుగులతో క్రీజులో ఉన్నారు.

అంతకుముందు ఓవర్ నైట్ స్కోరు 358/9 వద్ద ఈ ఉదయం తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన భారత జట్టు మరో 11 పరుగులు మాత్రమే జోడించి 369 పరుగుల వద్ద ఆలౌట్ అయింది. నిన్న అద్భుత సెంచరీతో చెలరేగిన నితీశ్‌కుమార్‌రెడ్డి 114 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద ఔట్ కావడంతో భారత జట్టు ఇన్నింగ్స్ ముగిసింది.



ఆస్ట్రేలియా ప్రస్తుతం 333 పరుగుల ఆధిక్యం సాధించి బలమైన పొజిషన్‌లోనే ఉంది. ఆటకు రేపు చివరి రోజు కావడంతో భారత్‌పై ఒత్తిడి పెరిగే అవకాశం ఉంది. నేటిలాగే రేపు కూడా పిచ్ బౌలర్లకు అనుకూలిస్తే భారత్‌కు కష్టాలు తప్పనట్టే. ఆసీస్ బౌలింగ్‌ను సమర్థంగా అడ్డుకోగలిగితే మ్యాచ్ డ్రాగా ముగుస్తుంది.

# జడేజాకు క్లాస్ పీకిన రోహిత్.. పిచ్చి పట్టిందా అంటూ..



టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ దాదాపుగా కామ్‌గా, కూల్‌గానే ఉంటాడు. జట్టు ఎంత ఒత్తిడిలో ఉన్నా, పరిస్థితులు ఎంత కఠినంగా ఉన్నా అతడు మాత్రం ప్రశాంతంగా ఉంటూ తన పని తాను చేసుకుంటాడు. ఆటగాళ్లకు స్వేచ్ఛగా ఆడమంటూ ప్రోత్సహిస్తాడు. అయితే ఎవరైనా పదే పదే తప్పులు చేసినా, చెప్పిన మాట వినకపోయినా, గేమ్‌ను లైట్ తీసుకున్నా హిట్‌మ్యాన్ కోపం కట్టలు తెంచుకుంటుంది. తేడా వస్తే అతడు సీరియస్ అవుతాడు. అవతల ఉన్నది ఎవ్వరైనా సరే ఇచ్చిపడేస్తాడు. ఈసారి అతడి చేతిలో స్పిన్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజాకు మూడింది. జడ్డూకు గట్టిగా క్లాస్ పీకాడు హిట్‌మ్యాన్. అసలు ఏం జరిగింది? జడేజా చేసిన తప్పేంటి? అనేది ఇప్పుడు చూద్దాం..

**ఆసీస్ ఆటగాళ్లతో జడ్డూ..**

మెల్‌బోర్న్ సెకండ్ టెస్ట్ ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్ సమయంలో జడేజాపై రోహిత్ ఫైర్ అయ్యాడు. అప్పటికే కంగారూలు మంచి పొజిషన్‌కు చేరుకున్నారు. ఆ టీమ్ ఆధిక్యం 300 పరుగులు దాటింది. క్రీజులో ఉన్న నాథన్ లియాన్ (41 నాటౌట్), స్కాట్ బోలాండ్ (10 నాటౌట్) కలసి ఆఖరి వికెట్‌కు 55 పరుగుల భాగస్వామ్యాన్ని జోడించారు. 9 మందిని ఔట్ చేసిన భారత బౌలర్లు.. ఈ ద్వయాన్ని మాత్రం విడదీయలేకపోయారు. దీంతో అటు ఆటగాళ్లలో ఇటు అభిమానుల్లో ఫ్రస్ట్రేషన్ పెరిగిపోయింది. అయితే క్రీజులో ఉన్న ప్రత్యర్థి బ్యాటర్లతో జడేజా మాత్రం నవ్వుల్లో మునిగిపోయాడు. బౌలింగ్ చేస్తూనే గ్యాప్‌లో వాళ్లతో నవ్వుతూ మాట్లాడుతూ కనిపించాడు. ఇది సారథి రోహిత్ కంటపడింది.

**నవ్వితే ఊరుకోను!** మ్యాచ్‌లో ప్రతి పరుగు, ప్రతి వికెట్ కీలకంగా మారిన దశలో జడేజా కాస్త లైట్ తీసుకున్నట్లు కనిపించడం, ఆసీస్ బ్యాటర్లతో నవ్వుల్లో మునిగిపోవడం హిట్‌మ్యాన్‌కు నచ్చలేదు. దీంతో అతడిపై సీరియస్ అయ్యాడు. పిచ్చి లేసిందా అంటూ ఫైర్ అయ్యాడు. 'జడ్డూ.. ఈ ఎండ్‌లో నుంచి బౌలింగ్ చెయ్.. ఏం జరుగుతుందో చూద్దాం. వాళ్ల (ఆస్ట్రేలియా బ్యాటర్లు) ముందు నవ్వకు' అని వార్నింగ్ ఇచ్చాడు రోహిత్. పక్కనే ఉన్న కీపర్ రిషబ్ పంత్ వాతావరణాన్ని కాస్త తేలికపర్చేందుకు ప్రయత్నించాడు. ఇలాగే బౌలింగ్ చెయ్ అంటూ జడేజాను ఎంకరేజ్ చేశాడు. ఈ మొత్తం ఘటనకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అవుతోంది.

# చరిత్ర సృష్టించిన సఫారీలు...



సౌతాఫ్రికా చరిత్ర సృష్టించింది. %×జజ% వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్స్ 2025కి చేరుకున్న మొదటి జట్టుగా అవతరించింది. దక్షినాఫ్రికా జట్టు %ఔజ% ఫైనల్స్‌కు చేరుకోవడం కూడా ఇదే మొదటిసారి. ప్రస్తుతం రెండో స్థానం కోసం మూడు జట్లు పోటీ పడుతున్నాయి. ఆస్ట్రేలియా, భారత్, న్యూజిలాండ్ జట్లకు ఆ అవకాశం ఉంది. సెంచూరియన్ పార్క్ స్టేడియంలో పాకస్తాన్‌తో జరుగుతున్న తొలి టెస్ట్ మ్యాచ్‌లో ఘన విజయాన్ని సాధించింది దక్షిణాఫ్రికా. రెండు వికెట్ల తేడాతో పాక్‌ను మట్టికరిపించింది. గెలవడానికి అవసరమైన 147 పరుగులను అతి కష్టం మీద ఛేదించింది. ఎనిమిది వికెట్ల నష్టానికి 150 పరుగులు చేసింది.

సెంచూరియన్ పార్క్ స్టేడియంలో పాకిస్థాన్‌తో జరిగిన తొలి టెస్టు మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా విజయం సాధించింది. పాకిస్థాన్‌ను రెండు వికెట్ల తేడాతో ఓడించింది. ఈ విజయంతో దక్షిణాఫ్రికా డబ్ల్యూటీసీ ఫైనల్స్‌లో బెర్త్ ఖాయం చేసుకుంది. కాగా, లండన్ లార్డ్స్ స్టేడియం వేదికగి 2025 జూన్ 11 ఫైనల్ మ్యాచ్‌కు ఆతిథ్యం ఇవ్వనుంది. ఫైనల్స్‌లో దక్షిణాఫ్రికాతో ఏ జట్టు తలపడుతుందో చూడాలి. రేసులో ఆస్ట్రేలియా ముందంజలో ఉంది.

# లంక చేజేతులా..

**తొలి టీ20లో కివీస్ ఉత్కంఠ విజయం**



బే ఓవల్(మౌంట్ మొంగనుయ్) : న్యూజిలాండ్‌తో శనివారం ఉత్కంఠగా జరిగిన తొలి టీ20లో గెలవాల్సిన మ్యాచ్‌లో లంకేయులు చేజేతులా ఓటమి పాలయ్యారు. 173 పరుగుల ఛేదనలో భాగంగా ఒక దశలో 13 ఓవర్లకు 120/0గా ఉన్న లంక.. ఆ తర్వాత అనూహ్యంగా కుప్పకూలి ఓటమిని కొని తెచ్చుకుంది. ఓపెనర్ల శతాధిక భాగస్వామ్యంతో మెరిసినా ఆ తర్వాత వచ్చిన బ్యాటర్లంతా అలా వచ్చి ఇలా వెళ్లడంతో 20 ఓవర్లలో 164/8 వద్దే ఆగిపోయి 8 పరుగుల తేడాతో ఓడింది.

ఫలితంగా పథుమ్ నిస్సంక (60 బంతుల్లో 90, 7 ఫోర్లు, 3 సిక్సర్లు), కుశాల్ మెండిస్ (36 బంతుల్లో 46, 6 ఫో ర్లు, 1 సిక్స్) పోరాటం వృథా అయింది. కివీస్ పేసర్ జేకబ్ డఫ్ఫీ (3/12), మ్యాట్ హెన్రీ (2/28) లంక బ్యాటర్లను కట్టడి చేశారు. అంతకుముందు డారిల్ మిచెల్ (62), మైఖేల్ బ్రాస్‌వెల్ (59) మెరవడంతో న్యూజిలాండ్.. నిర్ణీత ఓవర్లలో 172/8 స్కోరు సాధించింది.




# ఓవర్సీస్‌లో బాద్‌షా

ఇండియన్ సినిమాలు గత కొన్నేళ్లుగా ఓవర్సీస్‌లో భారీ కలెక్షన్స్‌ని కొల్లగొడుతున్నాయి. భారీ కాన్వాస్‌పై తెరకెక్కుతోన్న స్టార్ హీరోల సినిమాలకి ఓవర్సీస్‌లో మంచి మార్కెట్ ఉంది. తెలుగు, హిందీ హీరోల ఆధిపత్యం ఎక్కువగా ఓవర్సీస్ మార్కెట్ లో కనిపిస్తోంది. భారీ బడ్జెట్‌తో దర్శకులు మూవీస్ చేస్తూ హాలీవుడ్ స్టాండర్డ్స్‌లో కథలని సిల్వర్ స్క్రీన్ పై ఆవిష్కరిస్తున్నారు. అందుకే ఓవర్సీస్ ఆడియన్స్ ఇండి యన్ సినిమాలకి పట్టం కడుతున్నారు. భారీ కలెక్షన్స్ ఇస్తున్నారు. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ 'పుష్ప 2' మూవీ ఓవర్సీస్‌లో 29 మిలియన్ డాలర్స్ వరకు కలెక్ట్ చేసింది. ఈ ఏడాది రిలీజ్ అయిన సినిమాలలో ఓవర్సీస్ లో అత్యధిక వసూళ్ళని 'కల్కి 2898ఏడీ' అందుకుంది. ఈ చిత్రం లాంగ్ రన్‌లో 31.6 మిలియన్ డాలర్స్ వసూళ్లు చేసింది. దీని తర్వాత స్థానంలో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ 'పుష్ప 2' మూవీ నిలిచింది. అయితే ఓవరాల్ గా ఇప్పటి వరకు వచ్చిన ఇండియన్ సినిమాలు చూసుకుంటే ఓవర్సీస్ బాక్సాఫీస్ బాద్ షా గా షారుఖ్ ఖాన్ నిలిచారు. ఆయన నుంచి చివరిగా వచ్చిన 'పఠాన్', 'జవాన్' సినిమాలు ఓవర్సీస్ మార్కెట్ లో 50 మిలియన్ డాలర్స్ కి దగ్గరగా కలెక్షన్స్ అందుకున్నాయి. తరువాత అత్యధిక కలెక్షన్స్ డార్లింగ్ ప్రభాస్, రాజమౌళి కాంబోలో వచ్చిన 'బాహుబలి 2' పేరు మీద ఉన్నాయి. ఈ సినిమాకి ఓవరాల్‌గా 44 మిలియన్ డాలర్స్ కలెక్షన్స్ వచ్చాయి. నాలుగో స్థానంలో కూడా ప్రభాస్ ఉన్నారు. 'కల్కి' మూవీతో ఆయన ఓవర్సీస్ మార్కెట్ లో తన స్టామినా చూపించారు. టాప్ 5లోకి 'పుష్ప 2' మూవీ దూసుకొచ్చింది. దీని తర్వాత 27 మిలియన్ డాలర్స్ కలెక్షన్స్‌తో 'కేజీఎఫ్ చాప్టర్ 2' ఉంది. అయితే ఓవర్సీస్ మార్కెట్ లో ఇంపాక్ట్ క్రియేట్ చేయగలిగే హీరోలుగా షారుఖ్ ఖాన్, డార్లింగ్ ప్రభాస్ మాత్రమే ఉన్నారు. షారుఖ్ ఖాన్ ఇప్పటికే 50 మిలియన్ డాలర్స్ క్లబ్‌లో చేరి తనకి తిరుగులేదని ప్రూవ్ చేశారు. ఇక ప్రభాస్ కూడా నెక్స్ట్ రాబోయే సినిమాలతో 50 మిలియన్ డాలర్స్ క్లబ్ లో చేరడం ఖాయం అనుకుంటున్నారు.

## సూర్య సినిమా

# 'ప్రజాకవి కాళోజీ' బయోపిక్



జైనీ క్రియేషన్స్ పతాకంపై మూలవిరాట్, పద్మ,రాజ్ కుమార్, స్వప్న నటీ నటులుగా "అమ్మ నీకు వందనం", "క్యాంపస్ అంపశయ్య", "ప్రణయ వీధుల్లో" వంటి సామాజిక, ప్రయోజనాత్మక సినిమాలు తీసిన ప్రభాకర్ జైనీ దర్శకత్వంలో శ్రీమతి విజయలక్ష్మీ జైనీ నిర్మించిన చిత్రం 'ప్రజాకవి కాళోజీ' బయోపిక్!.. డిసెంబర్ 23 న విడుదలైన ఈ చిత్రం విజయవంతంగా ప్రదర్శింపబడుతూ విమర్శకుల ప్రశంసలు అందుకుంటున్న సందర్భంగా చిత్ర నిర్మాత శ్రీమతి విజయలక్ష్మి మాట్లాడుతూ తెలంగాణాకు చెందిన ప్రజాకవి, స్వాతంత్ర్య సమర యోధుడు కాళోజీ నారాయణరావు జీవితాన్ని వెండితెరపై ఆవిష్కరించే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాను. ఈ సినిమాను మేము ఎంతో దృఢ సంకల్పంతో రాత్రింబవళ్ళు కష్టపడి ఇష్టంగా నిర్మించడం జరిగింది. అయితే ఈ సినిమాను మేము వ్యాపార పరంగా కాకుండా కళాత్మకంగా సినిమా తీయడం జరిగింది. అందుకే ముందు భవిష్యత్ తరాలైన విద్యార్థులకు కాళోజి గారి చరిత్ర గురించి తెలియజేయాలనే ఉద్దేశ్యంతో విద్యార్థులకు థియేటర్‌లో ఉదయం ఆటను ఉచితంగా ప్రదర్శించడం జరిగింది. ఇందుకు విద్యార్థుల నుంచి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. అయితే మేము అనుకున్న ప్రయత్నం ఫలించినందుకు చాలా సంతోషంగా ఉంది. చరిత్ర కలిగిన ఇలాంటి సినిమా కెరీర్ పరంగా నాకు మంచి గుర్తింపుగా భావిస్తున్నాను .ఇలాంటి మంచి సినిమాను నాకు ఇచ్చిన చిత్ర దర్శకుడు, నా శ్రీ వారు ప్రభాకర్ జైనీ కి థాంక్యూ సో మచ్ అని అన్నారు.



# 'లైలా' వైబ్ ఏంథమ్ క్రేజీ మ్యూజికల్ రైడ్

మాస్ కా దాస్ విశ్వక్సేన్ అప్ కమింగ్ యూనిక్ రొమాంటిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'లైలా' వాలంటైన్ డే కానుకగా ఫిబ్రవరి 14, 2025న విడుదల కానుంది. ఈ చిత్రంలో విశ్వక్సేన్ అబ్బాయిగా, అమ్మాయిగా రెండు క్యారెక్టర్స్ పోషించి తన వెర్సటాలిటీ చూపించబోతున్నారు. రామ్ నారాయణ్ దర్శకత్వంలో, షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి నిర్మించిన ఈ చిత్రం ఇప్పటికే స్ట్రయికింగ్ ఫస్ట్ లుక్ టైటిల్ పోస్టర్‌తో దృష్టిని ఆకర్షించింది. మ్యూజిక్ ప్రమోషన్స్ ని కిక్‌స్టార్ట్ చేస్తూ, మేకర్స్ ఫస్ట్ సింగిల్ సోను మోడల్ వీడియో సాంగ్ విడుదల చేశారు. ఈ పాట విశ్వక్సేన్ పాత్ర, సోను మోడల్‌ను పరిచయం చేస్తుంది. అతని పర్సోనా పై ఒక గ్లింప్స్ అందిస్తుంది. ఇది సోను చార్మ్, తన ప్రత్యేక స్కిల్స్ తో అమ్మాయిల మనసులని ఎలా గెలుచుకుంటాడో హైలైట్ చేస్తుంది. లియోన్ జేమ్స్ కంపోజ్ చేసిన ట్యూన్ ఆకట్టుకునే బీట్‌లతో మెస్మరైజ్ చేస్తుంది. ఈ వైబ్ ఏంథమ్ కి విశ్వక్సేన్ స్వయంగా లిరిక్స్ రాస్తూ ఫన్ నంబర్‌కు పర్సనల్ టచ్ జోడించారు. ఈ పాటను సింగర్స్ నారాయణ్ రవిశంకర్, రేష్మా శ్యామ్ ఎనర్జిటిక్ గా పాడారు.



# అంజలి గేమ్ ఛేంజింగ్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా శంకర్ దర్శకత్వంలో తెరకెక్కిన 'గేమ్ చేంజర్' జనవరి 10న థియేటర్స్ లోకి రాబోతోంది. ప్రస్తుతం ఈ మూవీ ప్రమోషనల్ యాక్టివిటీస్ నడుస్తున్నాయి. ఈ నెల ఆఖరున మూవీ ట్రైలర్ రిలీజ్ అవుతుందని టాక్ వినిపిస్తోంది. శంకర్ చాలా ప్రెస్టీజియస్ గా తీసుకొని ఈ సినిమా చేస్తున్నారు. కచ్చితంగా రామ్ చరణ్ కెరియర్ లోనే ఈ చిత్రం బెస్ట్ మూవీ అవుతుందని మేకర్స్ అంటున్నారు. ఈ సినిమాలో రామ్ చరణ్ డ్యూయల్ రోల్ లో కనిపించబోతున్నాడు. తండ్రి కొడుకులుగా రెండు పాత్రలు అతను చేస్తోన్న సంగతి తెలిసిందే. యంగ్ రామ్ చరణ్ క్యారెక్టర్ కి జోడీగా కియారా అద్వానీ కనిపించబోతోంది. అలాగే తండ్రి పాత్రకి జోడీగా అంజలి నటించింది. ఈ సినిమాలో ఆమె పాత్రని ఇప్పటి వరకు శంకర్ రివీల్ చేయలేదు. సాంగ్స్ అన్ని కూడా ఆల్ మోస్ట్ కియారా అద్వానీతో కలిసి యంగ్ రామ్ చరణ్ కి ఉన్నవిగానే చూపించారు. అయితే ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్ లో అంజలి, రామ్ చరణ్ పై ఒక సాంగ్ ఉంటుందని టాక్ వినిపిస్తోంది. ఈ చిత్రంలో అంజలి క్యారెక్టర్ చాలా స్పెషల్ గా ఉంటుందని ఇప్పటికే డైరెక్టర్ శంకర్ చెప్పారు. అందుకే ఆమె పాత్రని పూర్తిగా రివీల్ చేయకుండా సర్ప్రైజింగ్ గా ఉంచినట్లు వినిపిస్తోంది. సినిమాలో స్టోరీని మలుపు తిప్పే క్యారెక్టర్ లో అంజలి కనిపిస్తుందని అనుకుంటున్నారు. చాలా కాలం తర్వాత అంజలి తెలుగులో చేస్తోన్న పెద్ద సినిమా ఇదే కావడం విశేషం. సినిమాలలో ఆమె పాత్రలో ఏదో ప్రత్యేకత ఉంటేనే తప్ప అంజలి మూవీస్ సాధారణంగా ఒప్పుకోదు. శంకర్ కూడా తన సినిమాలలో హీరోయిన్స్ పాత్రలని చాలా బలంగా చూపిస్తాడు ఏదో గ్లామర్ పరంగా వచ్చిపోయే తరహాలో హీరోయిన్స్ ని శంకర్ ఎప్పుడు చూపించరు. అలాగే 'గేమ్ చేంజర్' లో కూడా అంజలి పాత్రని చాలా బలంగా డిజైన్ చేశారనే టాక్ వినిపిస్తోంది. మూవీ కథలో అసలైన గేమ్ చేంజర్ గా ఆమె ఉండబోతోందని అనుకుంటున్నారు. అలాగే అంజలికి యూత్ లోనే కాకుండా ఫ్యామిలీ ఆడియెన్స్ లో కూడా మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. అందుకే గేమ్ ఛేంజర్ లో ఆమె పాత్రపై కూడా ఫ్యాన్స్ అంచనాలతో ఉంటారు.


# జపాన్ కి యంగ్ టైగర్



యంగ్ టైగర్ ఎన్టీఆర్ నటించిన 'దేవర' పాన్ ఇండియాలో భారీ విజయం సాధించిన సంగతి తెలిసిందే. సినిమాకి డివైడ్ టాక్ వచ్చినప్పటికీ బాక్సాఫీస్ వద్ద వసూళ్లు ఏమాత్రం తగ్గలేదు. 'ఆర్ ఆర్ ఆర్' తర్వాత తారక్ నుంచి రిలీజ్ అయిన సినిమా కావడంతో ప్రేక్షకులు బ్రహ్మరథం పట్టారు. దీంతో 'దేవర 2' కోసం మరింత సమయం తీసుకుని ది బెస్ట్ ప్రొడక్ట్ ఇవ్వాలని రెడీ అవుతున్నారు. అయితే 'దేవర' ఇప్పుడు జపాన్ లోనూ రిలీజ్ అవుతుంది. వచ్చే ఏడాది మార్చి 28న రిలీజ్ అవుతుంది. 'కల్కి 2898' చిత్రాన్ని జపాన్‌లో రిలీజ్ చేసిన ట్విన్ సంస్థ అక్కడ రిలీజ్ చేస్తుంది. టికెట్ విక్రయాలు జనవరి 3న ప్రారంభమవుతాయి. అయితే జపాన్‌లో ఎన్ని స్క్రీన్లలో రిలీజ్ అవుతుంది? అన్నది క్లారిటీ రావాలి. ఇంతవరకూ ఆ అప్ డేట్ రాలేదు. జపాన్ లో ఎన్టీఆర్ క్రేజ్ గురించి చెప్పాల్సిన పనిలేదు. 'ఆర్ ఆర్ ఆర్'తో అక్కడ భారీ అభిమానుల్ని సంపాదించాడు. ఆ విషయంలో రామ్ చరణ్ కంటే మరింత మెరుగ్గా ఉన్నాడు. భీమ్ పాత్రకు అక్కడ ప్రేక్షకులు ఫిదా అవ్వడంతోనే తారక్‌కి ఆస్థాయిలో ఫాలోయింగ్ ఏర్పడింది. అమెరికాలో పాల్గొన్న ఓ ఈవెంట్‌లో తారక్‌ని చూడటం కోసం ఏకంగా జపాన్ నుంచే అభిమానులు అమెరికాకు వెళ్లిన సంగతి తెలిసిందే. ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయిన అయింది. సదరు అభిమానికి తారక్ సెల్ఫీలు కూడా ఇచ్చి పంపించాడు. అలా తారక్ జపాన్ ఫాలోయింగ్ బయట పడింది. 'ఆర్ ఆర్ ఆర్' రిలీజ్ సమయంలో తారక్ జపాన్ వెళ్లి ప్రమోట్ చేసిన సంగతి తెలిసిందే. మరి 'దేవర' ప్రచారం కోసం జపాన్ వెళ్తారా? లేదా? అన్నది చూడాలి. ప్రభాస్, రజనీకాంత్ లాంటి సూపర్ స్టార్లకు జపాన్ లో మంచి ఫాలోయింగ్ ఉన్న సంగతి తెలిసిందే. వాళ్ల సినిమాలన్నీ అక్కడ తప్పక రిలీజ్ అవుతుంటాయి. జూనియర్ ఎన్టీఆర్ జపాన్‌లో భారీ అభిమానులను సంపాదించుకున్నాడు, ముఖ్యంగా విజయం తర్వాత మరియు అతని ప్రజాదరణ పెరుగుతూనే ఉంది.

# 2024లో కంటెంట్‌తో కోట్లు కొల్లగొట్టిన సినిమాలు


**2024లో భారతీయ చిత్ర పరిశ్రమలో మలయాళ సినిమాల జోరు కనిపించింది. బ్యాక్ టూ బ్యాక్ హిట్స్ తో మాలీవుడ్ ఇండస్ట్రీ కళకళలాడిపోయింది. ఓటీటీలోనే కాదు, థియేటర్లలోనూ సత్తా చాటగలమని మలయాళీ ఫిలిం మేకర్స్ ఈ ఏడాది ప్రూవ్ చేశారు. కంటెంట్ ఓరియెంటెడ్ చిత్రాలనే సంచలనాలు సృష్టించారు. 500 కోట్లు, 1000 కోట్ల క్లబ్స్ లో చేరిన సినిమాలు లేవు కానీ, బాక్సాఫీస్ వద్ద అందర్నీ అవాక్కయ్యేలా చేసిన సినిమాలున్నాయి. తక్కువ బడ్జెట్ లో మూవీస్ తీసి, ఎవరూ ఊహించని కలెక్షన్లు సాధించారు. ఈ సినిమాలు మలయాళంలో కాదు, తెలుగులోనూ మంచి ఆదరణ పొందడం విశేషం.**




"మంజుమ్మెల్ బాయ్స్" మూవీ మాలీవుడ్ ఇండస్ట్రీ రికార్డ్స్ అన్నీ చెరిపేసి సరికొత్త రికార్డులు క్రియేట్ చేసింది. వాస్తవ సంఘటన స్ఫూర్తితో ఎస్. చిదంబరం తెరకెక్కించిన ఈ సర్వైవల్ థ్రిల్లర్.. ఎలాంటి అంచనాలు లేకుండా వచ్చి కాసుల వర్షం కురిపించింది. కేవలం 20 కోట్ల బడ్జెట్ ఖర్చు పెట్టి తీస్తే, బాక్సాఫీసు వద్ద 240 కోట్లకు పైగా కలెక్షన్స్ సాధించి సెన్సేషన్ సక్సెస్ అందుకుంది. దీంతో 200ం కోట్ల గ్రాస్ వసూలు చేసిన మొట్టమొదటి మలయాళ చిత్రంగా చరిత్ర సృష్టించింది. తెలుగు, తమిళ భాషల్లోనూ ఈ సినిమాకి మంచి రెస్పాన్స్ వచ్చింది. పృథ్వీరాజ్ సుకుమారన్ ప్రధాన పాత్రలో నటించిన సర్వైవల్ డ్రామా "ది గోట్ లైఫ్ – ఆడు జీవితం" మంచి విజయం సాధించింది. వాస్తవ ఘటనల ఆధారంగా డైరెక్టర్ బ్లెస్సీ ఈ చిత్రాన్ని తీశారు. పూర్తిగా ఎడారిలో తీసిన తొలి భారతీయ చిత్రం ఇది. దీని కోసం దాదాపు 15 ఏళ్లు కష్టపడ్డారు. దానికి తగ్గ ఫలితాన్ని అందుకున్నారు. ఈ మూవీ 160 కోట్లను రాబట్టింది. అలానే ఫహద్ ఫాజిల్ నటించిన "ఆవేశం" సినిమాకి ఆడియన్స్ ఫిదా అయ్యారు. మలయాళంలో మాత్రమే విడుదలైన ఈ మూవీ.. బాక్సాఫీస్ వద్ద 150 కోట్లకు పైగా కలెక్షన్స్ తెచ్చుకుంది. యూత్ ఫుల్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన "ప్రేమలు" మూవీ ఊహించని విజయాన్ని సాధించింది. కేవలం 3 కోట్ల బడ్జెట్‌తో రూపొందిన ఈ చిత్రం 135 కోట్లకుపైగా వసూళ్లు రాబట్టింది. హైదరాబాద్ నేపథ్యంలో జరిగే స్టోరీ కావడంతో, తెలుగు ఆడియన్స్ కూడా బాగా కనెక్ట్ అయ్యారు. దీంతో టాలీవుడ్ లో ఆల్ టైం హయ్యెస్ట్ కలెక్షన్స్ రాబట్టిన మలయాళ డబ్బింగ్ మూవీగా నిలిచింది. టొవినో థామస్ నటించిన "ఏఆర్ఎం" సినిమా 100 కోట్ల క్లబ్ లో చేరింది. పృథ్వీరాజ్ సుకుమార్, బాసిల్ కలిసి నటించిన "గురువాయిర్ అంబలనడయిల్" సినిమా కోసం 15 కోట్లు ఖర్చు చేస్తే.. బాక్సాఫీస్ దగ్గర 90 కోట్లు కలెక్ట్ చేసినట్లుగా అంచనా వేయబడింది. మమ్ముట్టి ప్రధాన పాత్రలో నటించిన "భ్రమయుగం" చిత్రం 85 కోట్ల వరకూ వసూలు చేసింది. ఇది పూర్తిగా బ్లాక్ అండ్ వైట్ ఫార్మాట్‌లో తీసిన సినిమా కావడం విశేషం. ఇక "వర్షంగళ్కు శేషం" చిత్రం 80 కోట్లు సాధిస్తే... 7 కోట్లతో తీసిన "కిష్కింధ కాండమ్" మూవీ 75 కోట్లు కొల్లగొట్టింది. మమ్ముట్టి నటించిన "టర్బో" చిత్రం 70 కోట్ల వరకూ వసూలు చేయగలిగింది. జయరామ్, మమ్ముట్టి ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన "అబ్రహం ఓజ్లర్" మూవీ బాక్సాఫీస్ వద్ద 40 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. టొవినో థామస్ హీరోగా 8 కోట్లతో తీసిన "అన్వేషిప్పిన్ కండెతుమ్" చిత్రం 40 కోట్లకు పైగా వసూలు చేసింది. లేటెస్టుగా బాక్సాఫీస్ బరిలో దిగిన ఉన్ని ముకుందన్ "మార్కో" సంచలన విజయం దిశగా దూసుకుపోతోంది. ఇప్పటికే 6 రోజుల్లోనే 60 కోట్ల గ్రాస్ రాబట్టింది. త్వరలోనే 100 కోట్ల క్లబ్ లో చేయబోతోంది. ఇలా 2024లో మలయాళ ఇండస్ట్రీ నుంచి అనేక బ్లాక్ బస్టర్ సినిమాలు వచ్చాయి. భారీ బడ్జెట్, కళ్ళు చెదిరిపోయే గ్రాఫిక్స్, హీరో ఎలివేషన్ సీన్స్, భారీ యాక్షన్ సీక్వెన్స్ లు.. ఇవేవీ ఈ చిత్రాల్లో కనిపించవు. ఇవి చాలా తక్కువ బడ్జెట్ లో తీసిన కంటెంట్ డ్రివెన్ సినిమాలు. అయినప్పటికీ ఆడియన్స్ కు సీట్ ఎడ్జ్ థ్రిల్ ను కలిగిస్తూ, సరికొత్త అనుభూతిని పంచాయి. వీటిల్లో 'మార్కో' 'టర్బో' సినిమాలు మాత్రమే యాక్షన్ ప్రధానంగా తెరకెక్కాయి. ఓవరాల్ గా ఈ ఏడాది మాలీవుడ్ కు బాగానే కలిసొచ్చింది. మరి వచ్చే సంవత్సరం ఎలాంటి సినిమాలు వస్తాయో చూడాలి.








PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044